## మైనింగ్ ఏడీ నివాసంలో ఏసీబీ సోదాలు..

కార్యాలయంతో పాటు అతని నివాసాలలో ఏకకాలంలో దాడులు




# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక


## చెట్లకు రాఖీలు కట్టనున్న గ్రామస్థులు..!




సంపుటి:01 | సంచిక:18 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | శుక్రవారం ఆగస్ట్ 28, 2026 | పేజీలు:12 | వెల:10రూ/-


# మార్కెట్లకు మళ్లీ షాక్



539 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్

116 పాయింట్లు కుంగిన నిఫ్టీ

1.33 శాతం నష్టపోయిన

సిమెంట్ రంగ సూచీ

95.50 సమీపంలో ట్రేడైన రూపాయి

## ఘోర విపత్తు.. మోదీ అత్యవసర సహాయం అందించారు

: నేపాల్ ప్రధాని బాలేన్ షా

ఆకస్మిక వరదలతో అల్లాడిపోయిన నేపాల్

దేశం ఎన్నడూ చూడని

ఘోర విపత్తు అన్న బాలేన్ షా

ఆర్మీ పూర్తి స్థాయిలో

రంగంలోకి దిగిందని వెల్లడి



# మిర్ ఆలం చెరువుకు మహర్దశ..

### హైదరాబాద్‌లో కొత్త టూరిజం హబ్



**హైదరాబాద్ :**

నగరంలోని చారిత్రక ప్రాధాన్యం కలిగిన మిర్ ఆలం చెరువుకు తెలంగాణ ప్రభుత్వం సరికొత్త హంగులు అద్దబోతోంది. కుటుంబ సమేతంగా వచ్చి రోజంతా ప్రకృతి అందాలు, జలక్రీడలు , వినోదాన్ని ఆస్వాదించేలా దీనిని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గురువారం మిర్ ఆలం చెరువును అకస్మికంగా పరిశీలించారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సుందరీకరణ పనులు , సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణ పురోగతిని అధికారులతో సమీక్షించిన సీఎం, పనులన్నింటినీ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.సస్పెన్షన్ బ్రిడ్జి పనుల్లో 50 శాతానికి పైగా పురోగమిర్ ఆలం చెరువుపై నిర్మిస్తున్న ఐకానిక్ సస్పెన్షన్ బ్రిడ్జి పనులు శరవేగంగా సాగుతున్నాయి. లక్ష్యంగా పెట్టుకున్న 544 పైల్స్‌లో 273

వివరాలు2లో..

మంగళగిరిలో మోడరన్ రైతు బజార్‌కు

# మంత్రి లోకేష్ శంకుస్థాపన

రూ.18.55 కోట్ల వ్యయంతో 5.90 ఎకరాల్లో మార్కెట్ నిర్మాణం

అరబిందో ఫార్మా ట్రస్ట్ సీఎస్ఆర్ నిధులతో ఈ ప్రాజెక్టుకు శ్రీకారం

రిటైల్, హోల్ సేల్ స్టాళ్లు,

కోల్డ్ స్టోరేజీతో కూడిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్

మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా

తీర్చిదిద్దే ప్రణాళికలో భాగంగా ఈ నిర్మాణం



**-మంగళగిరి (గుంటూరు) :**

దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరిని తీర్చిది ద్దేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో వేగంగా అడుగులు పడు తున్నాయి. మంగళగిరి పట్టణం నిడమర్రు రైల్వే గేట్ వద్ద ఆధునిక హంగులతో మోడరన్ రైతు బజార్ నిర్మాణ పనులకు గురువారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ భూమిపూజ, శంకు స్థాపన చేశారు. ముందుగా నిడమర్రు రోడ్డులోని శంకుస్థాపన ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనం తరం మోడరన్ రైతు బజార్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ప్రాజెక్టు నమూనా చిత్రాలను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆధునిక హంగులతో మంగళగిరిలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏ ర్పాటు మంగళగిరి ప్రజలు, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మంత్రి లోకేష్ మోడరన్ రైతు బజార్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. 5.90 ఎకరాల విస్తీర్ణంలో, అరబిందో ఫార్మా ట్రస్ట్ సీఎస్ఆర్ నిధులు రూ.18.55 కోట్ల వ్యయంతో ఈ రిటైల్ హోల్ సేల్ కూరగాయల మార్కెట్ ను నిర్మించనున్నారు. ఆధునిక సౌకర్యాలతో పరిశుభ్రంగా, వినియోగదారులకు అనుకూలంగా, పర్యావరణహితంగా ఉండేలా ఈ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ఏర్పాటు చేయనున్నారు. మొత్తం నిర్మాణ విస్తీర్ణం 71, 925 చదరపు అడుగులు. రిటైల్ మార్కెట్ లో కూరగాయల విక్రయాల కోసం 102 స్టాళ్లు, పండ్లు, పూల

వివరాలు2లో..

# కాన్పూర్‌లో విమాన ప్రమాదం..

పైలట్, కో-పైలట్ దుర్మరణం..!

యూపీలోని కాన్పూర్‌లో విమాన ప్రమాదం

ప్రమాదంలో పైలట్, కో-పైలట్ అక్కడికక్కడే మృతి

గంగా నది సమీపంలోని పొలాల్లో కూలిన విమానం

నియంత్రణ కోల్పోవడంతోనే ప్రమాదం జరిగిందని అంచనా



**ఉత్తర ప్రదేశ్:**

ఉత్తర ప్రదేశ్‌లోని కాన్పూర్ సమీపంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గంగా నది బ్యారేజీ పరిసరాల్లోని పొలాల్లో విమానయాన శిక్షణ సంస్థకు చెందిన ఒక ప్రైవేట్ శిక్షణ విమానం హఠాత్తుగా కూలిపోవడంతో తీవ్ర సంచలనం రేగింది. ఈ ప్రమాదంలో విమానంలో ప్రయాణిస్తున్న సీనియర్ పైలట్‌తో పాటు కో-పైలట్ ఇద్దరూ కూడా అక్కడిక్కడే తీవ్రంగా గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ

వివరాలు2లో..

పంచదార్ల కొండల్లో గ్రావెల్ క్వారీ

## లీజు రద్దు చేసిన ప్రభుత్వం

మైనింగ్ వల్ల పంచధారల కొండకు ముప్పు

వాటిల్లుతోందంటూ పెద్ద ఎత్తున అభ్యంతరాలు

పురాతన క్షేత్రమైన శ్రీ ఉమా ధర్మలింగేశ్వర స్వామి

దేవాలయం దెబ్బతింటుందని ఆందోళన



హనుమకొండ

## కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత..

హరీశ్ రావు అరెస్ట్



## ‘ఖేలో ఇండియా సంసద్’లో డీకే అరుణ, పీవీ సింధు సందడి



# సగం క్రీడల్లో మనం ఆడటం లేదు

2036 ఒలింపిక్సే టార్గెట్.. -ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు



**దిల్లీ:** ఖేలో ఇండియా యూత్ గేమ్స్ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా ఉన్న యంగ్ అథ్లెట్లను ఉద్దేశించి మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోడీ, భారత క్రీడారంగానికి సంబంధించి ఒక కీలకమైన చేదు నిజాన్ని బయటపెట్టారు. ప్రపంచంలోనే అతిపెద్ద క్రీడా సంబరమైన ఒలింపిక్స్‌లో ఉండే మొత్తం పోటీలలో కనీసం సగం క్రీడల్లో కూడా భారత అథ్లెట్లు పాల్గొనడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనేక విభాగాల్లో మన ప్రాతినిధ్యమే లేకపోవడంతో పతకాల పట్టికలో భారత్ చాలా రకాల మెడల్స్ రేసుకు దూరమవుతోందని చెప్పారు. రాబోయే 2036 ఒలింపిక్స్ నాటికి ఈ పరిస్థితిని పూర్తిగా మార్చి, పతకాల సంఖ్యను గణనీయంగా పెంచాలని పిలుపునిచ్చారు5 నుంచి 15 ఏళ్ల పిల్లలకు టాలెంట్ హంట్:2036 ఒలింపిక్సే లక్ష్యంగా క్రీడా రంగాన్ని పరుగులు పెట్టించేందుకు గ్రాస్‌రూట్ స్థాయి నుంచే పక్కా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ప్రధాని మోడీ వెల్లడించాడు. ఇందులో భాగంగానే 5 నుంచి 15 ఏళ్ల మధ్య వయస్సున్న పిల్లల కోసం దేశవ్యాప్తంగా భారీ టాలెంట్ హంట్ చేపట్టబోతున్నట్లు ప్రకటించారు. కేవలం పిల్లలకు ఏ ఆటపై ఆసక్తి ఉందో చూడటమే కాకుండా, వారి శారీరక దారుఢ్యం, నైపుణ్యాలకు అనుగుణంగా ఏ క్రీడ పర్ఫెక్ట్‌గా సెట్ అవుతుందో గుర్తించి దానికి తగినట్లుగా చిన్నప్పటి నుంచే ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారుసర్ఫింగ్, క్లైంబింగ్.. భౌగోళిక అనుకూలతలను వాడాలి:భారత్‌లో సుదీర్ఘమైన తీర ప్రాంతంతో పాటు భారీ పర్వత ప్రాంతాలు ఉన్నప్పటికీ, వాటర్ స్పోర్ట్స్ లేదా వింటర్ స్పోర్ట్స్‌లో మన దేశం గ్లోబల్ లెవెల్లో సరిగ్గా కనిపించకపోవడం ఆలోచించాల్సిన విషయమని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. సర్ఫింగ్, స్పోర్ట్స్ క్లైంబింగ్ లాంటి విభాగాలలో మన దేశ భౌగోళిక పరిస్థితులు ఎంతో అనుకూలంగా ఉన్నాయని గుర్తు చేశారు. అందుకే ప్రతి జిల్లాలోని ప్రత్యేకతలకు అనుగుణంగా స్థానికంగా ఒక స్పెషల్ స్పోర్ట్స్ ఈకోసిస్టమ్ డెవలప్ చేసి, ఇప్పటి వరకు భారత్ అడుగుపెట్టని క్రీడల్లో కూడా పతకాల వేటను ప్రారంభించాలని సూచించారుప్రభుత్వం మీకు అడుగడుగునా తోడుగా ఉంటుంభవిష్యత్తులో

వివరాలు2లో..

నేపాల్ వరదల్లో 288మంది

## భారతీయుల గల్లంతు

టిబెట్‌లోనూ 200 మంది భారతీయుల సహాయ అభ్యర్థన

నేపాల్ అధికారులతో

భారత రాయబార కార్యాలయం సంప్రదింపులు



భారత్, చైనాలపై నేపాల్

## మంత్రి ఆసక్తికర పోలిక.

రెండూ ముఖ్యమేనని స్పష్టం

తండ్రి స్థానంలో తల్లిని, తల్లి స్థానంలో తండ్రిని భర్తీ చేయలేమన్న నేపాల్ విదేశాంగ మంత్రి

భారత్, చైనాలతో

తమ సంబంధాలు ప్రత్యేకమైనవని వెల్లడి

దేశ వాణిజ్యంలో మూడింట రెండొంతులు

భారత్‌తోనేనని స్పష్టీకరణ

చైనా బీఆర్ఐ నుంచి ఒ

క్క డాలర్ కూడా రాలేదని వ్యాఖ్య



## చెట్లకు రాఖీలు కట్టనున్న గ్రామస్థులు..!

ఝార్ఖండ్: తోబుట్టువుల చేతికి రాఖీ కట్టడం చూశాం.. మరి చెట్లకు రాఖీ కట్టడం ఎప్పుడైనా చూశారా ఝార్ఖండ్‌లో ఈసారి రక్షాబంధన్‌కు ఇదే ప్రత్యేకత. అడవులను కాపాడటమే లక్ష్యంగా వేల మంది గ్రామస్థులు శుక్రవారం సుమారు లక్ష చెట్లకు రాఖీలు కట్టేందుకు సిద్ధమయ్యారు. 'సేవ్ ట్రీ' ప్రచారంలో భాగంగా రాష్ట్రం లోని 700 గ్రామాల్లోని ప్రజలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోనున్నట్లు అధికారులు తెలిపారు. చెట్టుకు రాఖీ కట్టిన ప్రతి ఒక్కరూ దాన్ని కాపాడతామని ప్రతిజ్ఞ చేయనున్నారు. నెల రోజులపాటు సాగే ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 24 జిల్లాల్లో 3 లక్షల చెట్లకు రాఖీలు కట్టాలని అటవీశాఖ లక్ష్యంగా పెట్టుకుంది. గుమ్లా జిల్లా జోరాడ్‌లో అటవీశాఖ అధికారి సంజీవ్ కుమార్ చెట్టుకు రాఖీ కట్టి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఆయన ఆలోచనతోనే 2004లో ధన్‌బాద్ జిల్లాలో ఈ వినూత్న కార్యక్రమం మొదలైంది. ఈ ఆలోచన క్రమంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తరించింది. ఇప్పటివరకు 12 వేలకు పైగా గ్రామాలు ఈ కార్యక్రమంతో మమేకమయ్యాయి.

# మార్కెట్లకు మళ్లీ షాక్..

అంతర్జాతీయ పరిణామాల ప్రభావంతో దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిశాయి. హర్మూజ్ జలసంధిపై జరుగుతున్న చర్చల్లో పురోగతి లేకపోవడం ఇన్వెస్టర్లలో ఆందోళన పెంచింది. దీంతో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. సెన్సెక్స్ 539 పాయింట్లు నష్టపోయి 76,933 వద్ద ముగిసింది. నిఫ్టీ 116 పాయింట్లు తగ్గి 24,090 వద్ద స్థిరపడింది. బ్యాంక్ నిఫ్టీ 273 పాయింట్లు పడిపోయి 57,509 వద్ద ముగిసింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.10 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.13 శాతం నష్టపోయాయిఎన్ఎస్ఈలో దాదాపు అన్ని రంగాల సూచీలు నష్టాల్లోనే ముగిశాయి. ప్రైవేట్ బ్యాంకులు, ఫార్మా, కన్స్యూమర్ డ్యూరబుల్స్ మాత్రం స్వల్ప లాభాలు నమోదు చేశాయి. సిమెంట్ రంగ సూచీ 1.33 శాతం, పీఎస్‌యూ బ్యాంక్ 0.94 శాతం, మీడియా 0.89 శాతం, మెటల్స్ 0.86 శాతం చొప్పున నష్టపోయాయి. మార్కెట్‌లో స్వల్పకాలంలో ఒడుదొడుకులు కొనసాగే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారుమరోవైపు రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే స్వల్పంగా కోలుకుంది. గత సెషన్‌లో 95.40 స్థాయికి పడిపోయిన రూపాయి.. గురువారం 95.50 సమీపంలో ట్రేడైందివిదేశీ సంస్థాగత పెట్టుబడుల ప్రవాహం, కంపెనీల మెరుగైన ఆర్థిక ఫలితాలు దేశీయ మార్కెట్లకు కొంత మద్దతుగా ఉన్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా దేశీయ డిమాండ్ బలంగా ఉండటంతో కొన్ని మిడ్‌క్యాప్ విభాగాలు అంతర్జాతీయ పరిణామాల ప్రభావం నుంచి కొంత రక్షణ పొందుతున్నాయని పేర్కొన్నాయిఅమెరికా ఫెడరల్ రిజర్వ్ చైర్ జాక్సన్ హోల్ ప్రసంగంపై ఇన్వెస్టర్లు దృష్టి పెట్టారు. ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లు, భవిష్యత్ విధానంపై ఆయన చేసే వ్యాఖ్యలు ప్రపంచ మార్కెట్లపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

## మంగళగిరిలో మోడరన్ రైతు బజార్‌కు మంత్రి లోకేష్ శంకుస్థాపన

మొదటి పేజి తరువాయి

విక్రయాల కోసం 54 ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేస్తారు. ఇతర రకాల వస్తువుల కోసం మొత్తం 60 షాపులు ఏర్పాటుచేస్తారు. హోల్ సేల్ మార్కెట్ లో అన్ లోడింగ్ ప్లాట్ ఫామ్స్ 18, కూరగాయల షాపులు 23 ఉండనున్నాయి. కోల్డ్ స్టోరేజీ, వెజిటబుల్ వాష్ ఏరియాస్, అడ్మిన్, మెయింటెనెన్స్ ఏరియాస్, క్యాంటీన్, మరుగుదొడ్లు నిర్మించనున్నారు. సరుకులు తరలించే వాహనాలు, టూ వీలర్స్, ఫోర్ వీలర్స్ కోసం పార్కింగ్ సౌకర్యం కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో అరబిందో ఫార్మా ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ జీ.భీముడు, ఎంటీఎంసీ కమిషనర్ షేక్ అలీమ్ బాషా, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీ దేవి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు గుత్తికొండ ధనుంజయరావు, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ టీడీపీ అధ్యక్షుడు పడవల మహేష్, రూరల్ అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు, తాడేపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, దుగ్గిరాల మండల టీడీపీ అధ్యక్షురాలు కేశంనేని శ్రీఅనిత పాల్గొన్నారు.

### పంచదార్ల కొండల్లో గ్రావెల్ క్వారీ
## లీజు రద్దు చేసిన ప్రభుత్వం

అనకాపల్లి: ఆ ప్రాంతంలో తవ్వకాలు జరపకుండా నిషేధం విధించిన ప్రభుత్వంపర్యావరణ పరిరక్షణ, చారిత్రక సంపద రక్షణే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకుంది. అనకాపల్లి జిల్లాలోని ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాధాన్యత కలిగిన పంచధారల కొండల ప్రాంతాన్ని అధికారికంగా 'నో మైనింగ్ జోన్'గా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ కొండల పరిసరాల్లో ఎలాంటి తవ్వకాలు, క్వారీ పనులకు ఆస్కారం లేకుండా పూర్తి నిషేధం అమలులోకి వచ్చిందిఈ ప్రాంతంలో మైనింగ్ తవ్వకాల వల్ల జీవవైవిధ్యంతో పాటు ప్రసిద్ధ పురాతన క్షేత్రమైన శ్రీ ఉమా ధర్మలింగేశ్వర స్వామి దేవాలయానికి, అక్కడి సహజ సిద్ధమైన పుణ్యతీర్థ జలధారలకు తీవ్ర ముప్పు వాటిల్లుతోందని స్థానిక ప్రజలు, పర్యావరణవేత్తల నుంచి పెద్ద ఎత్తున అభ్యంతరాలు, ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రత్యేక విచారణకు ఆదేశించింది. తవ్వకాల వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతినడమే కాకుండా చారిత్రక కట్టడాలకు హాని జరుగుతోందని నిర్ధారించిన అధికారులు మైనింగ్ పనులను అడ్డుకున్నారప్రకృతి వనరులను కాపాడడంలో భాగంగా ఆ ప్రాంతంలో గతంలో మంజూరు చేసిన సుమారు 2.153 హెక్టార్ల క్వారీ లీజు అనుమతులను ప్రభుత్వం తక్షణమే రద్దు చేసింది. కొండల సహజ రూపురేఖలు, జీవవైవిధ్యం దెబ్బతినకుండా ఉండేందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ సంచలన నిర్ణయం పట్ల స్థానిక భక్తులు, పర్యావరణ ప్రేమికులు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మైనింగ్ ఏడీ నివాసంలో ఏసీబీ సోదాలు..

వరంగల్ క్రైమ్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూగర్భ గనుల శాఖ ఏడీ జయరాజు నివాసాల్లో ఏసీబీ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణల నేపథ్యంలో ఈ దాడులు జరుగుతున్నాయి. హైదరాబాద్ ఏసీబీ జాయింట్ డైరెక్టర్ సాయి మనోహర్, వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య ఆధ్వర్యంలో సూర్యాపేట, తాండూరు, సహా 12చోట్ల తనిఖీలు చేపట్టారు. బోడుప్పల్ ఈస్ట్ హనుమాన్ నగర్‌లోని జయరాజు నివాసంలో.. ఆస్తులకు సంబంధించిన పత్రాలు, బ్యాంకు లావాదేవీలు తదితర వివరాలను అధికారులు పరిశీలిస్తున్నారు. సోదాల్లో ఇప్పటివరకు రెండు అంతస్తుల భవనం, రెండు కార్లు, రూ. 1.50 లక్షల నగదు, రెండు ద్విచక్రవాహనాలు, జనగాం జిల్లాలో 5 ఎకరాల వ్యవసాయ భూమి, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, పోస్టల్ డిపాజిట్లు గుర్తించినట్లు సమాచారం. అయితే సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి. సోదాల అనంతరం ఆస్తుల విలువ, స్వాధీనం చేసుకున్న పత్రాలు, ఇతర వివరాలను ఏసీబీ అధికారులు అధికారికంగా వెల్లడించే అవకాశం ఉంది.వరంగల్ క్రైమ్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూగర్భగనుల శాఖ ఏడీ జయరాజు నివాసాల్లో ఏసీబీ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణల నేపథ్యంలో ఈ దాడులు జరుగుతున్నాయి. హైదరాబాద్ ఏసీబీ జాయింట్ డైరెక్టర్ సాయి మనోహర్, వరంగల్



ఏసీబీ డీఎస్పీ సాంబయ్య ఆధ్వర్యంలో సూర్యాపేట, తాండూరు, సహా 12చోట్ల తనిఖీలు చేపట్టారు. బోడుప్పల్ ఈస్ట్ హనుమాన్ నగర్‌లోని జయరాజు నివాసంలో.. ఆస్తులకు సంబంధించిన పత్రాలు, బ్యాంకు లావాదేవీలు తదితర వివరాలను అధికారులు పరిశీలిస్తున్నారు. సోదాల్లో ఇప్పటివరకు రెండు అంతస్తుల భవనం, రెండు కార్లు, రూ. 1.50 లక్షల నగదు, రెండు ద్విచక్రవాహనాలు, జనగాం జిల్లాలో 5 ఎకరాల వ్యవసాయ భూమి, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, పోస్టల్ డిపాజిట్లు గుర్తించినట్లు సమాచారం. అయితే సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి. సోదాల అనంతరం ఆస్తుల విలువ, స్వాధీనం చేసుకున్న పత్రాలు, ఇతర వివరాలను ఏసీబీ అధికారులు అధికారికంగా వెల్లడించే అవకాశం ఉంది.

# ఘోర విపత్తు.. మోదీ అత్యవసర సహాయం అందించారు

టిబెట్ సరిహద్దు ప్రాంతంలో ఊహించని విధంగా వచ్చిన ఆకస్మిక వరదల వల్ల నేపాల్ తీవ్రంగా నష్టపోయింది. భోటేకోశి నదిలో నీటిమట్టం ఒక్కసారిగా పెరిగి గ్రామాలు, ప్రాజెక్టు సైట్లు, వంతెనలు కొట్టుకుపోవడంతో పెద్ద సంఖ్యలో మృతి చెందగా, వందలాది మంది గల్లంతయ్యారఈ దారుణ విపత్తుపై నేపాల్ ప్రధాని బాలేంద్ర బాలేన్ షా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది దేశం ఎన్నడూ చూడని రీతిలో సంభవించిన ఘోర విపత్తు అని ఆయన అభివర్ణించారు. బాధితుల రక్షణ, సహాయక చర్యల కోసం నేపాల్ ఆర్మీ, సాయుధ పోలీసు బలగాలు, విపత్తు నిర్వహణ బృందాలు పూర్తిస్థాయిలో రంగంలోకి దిగాయని వెల్లడించారు. వరదల్లో చిక్కుకున్న ప్రజలను రక్షించేందుకు ఆర్మీ హెలికాప్టర్ల ద్వారా విరామం లేకుండా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారుఇప్పటికే రసువా జిల్లాలోని తిమురే ప్రాంతం నుంచి 21 మంది భారతీయులతో సహా 116 మందిని నేపాల్ ఆర్మీ సురక్షితంగా బయటకు తీసుకొచ్చిందని తెలిపారు. బాధితులకు ఆహారం, తాత్కాలిక నివాసం, వైద్య సహాయం అందించేందుకు ప్రభుత్వం తన వద్ద ఉన్న పూర్తి యంత్రాంగాన్ని వినియోగిస్తోందని భరోసా ఇచ్చారు. ఈ క్లిష్ట సమయంలో భారత్ సహా అంతర్జాతీయ దేశాలు సహాయం అందించేందుకు ముందుకు వచ్చినట్లు ప్రధాని తెలిపారు. భారత ప్రధాని మోదీ నేరుగా ఫోన్ చేసి పరామర్శించి, 10 టన్నుల అత్యవసర సహాయక సామాగ్రిని పంపించారని, వారికి ప్రధాని షా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బాధితులెవరూ అధైర్యపడవద్దని, అందరినీ ఆదుకునే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నేపాల్ వరదల్లో 288మంది భారతీయుల గల్లంతు

న్యూఢిల్లీ : నేపాల్ ఆకస్మిక వరదల్లో 288 మంది భారతీయులు గల్లంతయ్యారని భారత విదేశాంగశాఖ ప్రకటించింది. ఇప్పటివరకు 21 మందిని కాపాడినట్లు తెలిపింది. వీరంతా తమిళనాడుకు చెందినవారని పేర్కొంది. మానస సరోవర యాత్రకు వెళ్లిన పలువురు భారత పౌరులు చైనా వైపు టిబెట్‌లో చిక్కుకుపోయినట్లు వెల్లడించింది. అక్కడి నుంచి సుమారు 200 మంది సాయం కోసం విజ్ఞప్తి చేశారని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జయస్వాల్ మీడియా సమావేశంలో చెప్పారు. వరదల నేపథ్యంలో ఢిల్లీలో ప్రత్యేక కంట్రోల్ ఏర్పాటు చేశామన్నారు. సహాయక చర్యల విషయంలో నేపాల్ అధికారులతో సంప్రదింపులు కొనసాగిస్తున్నామని చెప్పారు. మానవతా సాయంతో కూడిన రెండు విమానాలను ఇప్పటికే ఖాట్మాండ్ కు పంపాం అని, మొత్తం 47.5 టన్నుల అత్యవసర సామగ్రిని చేరవేశాం అని, బెయిలీ బ్రిడ్జిని పంపుతున్నాం అని జయస్వాల్ వెల్లడించారుఆచూకీ తెలియకుండా పోయిన 288 మంది భారతీయుల్లో త్రిశూలి-1 విద్యుత్ ప్రాజెక్టులో పనిచేస్తున్న 73 మంది కూడా ఉన్నారని, తమిళనాడు నుంచి 37, 49 మందితో కూడిన రెండు పర్యాటక బృందాలు ఉన్నాయని, పశ్చిమ బెంగాల్ నుంచి 32 మంది, కేరళ నుంచి 33 మంది, మిగతావారు వివిధ రాష్ట్రాలకు చెందినవారు ఉన్నారని తెలిపారు..270 దాటిన వరదల మృతుల సంఖనేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరదల్లో మృతి చెందినవారి సంఖ్య 270కు పెరిగింది. అదేవిధంగా నేపాల్, టిబెట్‌లలో కలిపి 1,600 మందికిపైగా గల్లంతయినట్లు సమాచారం. వీరిలో 500 మందికిపైగా విదేశీయులు ఉన్నారని నేపాల్ టూరిజం బోర్డు వెల్లడించింది. బాధితుల్లో చాలా మంది ట్రెక్కింగ్ లేదా కైలాస మానస సరోవర యాత్ర కోసం వచ్చిన వారేనని తెలిపింది. నేపాల్ టూరిజం బోర్డు వివరాల ప్రకారం.. గల్లంతయిన వారిలో భారత్‌తోపాటు అమెరికా (65), ఉక్రెయిన్ (53), మలేషియా (51) సహా 30 దేశాలకుపైగా పౌరులు ఉన్నారని సమాచారం. హిమాని సరస్సు బద్దలై మంచు కొండ చరియలు విరుచకపడిన నేపథ్యంలో నేపాల్-టిబెట్ సరిహద్దుల్లోని భోటేకోశీ నదికి భారీగా వరద నీరు పోటెత్తింది. వరదల్లో వంతెనలు కొట్టుకుపోయాయి. 13 జలవిద్యుత్ ప్రాజెక్టులు ధ్వంసమయ్యాయి.

# కాన్పూర్‌లో విమాన ప్రమాదం..

మొదటి పేజి తరువాయి

ప్రాణాలు కోల్పోయారు.

నిత్యం శిక్షణ విమానాల రాకపోకలతో సందడిగా ఉండే గంగా బ్యారేజీ పరిసర ప్రాంతంలో ఒక్కసారిగా భారీ శబ్దంతో విమానం కుప్పకూలడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. సమాచారం ప్రకారం, కాన్పూర్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ప్రసిద్ధ 'గార్గ్ ఏవియేషన్' (+ఘతీస్త్ర-ాజఱ్ఱశీఅ) అనే ప్రైవేట్ శిక్షణా సంస్థకు చెందిన ట్రైనర్ ఎయిర్‌క్రాఫ్ట్ సాధారణ శిక్షణా పర్యటనలో భాగంగా ఆకాశంలోకి ఎగిరింది. అయితే విమానం గంగా నది బ్యారేజ్ సమీపానికి చేరుకోగానే అనూహ్యంగా అదుపుతప్పి సమీపంలోని వ్యవసాయ పొలాల్లో వేగంగా కూలిపోయిందివిమానం కూలిన శబ్దం విన్న వెంటనే స్థానిక గ్రామీణులు అత్యంత వేగంగా ఘటనా స్థలానికి చేరుకున్నారు. విమానం తీవ్రంగా దెబ్బతిని ఉండటాన్ని గమనించి, కాక్‌పిట్‌లో తీవ్ర గాయాలతో పడిఉన్న పైలట్, కో-పైలట్‌లను వెలుపలికి తీసి హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అయితే పరిస్థితి అప్పటికే అత్యంత విషమించడంతో, ఆస్పత్రి వైద్యులు వారు మరణించినట్లు అధికారికంగా ధృవీకరించారఈ దారుణ దుర్ఘటనలో మరణించిన వారిలో ప్రధాన పైలట్‌కు విమానయాన రంగంలో సుదీర్ఘ అనుభవం ఉంది. ఆయన ఏకంగా 3,000 గంటలకు పైగా విమానం నడిపిన అత్యుత్తమ ఫ్లయింగ్ రికార్డును కలిగి ఉన్నారు. గుజరాత్ రాష్ట్రానికి చెందిన ఈ సీనియర్ పైలట్‌తో పాటు కర్ణాటక రాష్ట్రానికి చెందిన కో-పైలట్ కూడా ఈ ఘోర ప్రమాదంలో బలయ్యారు. 3,000 గంటల ఫ్లయింగ్ ఎక్స్‌పీరియెన్స్ ఉన్న సీనియర్ కెప్టెన్ ఉన్నప్పటికీ విమానం ఇలా హఠాత్తుగా కూలిపోవడం గమనార్హంఈ ప్రమాదానికి గల ఖచ్చితమైన సాంకేతిక లోపాలు లేదా ఇతర ప్రతికూల పరిస్థితులు ఏమిటనేది ఇప్పటివరకు స్పష్టంగా తెలియరాలేదు. ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని తమ భద్రతా ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రమాద తీవ్రతపై భారత విమానయాన నియంత్రణ సంస్థ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (ఱ+జూా)కు అధికారులు వెంటనే అధికారిక సమాచారం అందించారుత్వరలోనే డీజీసీఏకి చెందిన ప్రత్యేక విచారణ బృందం ఘటనా స్థలాన్ని స్వయంగా సందర్శించి శిథిలాలను, సాంకేతిక ఆధారాలను పరిశీలించనుంది. పూర్తిస్థాయి దర్యాప్తు పూర్తయిన తర్వాతే విమానంలో తలెత్తిన సాంకేతిక లోపం లేదా వాతావరణ సమస్యల వివరాలు వెలుగులోకి వస్తాయని అధికారులు వెల్లడించారు. యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంతన గాఢ సానుభూతిని తెలిపిన ఆయన, వారి కుటుంబ సభ్యులకు ఈ తీరని శోకాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.


## 'ఖేలో ఇండియా సంసద్'లో డీకే అరుణ, పీవీ సింధు సందడి

నందిగామ, : యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న కేలో ఇండియా సంసద్ కార్యక్రమం గురువారం నందిగామ మండల పరిధిలోని సింబయాసిస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీలో ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుల్లుపీవీ సింధు ముస్కాన్ ఖాన్ పాటు స్థానిక బీజేపీ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా క్రీడల ప్రాధాన్యత, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి ప్రోత్సాహం అందించడం వంటి అంశాలపై చర్చించారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించేలా అవసరమైన వేదికలు, అవకాశాలు కల్పించాల్సిన ఆవశ్యకతను నాయకులు వివరించారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందిస్తాయని, ప్రతిభ ఉన్న క్రీడాకారులను చిన్న వయస్సు నుంచే గుర్తించి ప్రోత్సహిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అంతర్జాతీయ క్రీడాకారిణులు పీవీ సింధు, ముస్కాన్ ఖాన్ పాల్గొనడంతో విద్యార్థులు, యువతలో ప్రత్యేక ఉత్సాహం నెలకొంది

## హనుమకొండ కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత..

హనుమకొండ: కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత హరీశ్ రావు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. హనుమకొండ కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. మాజీ మంత్రి హరీశ్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. హరీశ్ రావు టీఎన్జీవోల ధర్నాలో పాల్గొని మద్దతు తెలిపారు. టీఎన్జీవోల ధర్నాలోపాల్గొన్న హరీశ్ రావు ను పోలీసులు అరెస్టు చేయడం కలకలం రేపింది. హరీశ్ రావును అదుపులోకి తీసుకోవడంపై బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు. హరీశ్ రావును సుబేదారి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# సగం క్రీడల్లో మనం ఆడటం లేదు



మొదటి పేజి తరువాయి

ఒలింపిక్స్ క్వాలిఫికేషన్ సాధించి దేశానికి పతకాలు తేవాలనే లక్ష్యంతో శ్రమిస్తున్న యువ అథ్లెట్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రధాని మోడీ భరోసా ఇచ్చారు. కేవలం మైదానాల్లో మౌలిక వసతులు కల్పించడమే కాకుండా, అథ్లెట్లు క్వాలిఫై అయి పతకాలు సాధించేంత వరకు ప్రభుత్వం వారికి అడుగడుగునా తోడుగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

### భారత్, చైనాలపై నేపాల్
# మంత్రి ఆసక్తికర పోలిక.

నేపాల్ :భారత్, చైనాలపై నేపాల్ మంత్రి ఆసక్తికర పోలిక.. ఖారత్, చైనాలతో తమ దేశ సంబంధాలపై నేపాల్ విదేశాంగ మంత్రి శిశిర్ ఖనాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తల్లి స్థానాన్ని తండ్రి, తండ్రి స్థానాన్ని తల్లి భర్తీ చేయలేరని, ఈ రెండు దేశాలతో తమకు ఉన్న అనుబంధం అటువంటిదేనని ఆయన పేర్కొన్నారు. ఖాట్మాండులో గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో భారత్, చైనాలతో సమతుల్య దౌత్యంపై ఎదురైన ప్రశ్నకు ఆయన ఈ విధంగా సమాధానమిచ్చారునేపాల్‌ను చైనా తన గుప్పిట్లోకి తీసుకుందంటూ భారత మీడియాలో వస్తున్న కథనాలను ఆయన తోసిపుచ్చారు. తమ విదేశాంగ విధానం భావోద్వేగాల ఆధారంగా కాకుండా, కేవలం దేశ ప్రయోజనాల ప్రాతిపదికన ఉంటుందని స్పష్టం చేశారు. నేపాల్ మొత్తం వాణిజ్యంలో మూడింట రెండొంతులు వాటా కేవలం భారత్‌తోనే జరుగుతోందని, ఈ విషయంలో మరో దేశం దరిదాపుల్లో కూడా లేదని ఆయన గుర్తుచేశారుచైనా ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ ఒప్పందంపై కూడా ఆయన కీలక విషయాలు వెల్లడించారు. 2017లో ఒప్పందం కుదిరినప్పటికీ, గత పదేళ్లలో బీఆర్ఐ ప్రాజెక్టుల కింద తమకు ఒక్క డాలర్ నిధులు కూడా అందలేదని స్పష్టం చేశారు. నేపాల్‌లో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయని, ఇంధనం, పర్యాటకం, సాంకేతిక, మౌలిక సదుపాయాల రంగాల్లో భారత కంపెనీలు ముందుకు రావాలని ఆయన ఆహ్వానించారు. ఈ మేరకు ఎన్డీటీవీ తన కథనంలో పేర్కొంది.

## మిర్ ఆలం చెరువుకు మహర్దశ..



మొదటి పేజి తరువాయి

(50.18 శాతం) పైల్స్ పూర్తి కాగా, 62 పైల్ క్యాప్స్‌లో 28 (45.16 శాతం) పనులు పూర్తయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. చెరువు పునరుజ్జీవనం, చెరువు పరిసర ప్రాంతాలు , ఐలాండ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా చెరువులోకి ఎలాంటి మురుగు నీరు చేరకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని, వర్షపు నీరు మూసీ నదిలోకి సాఫీగా వెళ్లేలా నాలాలను విస్తరించి నీటి నాణ్యతను పెంచాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. వాటర్ స్పోర్ట్స్, ఐలాండ్లు , డెస్టినేషన్ వెడ్డింగ్స్‌యువతతో పాటు కుటుంబాలను ఆకట్టుకునేలా మిర్ ఆలం చెరువులో బోటింగ్, వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ కార్యకలాపాలను అందుబాటులోకి తేనున్నారు. పర్యావరణ భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా చెరువు చుట్టూ ఫుడ్‌కోర్టులు, పచ్చని పార్కులు, చిన్నారుల కోసం ప్రత్యేక ఆట స్థలాలు , వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు కానున్నాయి. అంతేకాకుండా, చెరువులో ఉన్న ఐలాండ్లను ప్రకృతి ఆధారిత విశ్రాంతి కేంద్రాలుగా, టెంట్లు వేసుకునే గ్లాంపింగ్ స్పాట్లుగా , డెస్టినేషన్ వెడ్డింగ్స్, ఈవెంట్లకు అనుకూలమైన వేదికలుగా రూపుదిద్దనున్నారు. ఈ నాణ్యమైన సౌకర్యాల కోసం పిపిపి (ఞఞఞ) విధానంలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించి స్థానికులకు ఉపాధి కల్పిస్తారుజూ పార్కుతో అనుసంధానం -- సమగ్ర పర్యాటక అనుభూసమీపంలోనే ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కుతో మిర్ ఆలం ట్యాంక్ అభివృద్ధిని సమగ్రంగా అనుసంధానించాలని సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. దీనివల్ల జూ పార్క్ సందర్శనకు వచ్చే పర్యాటకులు ఒకే పర్యటనలో చెరువు అందాలు, జలక్రీడలు , కుటుంబ వినోదాన్ని పొందగలుగుతారు. విమానాశ్రయానికి సమీపంలో ఉండే ఈ చారిత్రక ప్రాంతం అభివృద్ధి చెందితే, హైదరాబాద్ నగరవాసులతో పాటు దేశ, విదేశీ పర్యాటకులకు మిర్ ఆలం ట్యాంక్ ఒక ప్రధాన పర్యాటక గమ్యస్థానంగా మారనుంది.

## పాఠశాలల్లో మరుగవుతున్న క్రీడలు.. ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు!

ట్రై నెట్ న్యూస్। 28 ,ఆగస్టు 2026



రాజధాని అమరావతి ప్రాంతంతో పాటు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా విద్యా వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలు తీవ్ర చర్చనీయాంశంగా మారుతున్నాయి. పూర్వం రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలోనూ, కళాశాలలోనూ క్రీడలు, ఆటల పోటీలు మరియు డ్రిల్స్ ఎంతో ఉత్సాహంగా నిర్వహించేవారు. కానీ నేడు ఆ పరిస్థితి పూర్తిగా కనుమరుగవుతోంది. నేటి ఆధునిక విద్యా రంగంలో 'క్రీడలు' అనే మాటే కనీసం వినిపించని దుస్థితి నెలకొంది. ?ప్రైవేట్ స్కూల్స్ మరియు కాలేజీల రాకతో విద్య వ్యాపారమయంగా మారింది. చిన్నప్పటి నుంచే చిన్నారులను ఉదయం నుండి సాయంత్రం వరకు పుస్తకాలతో కుస్తీ పట్టేలా చేస్తూ, కేవలం బట్టీ పట్టే చదువులకే పరిమితం చేస్తున్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల ఒత్తిడి మరియు దోపిడీ విధానాల వల్ల విద్యార్థులకు శారీరక శ్రమ, ఆటపాటలు కరువవుతున్నాయి. దీనివల్ల విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం కోల్పోవడమే కాకుండా, వారి శారీరక దృఢత్వం కూడా దెబ్బతింటోంది.
?కేవలం చదువు మాత్రమే కాకుండా, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి క్రీడలు ఎంతో అవసరమని నిపుణులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ విద్యాసంస్థలుకూడా నిర్వహణను విధిగా ప్రోత్సహించాలని, చిన్ననాటి నుంచే విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రంగా కోరుతున్నారు.

## పాఠశాల బస్సు అద్దం పగిలి విద్యార్థికి తీవ్ర గాయాలు.. బాపట్ల జిల్లా వ్యాప్తంగా కలకలం!

ట్రై నెట్ న్యూస్। 28 ,ఆగస్టు 2026



బాపట్ల జిల్లా చీరాల కొత్తపేటలో విద్యార్థుల భద్రతను గాలికొదిలేస్తున్న ప్రైవేట్ పాఠశాలల నిర్లక్ష్యం మరోసారి బట్టబయలైంది. బస్సు ప్రయాణంలో ఎదురైన ప్రమాదం కారణంగా ఒక చిన్నారి తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనను, విస్మయాన్ని రేకెత్తిస్తోంది.

**సంఘటన వివరాలు:**
బాపట్ల జిల్లా చీరాల కొత్తపేటలోని ఒక ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సులో నాలుగో తరగతి చదువుతున్న జాషువా డానియల్ అనే విద్యార్థి యధావిధిగా బస్సులో ప్రయాణిస్తున్నాడు. అయితే ప్రయాణ సమయంలో ఊహించని విధంగా బస్సు అద్దం పగలడంతో గురువారం ఈ ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో బాలుడికి ముఖంపై, కంటి భాగంలో తీవ్ర గాయాలయ్యాయి.

**వైద్యుల వెల్లడి మరియు తల్లిదండ్రుల ఆరోపణలు:**
గాయపడిన బాలుడిని వెంటనే ఆసుపత్రికి తరలించి పరీక్షించిన వైద్యులు, అతని కంటి సమీపంలో బలమైన గాయమైందని, పక్కన ఉన్న ఎముక విరిగినట్లు తెలిపారు. ప్రాణాలు కాపాడుకోవడానికి బస్సు ఎక్కిన చిన్నారికి ఈ దుస్థితిరావడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు.
అయితే, ప్రమాదం జరిగిన తర్వాత పాఠశాల యాజమాన్యం కనీసం బాధ్యత వహించలేదని, తమను పట్టించుకోలేదని విద్యార్థి తల్లిదండ్రులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.
బాపట్ల జిల్లా వ్యాప్తంగా తిరుగుతున్న ప్రైవేట్ స్కూల్ బస్సుల ఫిట్‌నెస్ మీద రవాణా శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు తక్షణమే దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. చిన్నపిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి ప్రైవేట్ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు

## ఏడుగురి మృతిపై వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి.. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్!





ట్రై నెట్ న్యూస్। 28 ,ఆగస్టు 2026

పలనాడు జిల్లా చిలకలూరిపేట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఆటోను ఢీకొన్న ఈ ఘోర ప్రమాదంలో ఏడుగురు ప్రాణాలు కోల్పోవడం పట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**ప్రమాద వివరాలు మరియు నేపథ్యం:**
విజయవాడ నుంచి తిరుపతి వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, చిలకలూరిపేట మండలం వేల్పూరు గ్రామానికి చెందిన ఆటోను వెనుకనుంచి వేగంగా ఢీకొట్టింది. ఈ భీకర ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మృతులంతా చిలకలూరిపేట మండలం వేల్పూరు గ్రామానికి చెందినవారని తేలడంతో ఆ గ్రామంలో రోదనలు మిన్నంటాయి. మరో 20 మందికి పైగా తీవ్ర గాయాలపాలై ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు.

**ప్రభుత్వం తక్షణమే స్పందించాలి:**
గాయపడిన వారందరికీ మెరుగైన వైద్య సేవలు తక్షణమే అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. ఈ ప్రమాదానికి పూర్తి కారణాలపై సమగ్ర విచారణ జరపాలని, భద్రతా చర్యలను కఠినతరం చేసి ఇలాంటి రోడ్డు ప్రమాదాలు పునరావృతం కాకుండా రవాణా శాఖ అధికారులు కఠిన నిబంధనలు అమలు చేయాలని ఆయన కోరారు. మృతుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఏపీలో పెరగనున్న ఎమ్మెల్యేల సంఖ్య?

ట్రై నెట్ న్యూస్। 28 ,ఆగస్టు 2026



ఆంధ్రప్రదేశ్ శాసనసభలో భవిష్యత్తులో ఎమ్మెల్యేల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఏపీ శాసనసభలో 175 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. అయితే విభజన చట్టం ప్రకారం ఏపీకి 225 మంది ఎమ్మెల్యేలు రావాల్సి ఉన్నప్పటికీ అది జరగలేదు.
డీలిమిటేషన్ బిల్లుతో మారనున్న రాజకీయ సమీకరణాలు:
కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన డీలిమిటేషన్ బిల్లు ఆమోదం పొందితే దేశవ్యాప్తంగా ఎంపీ సీట్లతో పాటు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో కూడా ఎమ్మెల్యే సీట్లు పెరుగుతాయి. ఈ డీలిమిటేషన్ బిల్లు ప్రకారం ఏపీకి ప్రస్తుతం ఉన్న సీట్లలో యాభై శాతం కొత్తగా కలిసి, దాదాపు 90 నుండి 100 సీట్లు వరకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా, ఎమ్మెల్యే సీట్లు కూడా నూరు శాతం అదనంగా వస్తాయని అంచనాలు వ్యక్తమవుతున్నాయి.

## రాయికల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా రక్షాబంధన్ ఉత్సవాలు



ట్రై నెట్ న్యూస్। 28 ,ఆగస్టు 2026

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు
ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రాఖీలు కట్టుకుని సోదరభావాన్ని చాటుకున్నారు.
విద్యార్థులు ప్రత్యేకంగా రాఖీ ఆకారంలో కూర్చొని అందరినీ ఆకట్టుకున్నారు. ఈ దృశ్యం పాఠశాల ఆవరణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రక్షాబంధన్ పండుగ యొక్క విశిష్టత, అన్నాచెల్లెళ్ల అనుబంధం, ప్రేమానురాగాల గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. విద్యార్థుల సృజనాత్మకతను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

## బస్సు రూపంలో దూసుకొచ్చిన మృత్యువు!

ట్రై నెట్ న్యూస్। 28 ,ఆగస్టు 2026







అర్ధరాత్రి వేళ ప్రశాంతంగా నిద్రపోతున్న చిలకలూరిపేటపట్టణంఒక్కసారిగాఉలిక్కిపడింది. పట్టణంలోని ప్రముఖ ప్రాంతమైన అడ్డరోడ్డు (అవుట్ రోడ్డు) సెంటర్‌లో జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదం స్థానికులను తీవ్ర భయాందోళనలకు, దిగ్భ్రాంతికి గురిచేసింది. నిత్యం రద్దీగా ఉండే ఆ ప్రాంతంలో అర్ధరాత్రి జరిగిన ఈ ప్రమాదం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. గమ్యం చేరుకుంటారు, ఉదయానికల్లా కుటుంబ సభ్యుల వద్దకు క్షేమంగా చేరుకుంటామనుకున్న నిరపరాధులైన ప్రయాణికుల ప్రాణాలను ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు వేగంగా వచ్చి బలితీసుకుంది.
ప్రమాద వివరాలు మరియు నేపథ్యం:
ఈ ఘటనకు సంబంధించి లభించిన వివరాల ప్రకారం.. బుధవారం అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయం దాటిన తర్వాత ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. కొండమంజాలూరు ప్రాంతం నుండి వేలూరు గ్రామానికి సుమారు పది మంది ప్రయాణికులతో ఒక ఆటో ప్రయాణం ప్రారంభించింది. అందరూ తమ పనులు ముగించుకుని లేదా ప్రయాణాలు పూర్తి చేసుకుని ఇళ్లకు చేరుకునే క్రమంలో ఈ ఆటో బయలుదేరింది.
సరిగ్గా ఆటో చిలకలూరిపేటలోని అవుట్ రోడ్డు సెంటర్‌కు చేరుకునే సమయానికి, అదే సమయంలో బెంగళూరు వైపు అతివేగంగా వెళు న్న ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపులేకుండా వచ్చి ఆటోను బలంగా ఢీకొట్టింది.

**మితిమీరిన వేగమే కారణమా?**
ప్రమాదం జరిగిన తీరు చూస్తుంటే బస్సు డ్రైవర్ మితిమీరిన వేగమే ఈ ఘోర ప్రమాదానికి ప్రధాన కారణమై ఉంటుందని స్థానికులు బలంగా ఆరోపిస్తున్నారు. రెప్పపాటు కాలంలో జరిగిన ఈ ప్రమాద ధాటికి ఆటో నుజ్జునుజ్జయింది. ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు తీవ్ర గాయాలు కావడం, ప్రాణనష్టం సంభవించడంతో అక్కడ తీవ్రమైన గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి.
సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు మరియు సహాయక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా క్లియర్ చేసి, ప్రమాదానికి గల పూర్తి కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## నిద్రమత్తు.. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల అడ్డగోలు ప్రయాణం.. నిండు ప్రాణాలను బలిగొంటున్న రాక్షస వేగం!

ట్రై నెట్ న్యూస్। 28 ,ఆగస్టు 2026



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల అడ్డగోలు ధోరణి రోజురోజుకూ మితిమీరిపోతోంది. ప్రైవేట్ యాజమాన్యాల నిర్లక్ష్యం, డ్రైవర్ల నిద్రమత్తు కారణంగా అమాయక ప్రయాణికుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. నిన్న చిలకలూరిపేటలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆరుగురు నుండి ఏడుగురు సజీవ దహనం కావడం, మరో 20 మందికి పైగా తీవ్ర గాయాలపాలు కావడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని, భయాందోళనలను కలిగించింది. వరుసగా జరుగుతున్న ఇలాంటి ఘోర ప్రమాదాలు సమాజాన్ని కలచివేస్తున్నాయి.
ఎవరి నిర్లక్ష్యం? ప్రాణాలతో చెలగాటం!
?సుదూర ప్రాంతాలకు నడిపే బస్సులకు ఇద్దరు డ్రైవర్లను కేటాయించాల్సి ఉండగా, యాజమాన్యాలు కేవలం ఒక్క డ్రైవర్‌తోనే ప్రయాణాలు సాగిస్తున్నాయి. రాత్రింబవళ్ళు విశ్రాంతి లేకుండా పనిచేయడం వల్ల డ్రైవర్లు నిద్రమత్తులోకి జారిపోయి ఘోర ప్రమాదాలకు కారణమవుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న ఈ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులకు సంబంధిత రవాణా శాఖ అధికారులు ఎలా పర్మిషన్లు ఇస్తున్నారనేది ఇప్పుడు కోట్లాది మంది ప్రజలను తొలుస్తున్న పెద్ద ప్రశ్న. ప్రభుత్వ అధికారుల చూసీచూడన వ్యవహారశైలి, మామూళ్ల మత్తు ప్రైవేట్ బస్సుల ఆగడాలకు అంతులేకుండా చేస్తోంది.
ప్రభుత్వం కళ్లు తెరవాలి.. ప్రజల్లో చైతన్యం రావాలి!రోజురోజుకూ పెరిగిపోతున్న ఈ మరణ మృదంగాలకు ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్లు తెరవాల్సిన సమయం ఆసన్నమైంది. నిబంధనలు ఉల్లంఘించే ప్రైవేట్ ట్రావెల్స్ లైసెన్సులు రద్దు చేయాలని, ఫిట్‌నెస్ లేని బస్సులపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడే ప్రైవేట్ యాజమాన్యాల ఆటకట్టించడానికి ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలి. ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తు వీడి తక్షణ చర్యలు చేపట్టాలని, ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా ప్రజల్లో కూడా తీవ్ర చైతన్యం రావాలని సర్వత్రా కోరుతున్నారు

## నాగార్జునసాగర్ వద్ద మళ్లీ రాజుకున్న జల రగడ.. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు అనుమతి లేకుండానే ఏపీకి నీటి విడుదల!

ట్రై నెట్ న్యూస్। 28 ,ఆగస్టు 2026



నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ వద్ద మరోసారి తీవ్ర జల వివాదం తలెత్తింది. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు నుంచి ఎలాంటి అధికారిక అనుమతి లేకపోయినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ అధికారులు కుడి కాలువ ద్వారా నీటిని విడుదల చేయడం ఇరు రాష్ట్రాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది.

**నేపథ్యం మరియు వివాదానికి కారణాలు:**
గతంలో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు నిర్వహించిన సమావేశంలో తాగునీటి అవసరాల నిమిత్తం ఇరు రాష్ట్రాలకు నీటి కేటాయింపులపై చర్చ జరిగిందని, అయితే దీనిపై ఎలాంటి తుది నిర్ణయం తీసుకోకుండా త్రిసభ్య కమిటీ సమావేశాన్ని సెప్టెంబర్ 4వ తేదీకి వాయిదా వేసిందని అధికారులు తెలిపారు. ఈ తరుణంలో బోర్డు అనుమతి రాకముందే ఏపీ అధికారులు కుడి కాలువ ద్వారా నీటి విడుదల చేపట్టడం వివాదానికి కేంద్ర బిందువైంది.
పలనాడు, గుంటూరు, ప్రకాశం తదితర జిల్లాల్లో తీవ్ర ఎండలు, తాగునీటి ఎద్దడి పరిస్థితులు నెలకొనడంతో పాటు, వేసవి తాగునీటి అవసరాలు, చెరువులను నింపే నిమిత్తం నీటి విడుదల అత్యవసరమని ఏపీ అధికార వర్గాలు వాదిస్తున్నాయి. మరోవైపు, సాగర్ ప్రాజెక్ట్ నిర్వహణ పరిధిలో ఉన్న తెలంగాణ అధికారులు బోర్డు ఉత్తర్వులు చూపకుండా ఏకపక్షంగా నీటిని ఎలా విడుదల చేస్తారంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రాజెక్ట్ వద్ద ఇరు రాష్ట్రాల అధికారుల మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీనికి ప్రతిస్పందనగా తెలంగాణ వైపు నుంచి కూడా ఎడమ కాలువ ద్వారా నీటిని విడుదల చేయడం పరిస్థితి తీవ్రతను మరింత పెంచింది.
అధికారుల స్పందన మరియు భద్రతా చర్యలు:
రెండు రాష్ట్రాల మధ్య నీటి వాడుకపై స్పష్టమైన విధివిధానాలు లేకపోవడం, బోర్డు నిర్ణయం వెలువడక ముందే నీటిని మళ్లించడం వంటి పరిణామాలు రాజకీయంగా కూడా చర్చనీయాంశంగా మారాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ వద్ద భారీగా పోలీసులను మోహరించి పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నారు. సెప్టెంబర్ 4న జరగనున్న కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశంలో ఈ అంశంపై ఏ విధమైన నిర్ణయాలు వెలువడతాయోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## కృష్ణా బేసిన్‌లో శాశ్వత జల సంక్షోభం.. తెలుగు గంగా బాధ్యతలు, కర్ణాటక వాదనలతో మరింత ముదురుతున్న నదీ వివాదాలు!

ట్రై నెట్ న్యూస్। 28 ,ఆగస్టు 2026




తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల వినియోగంపై నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల వద్ద తరచూ తలెత్తుతున్న ఉద్రిక్తతలు ఒకెత్తైతే, దిగువన ఉన్న రాష్ట్రాల నీటి కేటాయింపులు, పొరుగు రాష్ట్రాలైన కర్ణాటకతో నడుస్తున్న వాదనలు మరోపెద్ద సమస్యగా మారుతున్నాయి. కృష్ణా బేసిన్‌లో లభ్యత కంటే డిమాండ్ పెరిగిపోవడం, బోర్డుల అనుమతులు లేకుండా నీటిని మళ్లించడం వంటి పరిణామాలు అంతర్రాష్ట్ర జల వివాదాలను మరింత జటిలం చేస్తున్నాయి.

**కర్ణాటక అభ్యంతరాలు మరియు వాటాల పోరు:**
కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో నీటి హక్కుల కోసం మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య దశాబ్దాలుగా సవాళ్లు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రాజెక్టుల నీటి మట్టాలు, కేటాయించిన కోటాల కంటే అదనంగా నీటిని తరలిస్తున్నారంటూ కర్ణాటక రాష్ట్రం తరచూ అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఎగువన ఉన్న రాష్ట్రాలు తమ ప్రాజెక్టుల ద్వారా నీటిని నిల్వ చేసుకోవడం, దిగువ రాష్ట్రాల అవసరాలను విస్మరించడం వల్ల ప్రవాహాల నిర్వహణలో తీవ్ర గందరగోళం ఏర్పడుతోంది.
తెలుగు గంగా బాధ్యతలు - చెన్నై తాగునీటి అవసరాలు:
మరోవైపు, శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 'తెలుగు గంగా' ప్రాజెక్ట్ ద్వారా తమిళనాడులోని చెన్నై నగరానికి తాగునీరు అందించాల్సిన చారిత్రక బాధ్యత కూడా ఆంధ్రప్రదేశ్పై ఉంది. ఎగువన జల వివాదాలు నడుస్తున్న తరుణంలో, చెన్నై తాగునీటి అవసరాల కోసం కేటాయించిన నీటిని విడుదల చేయడం, ఒప్పందల ప్రకారం ప్రతి ఏటా నీటిని తరలించడం అత్యంత భారంగా మారుతోంది. వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు లేదా శ్రీశైలంలో నీటి మట్టం డెడ్ స్టోరేజ్‌కి పడిపోయినప్పుడు ఈ నిబద్ధతను నెరవేర్చడం ఇరు రాష్ట్రాల అధికారులకు కత్తిమీద సాములా మారుతోంది.

**గోదావరి జలాల మళ్లింపు - శాశ్వత పరిష్కార మార్గం:**
ఈ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపడానికి, పోలవరం ప్రాజెక్టు వద్ద ప్రతి ఏటా వృథాగా సముద్రంలోకి కలిసిపోతున్న మిగులు గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవడమే ఏకైక మార్గమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు, కర్ణాటకతో పాటు కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా సమగ్ర అంతర్రాష్ట్ర ఒప్పందాలు కుదుర్చుకోవాలి. గోదావరి జలాలను ఎత్తిపోతల పథకాల ద్వారా కృష్ణా పరివాహక ప్రాంతానికి, శ్రీశైలం మరియు నాగార్జునసాగర్ దిగువ ప్రాజెక్టులకు మళ్లిస్తేనే.. భవిష్యత్తులో తలెత్తే తీవ్ర నీటి ఎద్దడికి, చెన్నై తాగునీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ఏపీలో డిజిటల్ కరెన్సీ (సీబీడీసీ) రేషన్ విధానం.. బియ్యం బదులు నగదు బదిలీపై లోతైన విశ్లేషణ!

ట్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత ఆధునీకరించే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. దేశీయంగా బ్యాంకింగ్ రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్న సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (డిజిటల్ రూపాయి) విధానాన్నిరేషన్సరుకులపంపిణీకిఅనుసంధానించాలని ప్రభుత్వం తీవ్రంగా భావిస్తోంది. రేషన్ కార్డుదారులకు బియ్యం బదులుగా నేరుగా వారి ఖాతాల్లోకి నగదు జమ చేసే ఈ సరికొత్త విధానంపై ప్రస్తుతంరాష్ట్రవ్యాప్తంగాసర్వత్రాచర్చనీయాంశమైంది.

**విధానం వెనుక అసలు ఉద్దేశం మరియు విధివిధానాలు:**
ప్రస్తుతం అమలవుతున్న రేషన్ పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను పెంచడం, అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడమే ఈ విధానం ప్రధాన లక్ష్యం. రేషన్ దుకాణాల ద్వారా ఇస్తున్న బియ్యం లేదా ఇతర సరుకులు వద్దు అనుకునే లబ్ధిదారులకు, ఆయా సరుకుల మార్కెట్ విలువకు సమానమైన నగదును నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయనున్నారు. దీనివల్ల లబ్ధిదారులు తమకు నచ్చిన ఆహార పదార్థాలను లేదా ఇతర అవసరమైన వస్తువులను ఎంపిక చేసుకునే స్వేచ్ఛ లభిస్తుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి.

**గుజరాత్ అధ్యయనం - క్షేత్రస్థాయి పరిశీలనలు:**



కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే గుజరాత్ రాష్ట్రంలో ఈ డిజిటల్ కరెన్సీ ఆధారిత నగదు బదిలీ విధానాన్ని ప్రయోగాత్మకంగా (పైలట్ ప్రాజెక్ట్‌గా) అమలు చేస్తోంది. అక్కడ ఎదురవుతున్న సవాళ్లు, సాంకేతిక అంశాలు, లబ్ధిదారుల స్పందనను అధ్యయనం చేసేందుకు ఇటీవల ఏపీ పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారుల బృందం గుజరాత్‌లో పర్యటించింది. అక్కడ అమలవుతున్న తీరును క్షుణ్ణంగా పరిశీలించి, రాష్ట్రంలో దీన్ని ఏ విధంగా అమలు చేయాలనే దానిపై ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందజేశారు. తొలి విడతగా విశాఖపట్నం వంటి ప్రధాన నగరాల్లో ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

**ప్రయోజనాలు మరియు వ్యక్తమవుతున్న ఆందోళనలు:**
పారదర్శకత: రేషన్ బియ్యం పక్కదారి పట్టడం, బ్లాక్ మార్కెట్‌కు తరలిపోవడం వంటి సమస్యలకు పూర్తిగా చెక్ పెట్టవచ్చు.
ఎంపిక స్వేచ్ఛ: లబ్ధిదారులు కేవలం బియ్యంపైనే ఆధారపడకుండా, తమకు ఏది అవసరమో ఆ ప్రత్యామ్నాయాన్ని ఎంచుకునే అవకాశం లభిస్తుంది.
ఆందోళనలు: అయితే, బియ్యం బదులు చేతికి నగదు ఇస్తే పేదల పోషకాహార భద్రత ఏ విధంగా ఉంటుందనే దానిపై నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం కడుపు నింపుకోవడానికి బియ్యం లభించని పరిస్థితి ఏర్పడితే, ఆ నగదు ఇతర అవసరాలకు ఖర్చయిపోయే ప్రమాదం ఉందని, తద్వారా పేదలకు అందాల్సిన పోషకాహార లభ్యత తగ్గిపోతుందని కొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.
మొత్తానికి, సాంకేతికతను జోడించి పంపిణీ వ్యవస్థను మెరుగుపరచాలని చూస్తున్న ప్రభుత్వ ప్రయత్నం ఏ రూపంలో ఫలితాలను ఇస్తుందనేది రాబోయే ప్రయోగాత్మక అమలు తర్వాతే స్పష్టమవనుంది.

## నేపాల్‌లో భీకర వరదలు.. తెలుగు యాత్రికులు సురక్షితంగా రక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన ఏపీ ప్రభుత్వం, ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు!

ట్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

నేపాల్ దేశంలో అకస్మాత్తుగా సంభవించిన ఆకస్మిక వరదలు (మెరుపు వరదలు) బీభత్సం సృష్టించాయి. భోటే కోశీ నది ఉప్పెనలా ప్రవహించడంతో సరిహద్దు ప్రాంతాలు నీటమునిగి భారీ ప్రాణనష్టం సంభవించింది. ఈ ప్రమాదకర పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ నుండి యాత్రలు, పర్యటనల నిమిత్తం నేపాల్ వెళ్లిన పలువురు యాత్రికులు అక్కడ చిక్కుకుపోయినట్లు సమాచారం రావడంతో తీవ్ర ఆందోళన నెలకొంది.

**కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి మరియు సహాయక చర్యలు:**
నేపాల్‌లో విలయం సృష్టించిన వరదల ఉచ్చులో చిక్కుకున్న తెలుగు రాష్ట్రాల పర్యాటకులను సురక్షితంగా రక్షించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని, రవాణా మార్గాలను పునరుద్ధరించి ప్రత్యేక సహాయక చర్యలు అందించాలని రాష్ట్ర



ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా కోరింది. కేంద్ర విదేశాంగ శాఖ మరియు నేపాల్‌లోని భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలను ముమ్మరం చేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.
ఏపీ భవన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు:
నేపాల్‌లో నెలకొన్న విపత్కర పరిస్థితుల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణమే అప్రమత్తమైంది. ఢిల్లీలోని ఏపీ భవన్ వేదికగా బాధితుల కుటుంబాల కోసం ప్రత్యేకంగా ఒక కంట్రోల్ రూమ్‌ను (సహాయక కేంద్రం) ఏర్పాటు చేసింది.
నేపాల్ వెళ్ళి అక్కడ వరదల్లో చిక్కుకున్న లేదా సమాచారం అందకుండా పోయిన వారి కుటుంబ సభ్యులు సహాయం కోసం ఈ క్రింది నంబర్లను సంప్రదించవచ్చని అధికారులు వెల్లడించారు:
ఫోన్ నంబర్లు: 011-23384016, 011-23387089
వాట్సాప్ నంబర్: 9059824101
వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న తెలుగు యాత్రికుల ఆచూకీ కనుగొని, వారిని సురక్షితంగా రాష్ట్రానికి రప్పించేందుకు ప్రభుత్వ యంత్రాంగం యుద్ధప్రాతిపదికన చర్యలు కొనసాగిస్తోంది.

## మహితాపూర్ లో ఘనంగా శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామివారి సప్తతి తిరునక్షత్ర శ్రీరామ హృదయ కలశ యాత్ర... -సర్పంచ్ తలారి నాగమణిరాజేష్, ఉపసర్పంచ్ దొంగ ప్రణయ్ రెడ్డి

ట్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

జగిత్యాల జిల్లా రాయికల్ మహితాపూర్ గ్రామంలో శనివారం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి సప్తతి తిరునక్షత్ర శ్రీరామ హృదయ కలశ యాత్ర సర్పంచ్ తలారి నాగమణిరాజేష్, ఉపసర్పంచ్, దొంగ ప్రణయ్ రెడ్డి, వార్డు సభ్యులు,లింగంపల్లి లక్ష్మణ్, బొమ్మెన లక్ష్మి, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు సంగ మల్లయ్య యాదవ్ లు ఘనంగా నిర్వహించారు సర్పంచ్ కు శ్రీరామ కలశం, ఉపసర్పంచ్ కు శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామివారి చిత్రపటాన్ని అర్చకులు క్యాసనూరి జగదీశ్వర్, వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్ లు అందజేశారు



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని, ధర్మబద్ధమైన కోరికలు నెరవేరాలని, లోక కళ్యాణం జరుగాలనీ, దేశద్రోహులు, విదేశీ విద్రోహుల నుండి ధర్మం ధర్మపాలకులు రక్షించబడాలని, శ్రీరామ తత్వం నామము ద్వారా దేశానికి ధర్మానికి శ్రీరామ రక్ష కై కొనసాగుతున్న



శ్రీరామ హృదయ కలశ యాత్ర మహితాపూర్ కు రావడం అదృష్టమని అన్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేయించి, కలశంలో శ్రీరామ అనిపిస్తూ అక్షింతలు వేయించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో మామిడిపెల్లి గంగారాజం, కొయ్యడి సదాశివ్ రెడ్డి, బొమ్మెన బాపు, బొమ్మెన నరేష్ భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత కు ఉపయోగకరం అడ్వాన్స్డ్ టెక్నికల్ సెంటర్ పోస్టర్ ను ఆవిష్కరించిన -జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

ట్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ను కలిసి నా ప్రిన్సిపాల్ తో మాట్లాడుతూ ఏటీసీ లో 2026-27 విద్య సంవత్సరానికి స్పాట్ అడ్మిషన్స్ ను విద్యార్థులు ఉపయోగించుకోవాలి.
ఏటీసీ లో వృత్తి విద్యా అభ్యసించిన 98 మంది విద్యార్థిని విద్యార్థులు కార్పోరేట్ సంస్తలో ఉద్యోగాలు సాధించడం అభినందనీయం అని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు
36 కోట్ల తో ఏటీసీ ల అభివృద్ధికి కృషి చేస్తున్న



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రివర్యులు వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కి విద్యార్థుల పక్షాన ధన్యవాదాలు తెలిపిన సంజయ్ కుమార్ఏటీసీ లో స్పాట్ అడ్మిషన్స్ 2026-27 విద్యా సంవత్సరానికి పోస్టర్ ను ఆవిష్కరించారు జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు



కార్యాలయంలో ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్
ఈకార్యక్రమంలోప్రిన్సిపల్రవీందర్,ఉపాధ్యాయులు , తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మర్ పెల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కడుకుంట్ల అభయ రాజ్ సింగపూర్ పర్యటన కు ఎంపిక చేసిన రాష్ట్ర ప్రభుత్వం

ట్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మరపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కడకుంట్ల అభయ రాజ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న విదేశీ విద్య అధ్యాయానానికి సింగపూర్ దేశ పర్యటనకు ఎంపిక కావడం జరిగింది సెప్టెంబర్ 19 నుండి 26 వరకు జరిగే ఈ పర్యటనలో ఆ దేశంలో నిర్వహిస్తున్న ఉత్తమ బోధన విధానాలు పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు
ఈ సందర్భంగా అభయరాజును జిల్లా విద్యాధికారి రాము రాయికల్ మండల విద్యాధికారి రాఘవులు మండల ఉపాధ్యాయులు అలాగే కుమ్మరపల్లి గ్రామ సర్పంచ్ గుమ్మడి సంతోష్ ఇద్దం నవీన్ రెడ్డి అభినందించారు



## భైంసా వాసవి హై స్కూల్ లో ఘనంగా ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు




ట్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

భైంసా పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థ వాసవి హై స్కూల్ లో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ముల మధ్య అనుబంధానికి, ప్రేమకు ప్రతీక అయిన రాఖీ పండుగను పురస్కరించుకుని పాఠశాల యాజమాన్యం ఈ వేడుకలను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా విద్యార్థినులు సహచర విద్యార్థులకు రాఖీలు కట్టి తమ సోదర భావాన్ని చాటుకున్నారు.
అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాఖీ పండుగ యొక్క గొప్పతనాన్ని, విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అన్నదమ్ముళ్లు, అక్కాచెల్లెళ్ల మధ్య ఉండాల్సిన ప్రేమ, ఆప్యాయత, రక్షణ బాధ్యత గురించి తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అమరావతి పరిపాలనా రాజధానిగా ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం.. కోనసీమ మత్స్యకారుల ఆచూకీ లభ్యం, పశ్చిమ బెంగాల్ తీరంలో సురక్షితంగా గుర్తింపు!

ట్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

రాష్ట్రంలో మౌలిక వసతులు, పరిపాలనా వికేంద్రీకరణ మరియు అభివృద్ధికి కేంద్ర బిందువుగా ఉన్న అమరావతి రాజధానినగరంలోప్రభుత్వకార్యకలాపాలు ఊపందుకుంటున్న తరుణంలో, మరోవైపు కోనసీమ మత్స్యకారుల ఉదంతం సుఖాంతమైంది. రాజధాని అమరావతి కేంద్రంగా రాష్ట్ర పునర్నిర్మాణ కార్యక్రమాలు వేగవంతమవుతున్న వేళ, సముద్రంలో గల్లంతైన జాలర్లు క్షేమంగా బయటపడటం రాష్ట్రవ్యాప్తంగా ఊరటనిచ్చింది.
కోనసీమ మత్స్యకారుల ఆచూకీ – సురక్షిత గుర్తింపు:
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు జెట్టీ నుంచి ఈ నెల 3న చేపల వేటకు వెళ్లిన ఏడుగురు మత్స్యకారులు సముద్రంలో గల్లంతైన సంగతి తెలిసిందే. బంగాళాఖాతంలో అంతుచిక్కని రీతిలో అదృశ్యమైన వీరి కోసం మెరైన్ పోలీసులు, నేవీ, కోస్ట్‌గార్డ్ సిబ్బంది ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. చివరికి పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా / దిగా సముద్ర తీర



ప్రాంతంలో వీరంతా సురక్షితంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు.
బోటులో తలెత్తిన సాంకేతిక లోపం వల్ల ప్రవాహానికి కొట్టుకుపోయిన వీరు క్షేమంగా బయటపడటంతో కుటుంబ సభ్యుల్లో ఆనందం వెల్లివిరిసింది. బెంగాల్ తీరంలో సురక్షితంగా ఉన్న ఆ ఏడుగురు మత్స్యకారులను ప్రత్యేక ఏర్పాట్ల ద్వారా అమరావతి ప్రభుత్వ పర్యవేక్షణలో స్వస్థలాలకు రప్పించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

## ప్రజా ట్రస్ట్ చైర్మన్ కి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన కోచింగ్ అభ్యర్థులు

ట్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

స్థానిక భైంసా పట్టణంలోని భైంసా జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీ నందు మోహన్‌రావు పాటిల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కానిస్టేబుల్ కోచింగ్ తీసుకుంటున్న మహిళా అభ్యర్థులు రక్షాబంధన్ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మోహన్‌రావు పాటిల్ కి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది.
ఈ సందర్భన ట్రస్ట్ చైర్మన్ మోహన్‌రావు పాటిల్ అభ్యర్థులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, రక్షాబంధన్ పండుగ సోదర-- సోదరీ అనుబంధానికి ప్రతీక అని , అభ్యర్థుల భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని, మీరు పట్టుదలతో చదివి పోలీస్ ఉద్యోగాలను సాధించాలని కోరారు. అదే విధంగా ఇంకా ఏమైనా వనరుల విషయంలో వసతుల విషయంలో అభ్యర్థనలు ఉంటే ఇంచార్జీ దృష్టి కి లేదా నా దృష్టికి తీసుకొని రావాలని కోరారు.
చైర్మన్, మోహన్ రావు పాటిల్ ప్రజా ట్రస్ట్
బీజేపీ సీనియర్ నాయకులు



## మల్లాపూర్ లో కోతుల బెడద నివారించండి... సామాజిక కార్యకర్త ఏనుగు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ కు వినతి పత్రం

ట్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలో గురువారం జరిగిన గ్రామసభలో మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త ఏనుగు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మల్లాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్,కార్యదర్శి,ఉప సర్పంచ్ గడ్డం సోమరెడ్డి మరియు పాలక వర్గం కు కోతుల బాధలు నివారించాలని వినతి పత్రం సమర్పించారుఇటీవలే మూడవ వార్డులో నిండు గర్భిణీ కి కోతుల భయం చేత భవనంపై నుంచి పడి గాయాలు అయినాయి, ఇండ్లలోకి వచ్చి నిత్యవసర వస్తువులు బియ్యం, పప్పులు నష్టపరుస్తున్నాయని,కోతుల బెడద నివారించాలని కోరారుఈ కార్యక్రమంలో మల్లాపూర్ దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు క్యాతం సురేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు గండికోట నర్సయ్య,నాయకులు పూంద్ర లక్ష్మా రెడ్డి,మిట్టపల్లి జీవన్ రెడ్డి, ముద్దం శరత్ గౌడ్, డబ్బ రమేష్ రెడ్డి,బండి



లింగస్వామి గౌడ్ ,పెద్దిరెడ్డి లక్ష్మణ్, వెల్మల రాజరెడ్డి,కొప్పెల శేఖర్,ఎలాల నడిపి రాజరెడ్డి, చిన్నోళ్ల చంద్రయ్య,వార్డు సభ్యులు ముష్కరి రమేష్, కదుర్క లక్ష్మి,అల్లె లత,ఏనుగు లక్ష్మి-ఏ.వి.ఆర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగిత్యాల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు రాఖీ కట్టిన బ్రహ్మాకుమారి



ట్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ నీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి రాఖీ కట్టిన బ్రహ్మా కుమారీలు.. అలాగే మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్ కు సమిశీడ్ల శ్రీనివాస్ కు కూడా రాఖీ కట్టారు
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్, నాయకులు సమీండ్ల శ్రీనివాస్,శరత్ రావు,జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ సాయి,తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఉద్యమ నాయకులు సారాంపల్లి మల్లారెడ్డికి నివాళి

ట్రై నెట్ న్యూస్: 27 ,ఆగస్టు 2026




వ్యవసాయరంగం మీద సమగ్ర అవగాహనతో సాగునీరు, పంటలు, రైతు ఉద్యమాలు నిర్వహించిన నాయకుడు సారాంపల్లి మల్లారెడ్డి అని సీనియర్ జర్నలిస్ట్ చల్లా విశ్వనాధం అన్నారు.సిపిఎం పెద్దాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో రైతు సంఘం నాయకులు మల్లారెడ్డి, ఐద్వా రాష్ట్ర నాయకులు సుమతి మృతికి నివాళి అర్పించారు.వారి చిత్ర పటాలకు నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా విశ్వనాధం మాట్లాడుతూ నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడే వారు ప్రజల్లో నీలేచే ఉంటారని అన్నారు. రైతు సమస్యలపై నిరంతరం అధ్యాయనం చేసి, అనేక పోరాటాలు రూపాకల్పన చేసారని అన్నారు.ఐద్వా నాయకురాలిగా పనిచేసిన సుమతి రాష్ట్రం లో మహిళల సమస్యలపై పనిచేసారని అన్నారు.

ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కార్యదర్శి క్రాంతి కుమార్, సిరిపురపు శ్రీనివాస్, రొంగల వీరాజు, మహాపాతిన రాంబాబు, దారపురెడ్డి సత్యనారాయణ, కూనిరెడ్డి అప్పన్న, ఎస్ బంగారురాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూలు నూతన కార్యవర్గం ఎన్నిక



ట్రై నెట్ న్యూస్: 27 ,ఆగస్టు 2026

తాళ్ళరేవు మండలంలో ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది

ఈ నూతన మార్గానికి అధ్యక్షుడుగా బొమ్మిడి బాలసుబ్రమణ్యం ప్రధాన కార్యదర్శి దున్న శ్రీకాంత్ మరియు నూతన కార్యవర్గ సభ్యులు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. అధ్యక్షులు బొమ్మిడి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ మండలంలో ప్రైవేట్ స్కూల్ అన్ని విద్యాభివృద్ధికి కృషి చేస్తానని పాఠశాల యాజమాన్యాలకు ఎటువంటి ఇబ్బందులు సమస్యలు రాకుండా కృషి చేస్తానని పిల్లలు విద్య అభివృద్ధిలో ఉత్తర్ణిత శాతాన్ని పెంచుతామని మెరుగైన ఉపాధ్యాయులతో విద్యాబోధన చేస్తానని అన్నారు

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సంక్షేమ: గుత్తుల సాయి

ట్రై నెట్ న్యూస్: 27 ,ఆగస్టు 2026



కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సంక్షేమ సాధ్యమవుతుందని టిడిపి జిల్లా పార్టీ అధ్యక్షుడు గుత్తుల సాయి పేర్కొన్నారు. బుధవారం జిల్లా టిడిపి కార్యవర్గ సమావేశం ముమ్మిడివరం తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక టిడిపి కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు పార్టీ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి ఇద్దరు జోడి సమన్వయంతో సభ్యుల సూచనలు మేరకు పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని గుత్తుల సాయి పేర్కొన్నారు. ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి రెండు అమలు చేస్తూ యువ నాయకులు నారా లోకేష్, పవన్ కళ్యాణ్ణు కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు అమలు చేస్తూ ప్రజలకు అవసరమైన అన్ని పథకాలు అందిస్తున్నామన్నారు .ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు తాడి నరసింహ రావు, దొమ్మేటి రమణ కుమార్, నేదునూరి వీర్రాజు ,దేవు శ్రీను గుబ్బల నాగేశ్వరరావు, మల్లాడి వెంకటరమణ, దేవు వెంకటరాజు, చిర్రా సురేష్, దాట్ల బాబు,ఏళ్ల ఉదయ్, రెడ్డి సుబ్బారావు, పులివెల ప్రకాష్, మట్టపర్తి కృష్ణ, నిమ్మకాయల రాజా, నారాయణమూర్తి, చుట్టుగుళ్ల దుర్గ వతి కిషోర్, గొల్లపల్లి

## ఏలేశ్వరంలో నూతన శ్రీ వరసిద్ధి వినాయకుని ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా భారీ అన్న సమారాధన





ట్రై నెట్ న్యూస్: 27 ,ఆగస్టు 2026

ఏలేశ్వరం పట్టణంలో స్థానిక బాలాజీ చౌక్ సెంటర్ నుండి గవర్నమెంట్ కాలేజీ కి వెళ్లే దారిలో ఉన్న, వరసిద్ధి వినాయకుని గుడి శిథిలావస్థకు చేరుకోవడంతో, శ్రీ వరసిద్ధి వినాయక టెంపుల్ కమిటీ సభ్యులు, గుడిని తీసివేసి, నూతన ఆలయాన్ని భక్తులు మరియు దాతల సహకారంతో నూతనంగా నిర్మించారు. బుధవారం చతుర్దశి సందర్భంగా ప్రఖ్యాతిగాంచిన సిద్ధాంతులతో, వేదమంత్రాల తో యాగము జరిపించి, వరసిద్ధి వినాయకునికి ప్రాణ ప్రతిష్టను జరిపించి, ఆలయ ప్రారంభోత్సవం చేసినారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కమిటీ వారు భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ భారీ అన్న సమారాధన కార్యక్రమం కి చుట్టుపక్కల గ్రామ ప్రాంతాల భక్తులు సైతం, శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి అన్న ప్రసాదాన్ని స్వీకరించి తరించారు. ఈ ఆలయ ప్రారంభోత్సవాన్ని మరియు అన్న సమారాధనను సమర్ధవంతంగా నడిపిన కమిటీ సభ్యులలో గూడవల్లి అర్జున్ రావు, యామన శ్రీనివాస్, కిలాడి శ్రీనివాసరావు, కల్లేపల్లి విగ్నేష్, ఇజనగిరి సాగర్ రావు, గుసిడి శివ, ఆకాశపు బుల్లయ్య గూడవల్లి గోవిందరాజు తదితరులు ఉన్నారు.

## ఏలేశ్వరం లో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



ట్రై నెట్ న్యూస్: 27 ,ఆగస్టు 2026

మహమ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకుని ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబీ వేడుకలను ఏలేశ్వరం లో ఘనంగా జరుపుకున్నారు. నారే తక్బీర్.. అల్లహు అక్బర్ అంటూ మహమ్మద్ ప్రవక్త నామస్మరణతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ముస్లింలు సోదరులు చేపట్టిన సామూహిక ర్యాలీ పట్టణం అంత సాగింది. అక్కడ అక్కడ మత పెద్దలు మహమ్మద్ ప్రవక్త ప్రవచనాలు, వారి మార్గదర్శకాలను వినిపించారు. ఆయన చూపిన సన్మార్గాన్ని ఆచరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు ముస్లిం సోదరులు పిల్లలు పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఒడిస్సాలో ఆంధ్రా రైతులు పండిస్తున్న ధాన్యాన్ని అక్కడి ప్రభుత్వం కొనుగోలు చేసేలా చూడాలని ఎంపీ, ఎమ్మెల్యేలకు వినతి

ట్రై నెట్ న్యూస్: 27 ,ఆగస్టు 2026



ఒడిస్సాలోవరిపండిస్తున్నఅనపర్తినియోజకవర్గానికి సశీబశీధించిన రైతుల ధాన్యాన్ని ఒడిస్సా ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి వివరిస్తూ వారం క్రితం ఆ రైతులు వినతిపత్రం అందచేసి సమస్యనుఅనపర్తిఎమ్మెల్యేనల్లమిల్లిరామకృష్ణారెడ్డిగారిదృష్టికి తీసుకురావడం,తక్షణమే స్పందించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఫోన్ ద్వారా రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి సమస్యను తెలియ చేయడం జరిగింది.ఈరోజు రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరినివాసంవద్దఅనపర్తి నియోజకవర్గానికి సంబంధించిన రైతుల సమస్యను పురందేశ్వరి ఒడిస్సా గవర్నర్ కంభంపాటి హరిబాబు,రాష్ట్ర R&B మినిస్టర్ పృథ్వీరాజ్ హరిచందన్ ని,ఒడిస్సా రాష్ట్ర సివిల్ సప్లయిస్ మినిస్టర్ కృష్ణ చంద్ర పాత్రల దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది.

సమస్యను వివరించి,పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరిన రాజమహేంద్రవరం ఎంపీదగ్గుబాటిపురందేశ్వరి.అనపర్తినియోజకవర్గానికి సంబంధించిన ఒడిస్సా రైతుల సమస్యను తెలుసుకోవడానికి సెప్టెంబర్ 3 వ తారీఖున కలవమనిఒడిస్సాగవర్నర్కంభంపాటిహరిబాబు అప్పాయింట్మెంటు ఇవ్వడం జరిగింది.ఒడిస్సా లో ఉన్న రైతులను ఒడిస్సా రాష్ట్ర R&B మినిస్టర్ పృథ్వీరాజ్ హరిచందన్ ని, ఒడిస్సా రాష్ట్ర సివిల్ సప్లయిస్ మినిస్టర్ కృష్ణ చంద్ర పాత్రను కలిసి సమస్యను తెలియచేయాలని అనపర్తి నియోజకవర్గానికి సంబంధించిన ఒడిస్సా రైతులకు తెలియచేయడం జరిగింది.

ఈ సందర్భంగా రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి పెదపూడి రైతులు యార్లగడ్డ నారాయణరావు, గుణ్ణం పాపయ్య చౌదరి, కాకర శ్రీరాములు, పోలుగుపల్లి అచ్చయ్య చౌదరి, కాకర గోవిందు, మార్ని అన్నారం, మార్ని బలరాం కృతజ్ఞతలు తెలియచేసారు.

## విభిన్న ప్రతిభావంతుల మధ్య ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి జన్మదిన వేడుకలు

**-జన్మదినం సందర్బంగా విభిన్న ప్రతిభావంతుల భవిత పాఠశాలకు రూ.లక్ష విలువైన సామగ్రి**
**-సీతా ఈశ్వరి ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాలకు సామగ్రి అందజేత**

ట్రై నెట్ న్యూస్: 27 ,ఆగస్టు 2026





ఏలేశ్వరం మండల ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ అధికారులు భారీ కేక్ కట్ చేసి బుజ్జికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.బుజ్జి జన్మదినాన్ని పురస్కరించుకుని ఏలేశ్వరంలోని భవిత విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో తన సీతా ఈశ్వరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.లక్ష విలువైన బీరువా,పుస్తకాలు,ఆట వస్తువులు తదితర సామగ్రిని ఆయన చేతుల మీదుగా పాఠశాలకు అందజేశారు.అనంతరం విభిన్న ప్రతిభావంతులు,వారి కుటుంబ సభ్యులకు భోజనాలు ఏర్పాటు చేయగా వారితో కలిసి బుజ్జి సహపంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ బుజ్జి మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా విభిన్న ప్రతిభావంతులతో కలిసి భోజనం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు.సీతా ఈశ్వరి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.లక్ష విలువైన సామాగ్రిని పాఠశాలకు అందించడం ఆనందంగా ఉందన్నారు.విభిన్నప్రతిభావంతుల్లోకొంతమందికి పింఛన్ సమస్య ఉన్న విషయం తన దృష్టికి వచ్చిందని,ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సహకారంతో ఆ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.తనకు ప్రత్యక్షంగా,పరోక్షంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామరాజు వర్మ, ఎంఈఓ అబ్బాయి, వరలక్ష్మి, ఏఓ రాజేష్, హెచ్ఓ ఏవో దివ్యశ్రీ, పట్టణ నాయకులు బొద్దిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, లింగంపర్తి సొసైటీ చైర్మన్ పెంటకోట మోహన్, వైస్ ఎంపీపీలు చిక్కాల రాజలక్ష్మి, లక్ష్మణరావు, సాదే లోవరాజు, నాయకులు యిజనగిరి శివ ప్రసాద్,పసల సూరిబాబు, కొప్పుల బాబ్జి, పసల నాగేశ్వరరావు, రుచి రమేష్, శెట్టి చిన్న, సుంకర సత్యనారాయణ, తోట చక్రధర్, గొల్లపల్లి కృష్ణ, మళ్ల నరేష్, సప్పా అచ్చిబాబు, సీనియర్ అసిస్టెంట్ కిరణ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని బుజ్జికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఏలేశ్వరం-అప్పన్నపాలెం వంతెన నిర్మించాలంటూ ఎండి అధికార్ నిరాహార దీక్ష

**-13 గ్రామాల ప్రజలకు కష్టాలు-పట్టించుకోని పాలకులు..**
**-తక్షణమే వంతెన నిర్మించాలని డిమాండ్**
**-డీపీఆర్‌ల పేరుతో కాలయాపన చేయడం సరికాదు.**
**-వంతెన నిర్మాణం చేపట్టకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిక**

ట్రై నెట్ న్యూస్: 27 ,ఆగస్టు 2026






ఏళ్ల తరబడి ప్రధాన సమస్యగా ఉన్న ఏలేశ్వరం-అప్పన్నపాలెం వంతెనను తక్షణమే నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఏలేశ్వరం మున్సిపాలిటీకి చెందిన అధికార్ న్యూస్ అధినేత ఎండి అధికార్ ఒకరోజు నిరసన నిరాహార దీక్ష చేపట్టారుఈదీక్షకుఅప్పన్నపాలెం,పరిసరగ్రామాలప్రజలు,విద్యార్థులు,యువకులు,మహిళలు,పలువురు పాత్రికేయులు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఎండి అధికార్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా అప్పన్నపాలెం వంతెన నిర్మాణాన్నిపట్టించుకునేనాథుడేలేకుండాపోయారనిఆవేదనవ్యక్తం చేశారు.వంతెన కృంగిపోవడంతో సుమారు13గ్రామాలప్రజలరాకపోకలకుతీవ్రఅంతరాయం ఏర్పడుతోందన్నారు.


ముఖ్యంగా విద్యార్థులు, సంబంధిత గ్రామాల రైతులు,ఆసుపత్రులకువెళ్లేరోగులతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారుగత,ప్రస్తుత ప్రభుత్వాల హయాంలో వంతెన నిర్మాణానికి డీపీఆర్ రూపొందిస్తామని హామీలు ఇస్తూ కాలయాపన చేశారే తప్ప నిర్మాణ పనులు చేపట్టలేదని విమర్శించారు.వంతెన పరిస్థితిని పలువురుజిల్లాకలెక్టర్లు,ప్రజాప్రతినిధులు పరిశీలించడం మినహా సమస్య పరిష్కారానికి శాశ్వత చర్యలు తీసుకోలేదన్నారు.తక్షణమే అప్పన్నపాలెం వంతెన నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సంబంధిత గ్రామాల ప్రజలను సమీకరించి ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జై భీమ్ భారత్ పార్టీరాష్ట్రఉపాధ్యక్షుడు దాడిశెట్టి వీరబాబు,జోసెఫ్ ఆంద్రూస్, రాచర్ల రమేష్,ఏలేశ్వరం పబ్లిక్ స్కూల్ సత్యనారాయణ మాస్టర్ తో పాటు పలు గ్రామాల ప్రజలు,యువత,మహిళలు పాల్గొన్నారు.

## గోకవరం లో 75 లక్షల గంజాయి లిక్విడ్ పట్టివేత.

**-నలుగురు అరెస్ట్..కారు, మోటార్‌సైకిల్ స్వాధీనం**
**-ఒడిశా నుంచి హైదరాబాద్‌కు తరలిస్తుండగా పోలీసుల వలలో..**
**-మరో ముగ్గురి కోసం గాలింపు**

ట్రై నెట్ న్యూస్: 27 ,ఆగస్టు 2026





పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా లిక్విడ్ గంజాయి (హష్ ఆయిల్) పట్టుబడింది. తంటికొండ ఆర్చ్ వద్ద బుధవారం మధ్యాహ్నం నిర్వహించిన వాహనాల తనిఖీల్లో సుమారు రూ.75 లక్షల విలువైన 6 కిలోల లిక్విడ్ గంజాయిని పోలీసులు స్వాధీనంచేసుకున్నారు. నలుగురు నిందితులనుఅరెస్ట్‌చేయడంతోపాటు,

రవాణాకుఉపయోగించిన స్విఫ్ట్ డిజైర్ కారు, గ్లామర్ మోటార్ సైకిల్‌ను స్వాధీనపరచకున్నారు తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ ఆదేశాల మేరకు గోకవరం ఎస్సై వి.ఎన్.వి. పవన్‌కుమార్ తన సిబ్బందితో కలిసి గంజాయి అక్రమ రవాణాపై నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో తంటికొండ ఆర్చ్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న వాహనాలను తనిఖీ చేయగా హష్ ఆయిల్ తరలిస్తున్న నలుగురు వ్యక్తులు పోలీసులకు పట్టుబడ్డారు. ఈ వివరాలను ఉత్తర మండల డీఎస్పీ సి.హెచ్. జీవన బుధవారం వెల్లడించారు. ఒడిశా నుంచి హైదరాబాద్‌కు తరలింపుపోలీసుల విచారణలో నిందితులు ఒడిశా ప్రాంతం నుంచి లిక్విడ్ గంజాయిని కొనుగోలు చేసి హైదరాబాద్ కు తరలించి విక్రయించేందుకు ప్రయత్నించినట్లు వెల్లడైంది. పోలీసులకు అనుమానం రాకుండా ముందుగా మోటార్ సైకిల్ పై ఇద్దరిని పంపించి, పోలీసుల కదలికలను గమనిస్తూ.. వెనుక కారులో హష్ ఆయిల్ ను తరలించేలా పక్కా ప్రణాళిక రూపొందించినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ కేసులో సపుర హంతల్, జాదవ్ యోగేష్, రాహుల్ ముస్తాపురా, అముదాల వినయ్ నల్లోడు అరెస్టయ్యారు. వీరిపైఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరచనున్నట్లుపోలీసులు తెలిపారు.మరో ముగ్గురి కోసం గాలింపు ఈ కేసులో లింగు ఖిల్లా, ప్రశాంత్ ముస్తాపుర, సంబ్రా ఖిల్లా సముర్రా పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వీరిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. గంజాయి సరఫరా వెనుక ఉన్న ఇతర వ్యక్తుల పాత్రపై కూడా దర్యాప్తు కొనసాగుతోందని డీఎస్పీ వెల్లడించారు. నిందితుల పై గతంలో కేసులు, అరెస్టయిన నిందితుల్లో కొందరిపై గతంలోనూ గంజాయి అక్రమ రవాణా, ఇతర నేరాలకు సంబంధించిన కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. A-1 పై రంపచోడవరం, వై.రామవరం పోలీస్‌స్టేషన్లలో ఎన్‌డీపీఎస్ కేసులు ఉండగా, A-2, A-3పై తెలంగాణలోని అశ్వాపురం పోలీస్‌స్టేషన్‌లో ఎన్‌డీపీఎస్ కేసు ఉన్నట్లు వెల్లడించారు. A-4పై గండేపల్లి, బొమ్మూరు, రాజానగరం పోలీస్‌స్టేషన్ల పరిధిలో గతంలో కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు గత ఏడాది నుంచి ఇప్పటివరకు గోకవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాకు సంబంధించి 7 కేసులు నమోదు చేసి సుమారు 20 మంది నిందితులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారి నుంచి సుమారు 600 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. గంజాయి వినియోగిస్తున్నట్లు అనుమానించిన సుమారు 20 మందికి ర్యాపిడ్ టెస్ట్‌ల ద్వారా పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారిని కౌన్సెలింగ్, డీ-అడిక్షన్ కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వారు వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని డీఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి సిహెచ్ జీవన, సర్కిల్ ఇన్స్పెక్టర్ మూర్తి, ఎస్సై పవన్ కుమార్, ఎస్ఐ బి నాగమణి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యాన మిషన్ పథకం.

## జిల్లా ఉద్యాన వన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న

ట్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

గ్రామ గ్రామ న ప్రచార కార్యక్రమాలు మిషన్ వైవిధ్యం – పంట మార్పిడి వరి సాగు వద్దు – సాఫ్ట్వేర్ ఇంజినీర్స్, డాక్టర్స్, ఉద్యోగుల జీతం వలె అధిక ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్, మల్బరీ, కూరగాయలు, అన్ని ఉద్యాన పంటల సాగు ముద్దు. ఆయిల్ పామ్, పండ్ల తోటలు సాగు చేసే రైతుల బ్యాంకు ఖాతాలకు జిల్లా ఖజానా శాఖ నుండి డి బి టి ద్వారా ఆయిల్ పామ్ సాగు పథకం, సమగ్ర ఉద్యాన మిషన్ పథకం కింద తోటల యాజమాన్యానికి ఈ ఆర్థిక సంవత్సరంనకు నిధులు మంజూరు అయి, సదరు రైతుల బ్యాంకు ఖాతా కు జమ అయినవని జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ



శాఖ అధికారి జినుగు మరియన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయిల్ పామ్ పథకానికి 3699 ఎకరాలకు, 981 మంది రైతులకు 1,55,37,585 రూపాయలు మరియు సమగ్ర ఉద్యాన మిషన్ పథకానికీ 185 ఎకరాలకు, 314 మంది రైతులకు =ం.55,64,841 రూపాయలు నేరుగా (మొత్తం కలిపి 2,11,02,426 రూపాయలు , 3884 ఎకరాలు, 1295 మంది రైతులు) రైతులకు నేరుగా వారివారి బ్యాంకు ఖాతాల కు జమచేయడం జరిగిందని అన్నారు. ఎల్ నినో పరిస్థితుల్లో వర్షాభావ పరిస్థితులలో రైతులు స్థిరమైన ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్, మల్బరీ, కూరగాయలు, పండ్లు, పూలు,ఉల్లి, మునగ, ఆకు కూరలు, మొదలైన మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల ను "వరి, మొక్కజొన్న, పత్తి, మిరప" బదులుగా బోర్లు, బావులు కింద సాగు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

## మస్కుల కృష్ణయ్య ఇండియన్ ఆయిల్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంబించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్.

ట్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026



పీఏపల్లి మండల పరిధిలోని అజ్మాపురం గ్రామంలో మస్కుల కృష్ణయ్య గారి ఇండియన్ ఆయిల్ ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ ఈ కార్యక్రమంలో కోనేరు ప్రభు ప్రసాద్,గడ్డంపల్లి నాగరాజు రెడ్డి, స్థానిక సర్పంచ్ గుండాల నాగమణి శ్రీను,మాజి సర్పంచ్ రామకృష్ణ,నాగెష్,కంబాలపల్లి ఆనంద్, మురళి మాజి సర్పంచ్ గాసిరాం నాయక్,అడ్వికేట్ ఉమ మహేశ్వర్ ,హరి నాయక్, రాజు నాయక్,మోతిరాం నాయక్, కిరణ్ నాయక్, నర్సింహ నాయక్, జైపాల్ నాయక్ స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## బైంసాలో ఘనంగా "ఖేలో ఇండియా డైలాగ్ - పీఎం మోదీతో ముఖాముఖి" కార్యక్రమం

ట్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ దేశంలోని క్రీడాకారులు, యువత, విద్యార్థులతో ప్రత్యక్షంగా సంభాషించే "ఖేలో ఇండియా డైలాగ్ – ఖేల్ కీ బాత్ పీఎం మోదీ కే సాత్" కార్యక్రమం భైంసా పట్టణంలోని గోపాల్ రావ్ పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధానమంత్రి మోదీ దేశవ్యాప్తంగా ఉన్న యువ అథ్లెట్లు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. దేశవ్యాప్తంగా సుమారు 1,500కు పైగా విద్యాసంస్థల్లో ఈ కార్యక్రమం జరగగా, లక్షలాది మంది యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో క్రీడలకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. యువత చదువుతో పాటు క్రీడల్లో చురుగ్గా పాల్గొని శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. "జో ఖేలేగా, వో ఖిలేగా" – ఆడేవాడే ఆనందంగా వికసిస్తాడు అనే సందేశం యువతలో స్ఫూర్తిని నింపింది.

నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్య , ఇంచార్జి ప్రిన్సిపాల్ డా. కె. రఘునాథ్ , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. జే. ఓంప్రకాష్, డా. మహేదా, ఫిజికల్ డైరెక్టర్ డా. సంతోష్, కంప్యూటర్ లెక్చరర్ దివ్య సమన్వయంతో కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. భీమారావు, డా. పవన్ కుమార్, డా. రవి కుమార్, ఆరే. రాజు, శ్రవణ్య, డా. కల్పన, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పెద్ద



సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రశాంత పూరి తండా-2లో భూ సర్వే నిర్వహణ.



ట్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

చింతపల్లి మండలం, ప్రశాంత పూరి తండా గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రశాంత పూరి తండా–2లో ప్రజావాణి దరఖాస్తు మేరకు గురువారం, తేదీ 27–08–2026 న చింతపల్లి సర్వేయర్ శ్రీ హరీష్ గారు మరియు కుర్మేడు గ్రామ జీపీఓ శ్రీ రమేష్ రెడ్డి గారు సర్వే నంబర్లు 128, 129లకు సంబంధించిన భూమిని సర్వే నిర్వహించారు.

ఈ సర్వే కార్యక్రమం ప్రశాంత పూరి తండా–2కు చెందిన పెద్దల సమక్షంలో పారదర్శకంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఇస్లావత్ రంజా, ఇస్లావత్ చక్రు, ఇస్లావత్ రాజు, ఇస్లావత్ శ్రీను, ఇస్లావత్ రాంకోటి, ఇస్లావత్ పరమేష్ (మాజీ ఉప సర్పంచ్), ఇస్లావత్ రవి, ఇస్లావత్ నరేష్, ఇస్లావత్ చంద్ర, ఇస్లావత్ విజయ్, ఇస్లావత్ సంతోష్, ముడావత్ వాలు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో పద్మనాయక వేలుమా ఏసి కన్వెన్షన్ను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



ట్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

జగిత్యాల జిల్లా కేంద్రంలో పద్మనాయక వెలమ ఏసి కన్వెన్షన్ ను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా



సంజయ్ కుమార్ , వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగ రావు ,కోరుట్ల ఎమ్మెల్యే డా కల్వకుంట్ల సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆయిల్నేని సాగర్ రావు,ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రావు,కార్యవర్గ సభ్యులు, మాజీ అధ్యక్షులు రాజేశ్వర్ రావు ,పురుషోత్తం రావు, మాదాడి సుధాకర్ రావు, ముప్పాళ్ళ రాంచందర్ రావు ,యాచమనేని వెంకటేశ్వర రావు, వెలమ సంఘం సభ్యులు,నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి.

ట్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026



చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన చాట నర్సింహా – మల్లమ్మ గార్ల కుమారుడు మహేష్ యాదవ్ భార్గవి గార్ల వివాహ వేడుకలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నక్కనమోని పరమేష్,దేంది వెంకట్ రెడ్డి,నక్కనమోని శ్రీను,ఆలంపల్లి వెంకటయ్య,జక్కుల రాములు,కుంభం యాదయ్య, నక్కన మోని సతారి,చాట యాదగిరి,నక్కనమోని నాగరాజు ,చాట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉండి డిప్యూటీ తహసిల్దార్ కు రేషన్ డీలర్లు వినతి..

ట్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

ఉండి రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో ఉండి డిప్యూటీ తహసిల్దార్ కునప రాజు సూర్యనారాయణ రాజుకు వినతి పత్రం అందించారు. ఎల్.ఎన్ పాయింట్ నుండి డీలర్ కు వచ్చిన బియ్యం బస్తాలపై ఉన్న క్యూఆర్ కోడ్ ను రెండు పర్యాయాలు స్కానింగ్ చేయాలనే నూతన నిబంధనతో రేషన్ డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనిని సడలించాలని కోరుతూ ఉండి మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీలర్లు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వ ఆదేశాల మేరకు రేషన్ పంపిణీ చేస్తున్నామని, కిలో బియ్యానికి కేవలం 1 రూపాయి మాత్రమే కమీషన్ ఇస్తున్నారని, దీనివల్ల షాపు అద్దె, కరెంటు, హమాలీ, రవాణా ఖర్చులు పోను నెలకు రూ.5 వేల నుండి రూ.6 వేలు కూడా మిగలడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన నిబంధన ప్రకారం మొదటిసారి బియ్యం బస్తాలు దిగుమతి అయ్యే సమయంలో, రెండోసారి కార్డుదారులకు పంపిణీ చేసే సమయంలో ఇ-పాస్ యంత్రంలో రెండుసార్లు స్కానింగ్ చేయాల్సి వస్తోందని, ప్రతిసారి బస్తాలను కాటా పైకి ఎత్తి దించడం వల్ల శారీరకంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ముఖ్యంగా మహిళా డీలర్లు బస్తాలు ఎత్తలేకపోతున్నారని తెలిపారు. అలాగే రైస్ మిల్లుల నుండి వచ్చే బస్తాల మధ్యలో క్యూఆర్ కోడ్ కాగితం కనిపించకుండా పోతుందని, ట్రక్ షీట్ జనరేట్ అయిన 24 నుండి 48 గంటల తర్వాతనే ఇ-పాస్ యంత్రంలోకి



వస్తుండటంతోసకాలంలోస్కానింగ్ చేయలేకపోతున్నామని పేర్కొన్నారు. కావున ప్రభుత్వం పునరాలోచన చేసి ఒక్కసారి స్కానింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## పెద్దమ్మ తల్లి పండుగ మహోత్సవంలో పాల్గొన్న కేతావత్ భీల్యా నాయక్.



ట్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

దేవరకొండ మండల పరిధిలోని గొట్టిముక్కల గ్రామంలో గల పెద్దమ్మ తల్లి పండుగ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్. ఈ సందర్భంగా యాదవ్ సంఘం నాయకులు కేతావత్ బీల్యా నాయక్ గారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పున్యమూర్తి లింగం యాదవ్, ఎసమోని గణేష్,దీప రవికిషోర్ రెడ్డి,గోద ముత్యాలు గౌడ్,రామ కృష్ణ చారి,విజయ్, వీరయ్య,హరి నాయక్, కిరణ్ నాయక్, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపి ఆద్వర్యంలో రక్షాబంధన్..





ట్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

ఆఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ( ఏబీవీపీ) తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా ఈరోజు తొర్రూరు పట్టణంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యా సంస్థల్లో విద్యార్థులకు రాఖీలు అందించి నువ్వు నాకు రక్షా –నేను నీకు రక్షా –మనమంతా దేశానికి , ధర్మానికి రక్షా అనే మంత్రాన్ని జపిస్తూ రాఖీలు కట్టించడం జరిగింది. ఈసందర్భంగా ఏబీవీపి తొర్రూరు మండల కన్వీనర్ చిలుక మనోజ్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి లో రక్షాబంధన్ కు పవిత్ర మైన స్థానం ఉంది అని తెలిపారు. వేద కాలం నుంచి రక్షా భందన్ పర్వదినం సందర్భంగా సోదరులకు సోదరీమణులు రాఖీలు కట్టి రక్షణ కోరడం ఆనవాయితీగా వస్తోంది అని తెలిపారు. విదేశీ విష సంస్కృతి కి అలవాటు పడి నేడు కొంతమంది స్వదేశీ సంస్కృతి సాంప్రదాయాలను మరిచిపోయి విచ్చలవిడి జీవితాల్ని గడుపుతూ తమ జీవితాలను బలి చేసుకుంటున్నారు అని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమం లో హర్ష, రాంచరణ్, మణి,బంతి,మానస,స్వప్న, శిరీష, మేఘన తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సారు నా భూమి సమస్య ను పరిష్కరించండి

**-21వ రోజుకు చేరిన వృద్ధురాలు అయిల్ బొజ్జమ్మ దీక్ష**
**-అక్రమ పట్టా రద్దు చేసి.. భూమిని తిరిగి ఇవ్వాలని డిమాండ్**

ట్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన వృద్ధురాలు ఆయిల్ బొజ్జమ్మ తన భూమి కోసం చేపట్టిన దీక్ష 21వ రోజుకు చేరుకుంది. బొజ్జమ్మకు మద్దతుగా గ్రామస్తులు ,యువకులు,పెద్దలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. భూమి మాదే న్యాయం చేయాలి. తన వారసుల భవిష్యత్తు కోసం ఎలాంటి స్వార్థం లేకుండా శేఖర్ గౌడ్,రవి గౌడ్లకు సాగు నిమిత్తం భూమిని అప్పగించామని బొజ్జమ్మ తెలిపారు. అయితే కొందరు వ్యక్తులు అక్రమ మార్గాల్లో భూమిని తమ పేరిట పట్టా చేయించుకున్నారని ఆరోపించారు. ప్రస్తుతం భూమి అసలు బాధితుల పేరిట లేకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని



భూమిని తిరిగి ఇప్పించాలని,బాధితుల పేరిట పట్టా నమోదు చేయాలని కోరారు. అక్రమ పట్టా రద్దు చేయాలి 21వ రోజు దీక్షకు మద్దతుగా యువజన సంఘల నాయకులు, గ్రామస్తులు,యువకులు గురువారం బుజ్జమ్మకు మద్దతు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ అక్రమంగా పట్టా చేసిన భూమిని వెంటనే రద్దు చేసి బాధితుల పేరిట నమోదు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఉన్నతాధికారులు విచారణ చేయాలి భూ వ్యవహారంపై రెవెన్యూ,పోలీస్ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని కోరారు. న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు అంటూ గ్రామస్తులు ముక్తకంఠంతో నినదించారు. ఈ కార్యక్రమంలో తిరుమణి రాఘవేందర్ గౌడ్,యుగేందర్ గౌడ్,బొమ్మ శంకరయ్య,యుగంధర్,సాయి,కృష్ణయ్య గౌడ్,తిరుపతి,శేఖర్,లచ్చయ్య గౌడ్,ఆయిల్ వెంకటేష్ గౌడ్,సుధాకర్,శ్రీను,వెంకటయ్య,గోపాల్,యాదగిరి,నరసింహ,శ్రీను,రవి,కొత్తపేట చెన్నయ్య,మహేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## మర్రి చెట్టుకు మర్రి కళ్ళు

ట్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026



బయ్యారం (ఆగస్టు 27)మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ని చిన్నాల కుంట చెరువు వద్ద మర్రి చెట్టు వేరు నుండి కళ్ళు రావడం చూసి గీత కార్మికుడు నాలుగైదు రోజుల నుండి దానిని పరిశీలించగా ప్రధాన వేరు నుండి మర్రి కళ్ళు రావడానికి చూసి ఆశ్చర్యానికి లోనై వేరుకు గీత కత్తితో గీతలు పెట్టి కల్లు లొట్టిని కట్టారు. లొట్టిలో కళ్ళు పడటం చూసి పలువురు మర్రి కల్లు తాగేందుకు క్యూలు కడుతున్నారు. ఈ వార్త సోషల్ మీడియాలో బాగా వైరల్ కావడంతో పలువురు ఆ చెట్టును చూడటానికి వెళుతున్నారు. దీనిపై గీత కార్మికుడు ఆకుల శ్రీను తెలిపిన వివరాల ప్రకారం మర్రిచెట్టు పక్కనే గండు పెద్ద వెంకన్న వ్యవసాయ బావి పాడుబడి పూడిక తో ఉండడంతో ఏలిననో ప్రభావంతోతన వారి సాగు పొలానికి నీరు సరిపోక పోవడంతో తన బావిని ప్రోక్లిన్ సహాయంతో పూడిక పనులు చేశారు . పూడిక తీస్తున్న సందర్భంలో పక్కనే ఉన్న మర్రి పెద్ద వేరు తెగి పోవడం వల్ల, వేరు నుంచి మూడు నాలుగు రోజులుగా మర్రి కల్లు జాలు వారడం చూశానని తెలిపాడు. మర్రికల్లును తీసి విక్రయిస్తున్నట్లు గీత కార్మికుడు తెలిపాడు.

## ప్రాథమిక పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు

ట్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

మండల పరిధిలోని చేర్యూర్ స్థానిక ప్రాథమిక పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలను గురువారం విద్యార్థులు ఉపాధ్యాయులు వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమనికి గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసలు ముఖ్య అతిధిగా హాజరయ్యారు, పాఠశాల విద్యార్థులను తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి స్వీటు తినిపించారు, ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాసలు మాట్లాడుతు తోబుట్టువుల అనురాగానికి,సోదరభావానికి రక్షాబంధన్ పత్రిక అని తెలిపారు,సంప్రదాయాలు మరియు ఒకరికొకరు తోడుగా ఉండాలని భావనను పెంపొందించడానికి ఇలాంటి వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండలు,కేశమోని జంగయ్య,అల్లే సందీపు, ఉపాధ్యాయురాలు గీత మరియు విద్యార్థులు పాల్గొన్నారు



## గ్రామసభ సమావేశం మెట్టుగూడ వార్డ్ ఆఫీ మీటింగ్ జరగడం జరిగింది కాంగ్రెస్ లీడర్ రాజేందర్ యాదవ్ మరియు అన్ని పార్టీల బి ఎల్ ఏ లో కార్యక్రమంలో పాల్గొన్నారు.





త్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

ఈ రోజు సికింద్రాబాద్ నియోజకవర్గం మెట్టుగూడ డివిజన్ లో గ్రామ సభ సమావేశం మెట్టుగూడ వార్డ్ ఆఫీస్ లో జరిగింది.ఈ సమావేశం లో సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్ పాల్గొన్నారు.గ్రామ సభ సమావేశం లో మెట్టుగూడ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ జ్యోతి మేడం సికింద్రాబాద్ ఏరియా ఎం ఆర్ ఓ పందు నాయక్, వారి తో కలిసి ఎల్ ఓ / బి ఎల్ ఏ సమావేశం జరిగింది గ్రామ సభ లో ఓటర్లు కు సంబంధచి పాలు సూచనలు చేయడం జరిగింది.

కొత్త ఓటరికి ఫార్మ్ 6, షిఫ్ట్, అడ్రస్ చంజ్, సంబంధచి ఫార్మ్ 8 ఫార్మ్స్ ఓటర్లుకి ఇవ్వాలని సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అన్ని పార్టీల BLA /నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ రాజేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో మెట్టుగూడలో న్యూ ఓటర్ల ఫామ్ 6 డిస్ట్రిబ్యూషన్

త్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026



ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్ ఈరోజు రెండో ఫేస్ కార్యక్రమం లో భాగంగా మెట్టుగూడ కాంగ్రెస్ పార్టీ హెల్ప్ డిస్క్ ఎరుపాటు చేసి ఓటర్లు కి ఫార్మ్ 6 పంపిన చేసారు ఈ కార్యక్రమం లో డివిజన్ ప్రెసిడెంట్ బెన్న కాంగ్రెస్ నాయకులు ,ప్రీథ్వీ రాజ్, గడ్డం మహి మరియు మహిళా నాయకురాలు రూత్ క్లారి, కస్తూరి, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## చెస్ టోర్నమెంట్‌లో గురుకుల విద్యార్థినుల ప్రతిభ.




త్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో ఈ నెల 23న నిర్వహించిన 'కల్లెడ చెస్ టోర్నమెంట్' లో మహబూబాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు విశేష ప్రతిభను కనబరచి పలు బహుమతులు సాధించారని ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరిలి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

విజేతలుగా నిలిచిన విద్యార్థులలో రెండవ స్థానంలో (ఓవరాల్) దిలీషా 8 వేల రూపాయల నగదు బహుమతి, నాలుగవ స్థానంలో శ్రీ లాస్య 2 వేల రూపాయల నగదు బహుమతి, ఐదవ స్థానంలో దక్షణిక 2 వేల రూపాయల నగదు బహుమతి నిలిచారు.

విజేతలుగా నిలిచిన విద్యార్థినులను, వారికి శిక్షణ అందించిన చెస్ కోచ్ జి. జ్యోత్స్నను జోనల్ ఆఫీసర్లు పి. అప్పారావు,అపర్ణ, వైస్ ప్రిన్సిపాల్ విజయ కుమారి, ఉపాధ్యాయులు వాణి ప్రియాంక, పిఇటి శ్రీదేవి మరియు పాఠశాల సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు

## ఆల్‌ఫోర్స్‌లో సందడిగా రాఖీ వేడుకలు

త్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని ఆల్‌ఫోర్స్ పాఠశాలలో రాఖీ పౌర్ణమి వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు

.పాఠశాల ఆవరణలోసంప్రదాయబద్ధంగా రాఖీలు కట్టుకుంటూ విద్యార్థులు సందడి చేశారు.

ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని, హారతులు ఇచ్చుకున్నారు. అనంతరం మిఠాయిలు పంచుకొని రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అన్నాచెల్లెళ్లు,అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానుబంధాన్ని ప్రతిబింబించేలా విద్యార్థులు ఆటపాటలతో అలరించారు.

సోదరసోదరీమణుల మధ్య ప్రేమ,ఆప్యాయత, అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ విశిష్టతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.విద్యార్థుల ఆటపాటలు,సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. వేడుకలు విద్యార్థుల్లో



ఆనందాన్ని నింపాయి.

## రోడ్డుకు మరమ్మతులు కరువు అధికారులు పట్టించుకోవాలని ప్రజల డిమాండ్



త్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

పట్టణంలో అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఓ సిమెంట్ రోడ్డు దర్శనమిస్తోంది. స్థానిక 18 వ బ్లాక్ లోని గీతాంజలి స్కూల్ రోడ్డు లో మంచినీటి పైపులైన్ కోసం రోడ్డుకు అడ్డంగా తవ్వకం చేపట్టిన కాంట్రాక్టర్లు, పైపులు వేసిన తర్వాత తవ్విన గుంతను అలాగే వదిలేయడంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన సిమెంట్ రోడ్డును ఇష్టారాజ్యంగా తవ్వేసి, పనులు పూర్తయ్యాక యధావిధిగా పూడ్చకుండా నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారు. దీంతో రోడ్డు మధ్యలో పెద్ద గొయ్యి ఏర్పడి, అది ప్రమాదాలకు నిలయంగా మారింది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ గుంత కనిపించక ద్విచక్ర వాహనదారులు బోల్తా పడుతున్న ఘటనలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఆటోలు, కార్లు కూడా ఈ గుంత దాటాలంటే ఇబ్బంది పడుతున్నాయి.సాధారణంగా ఏదైనా అభివృద్ధి పనుల కోసం రోడ్డు తవ్వితే, పనులు పూర్తయిన వెంటనే తిరిగి రోడ్డును యధాతథంగా వేయాల్సిన బాధ్యత సంబంధిత శాఖదే. కానీ ఇక్కడ అలా జరగడం లేదు. పనులు అయిపోయాయి కదా అని చేతులు దులుపుకుంటున్నారు. దీనివల్ల ప్రభుత్వ సొమ్ము వృధా కావడంతో పాటు ప్రజలకు అసౌకర్యం కలుగుతోంది.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు స్పందించి, తవ్వి వదిలేసిన సిమెంట్ రోడ్డును వెంటనే మరమ్మతు చేసి, వాహనాల రాకపోకలకు అనుకూలంగా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్ర రెవిన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

త్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

రాష్ట్రంలోని భూభారతి, 22-ఏ, సమగ్ర రీసర్వే చేసేందుకు నిర్దేశించిన అంశాల పై గురువారం రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ వీసీ కి జిల్లా కలెక్టరెట్ లోని వీసీ హాల్ నుండి కలెక్టర్ స్నేహ శబరిష్ హాజరయ్యారు

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడిన రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ భూభారతి డాటా ఆధారంగా ఎక్కడైనా 22 ఎ ఎక్స్ టెంట్ లో తేడాలు వస్తే వాటిని భూభారతి పోర్టల్ లోనే పరిష్కరించాలని సూచించారు.

వ్యవసాయ, వ్యవసాయేతర భూముల్లో 22ఖ కింద నమోదు అయినట్లు ఉంటే వాటిని గుర్తించి నిర్ణీత



ప్రొఫార్మాలో తాసిల్దార్ ల నుంచి సేకరించి నివేదిక సమర్పించాలని కలెక్టర్లను సూచించారు.

ఇందుకోసం స్టాండర్డ్ ఆపరేషన్ సిస్టం అమలు చేయాలని తెలియజేశారు.

ఎస్ ఆర్ ఓ లో వచ్చిన ఫిర్యాదులను ఏరోజుకారోజు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.



అదేవిధంగా ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంచుకొని ఆ గ్రామంలో సమగ్రంగా భూ రీసర్వే నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని వాటి సత్ఫలితాలు ఆధారంగా అన్ని గ్రామాల్లో రీ-సర్వే చేయాల్సి ఉంటుందని తెలియజేశారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి పాఠశాలలో ఘనంగా బోనాలు మరియు రాఖీ పండుగ వేడుకలు

త్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

తెలంగాణ రాష్ట్ర ప్రసిద్ధ పండుగ అయిన బోనాల పండుగ మరియు రక్షా బంధన్ వేడుకలు ఈరోజు ఘనంగా మరియు విజయవంతంగా జరిగాయి.

విద్యార్థులు ఎంతో భక్తి శ్రద్ధలతో, ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు వివిధ రకాల బోనాలను తయారు చేసి, పెరుగుతో అమ్మవారికి ప్రార్థనలు చేసి, సాంస్కృతిక కార్యక్రమాలతో ఎంతో ఆనందంగా గడిపారు. విద్యార్థులందరూ సాంప్రదాయ దుస్తులలో వచ్చి పండుగ వాతావరణాన్ని భక్తిమయం చేశారు.

శుక్రవారం రోజు రాఖీ పండుగ సందర్భంగా గురువారం ముందస్తు వేడుకలు నిర్వహించారు.



చిన్నారులు సోదరులకు రాఖీలు కట్టగా, సోదరులు తమ సోదరీమణులను రక్షిస్తామని మాట ఇచ్చి, ఆశీస్సులు అందించారు. అన్నా చెల్లెళ్ల అనుబంధాన్ని ఎంతో ఘనంగా చాటుకున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ కోన కంచి రామకృష్ణ మరియు మమత మేడమ్ హాజరయ్యారు. వారు విద్యార్థులను ఆశీర్వదిస్తూ ఆయురారోగ్యాలు, సకల సంపదలు కలగాలని ఆకాంక్షించారు. అలాగే మన సంస్కృతి, సాంప్రదాయాలు, పండుగల ప్రాముఖ్యత గురించి చక్కటి సందేశాన్ని అందించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నరసింహారావు,వైస్‌ప్రిన్సిపాల్ ప్రియాంక,ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులచే డాక్టర్ షేక్ మహబూబ్ వలి కి ఘన సన్మానం

త్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

ఒంగోలు నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఏర్పడిన జిల్లా కాంగ్రెస్ నాయకుల ముఖ్య సమావేశం జరిగింది.ఈ సమావేశంలో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు వినయ్ నాయుడు, కాంగ్రెస్ పార్టీ స్పోర్ట్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు జి.వి. కమలాకర్ రావు , కే.కే.సి రాష్ట్ర అధ్యక్షులు కైపు వెంకట కృష్ణారెడ్డి మరియు ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా కలిసి డాక్టర్ షేక్ మహబూబ్ వలి ని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్తూ, పార్టీ బలోపేతానికి విశేష సేవలు అందిస్తూ, సుమారు 200 కుటుంబాలను కాంగ్రెస్ పార్టీలో చేర్పించినందుకు గాను వారి సేవలను గుర్తించి ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఒంగోలు సిటీ ప్రెసిడెంట్ ఆదినారాయణ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, గోరంట్ల కోటేశ్వరరావు, జిల్లా జనరల్ , ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మన్నం ప్రసన్నరాజు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు సుబ్బారావు, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ రఫీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీలు షేక్ సుభాని, మధు, జిల్లా సెక్రెటరీలు శ్యామలమ్మ, వివిధ



మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ డ్రాఫ్ట్ రోల్ పై గ్రామ సభ నిర్వహణ

త్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకుస్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ డ్రాఫ్ట్ రోల్ పై తొర్రూర్ మండలంలోని గ్రామాలలో గ్రామసభల నిర్వహణ కార్యక్రమములో భాగంగా నాంచారి మడూరు, చింతల పెల్లి గ్రామాలలో తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోత్కూర్ రవీంద్ర చారి, గ్రామ సర్పంచ్ బంగారి రమేష్, మండల ముఖ్య నాయకులతో పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో నోటీసులు వచ్చిన వారందరూ ఈసీ సూచించిన 12 డాక్యుమెంట్లలో ఒకటి జత చేసి ఏ ఈ ఆర్ ఓ కు సమర్పించే విధంగా బిఎల్‌ఎలు కృషి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేసుకోవాలని అన్నారు. అభ్యంతరాలను ఫామ్



6,7,8 లలో నమోదు చేసుకోగలరు. నూతన ఓటర్లకు ఫారం 6, దీనికి 1.10.2026 నాటికి 18 సంవత్సరాలు నిండాలి ఏమైనా సందేహాలు ఉంటే గ్రామ పరిపాలన అధికారులను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు జక్కుల రామ్ రెడ్డి, చింతల పెల్లి ఉపసర్పంచ్ వడ్లకొండ యాకయ్య, ఎడ్ల వెంకటరెడ్డి, మంద నరేందర్ రెడ్డి ఎనగందుల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ మల్లారెడ్డి బి ఎల్ ఏ లు ,చింతల పెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు అశోక్, ఇమ్మడి శ్రీనివాస్, వడ్లకొండ ఉపేందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్కాచెల్లెళ్ల అనురాగానికి ప్రతీక" రక్షాబంధన్ నేడు రాఖీ పౌర్ణమి




త్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

భారతీయ సంస్కృతిలో పండుగలకు ప్రత్యేక స్థానం ఉందని అందులో ప్రేమానురాగాలకు, కుటుంబ బంధాలకు అద్దం పట్టే పండుగ 'రాఖీ పూర్ణిమ' 'రక్షాబంధన్' అని రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ తెలిపారు. శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి నాడు జరుపుకునే ఈ వేడుక కేవలం ఒక నూలు దారాన్ని కట్టే ఆచారం మాత్రమే కాదు; అది జన్మజన్మల అనుబంధానికి, అపారమైన నమ్మకానికి సజీవ సాక్ష్యమని ఆయన పేర్కొన్నారు

పండుగ నేపథ్యం ప్రాశస్త్యం వివరించారు.

రక్షాబంధన్ అనే పదంలోనే దాని అంతరార్థం



ఉందని 'రక్ష' అంటే కాపాడటం, 'బంధన్' అంటే కట్టడం. చెల్లెలు లేదా అక్క తన సోదరుడి చేతికి రాఖీ కట్టి, ఆయన ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించడమే పండుగ పరమార్థం మని అన్నారు. ప్రతిఫలంగా సోదరుడు తన తోబుట్టువుకు జీవితాంతం రక్షణగా ఉంటానని, ఆమె కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తానని మాట ఇస్తాడు.

ఈ పండుగ వెనుక అనేక పురాణ గాథలు ఉన్నాయని తెలిపారు.శ్రీకృష్ణుడి వేలికి గాయమైనప్పుడు ద్రౌపది తన చీర కొంగును చింపి కట్టిందని, దానికి ప్రతిఫలంగా శ్రీకృష్ణుడు ద్రౌపదికి ఆపత్సమయంలో అక్షయ వస్త్రాలు ప్రసాదించి రక్షించాడని పురాణాలు చెబుతాయి. అలాగే ఇంద్రుడికి శచీదేవి, యముడికి యమునా దేవి రక్షణగా దారం కట్టిన ఉదంతాలు ఈ పండుగ మహత్యాన్ని తెలియజేస్తాయి. చరిత్రలో కూడా గ్రీకు వీరుడు అలెగ్జాండర్ ను కాపాడాలని రుక్సానా పురుషోత్తమ రాజుకు రాఖీ పంపి రక్షణ కోరిన సంఘటన రక్షాబంధన్ విశిష్టతకు అద్దం పడుతుందని చెరుకు మహేశ్వర శర్మ వివరించారు

నేటి యంత్ర నాగరికతలో, పని ఒత్తిళ్లలో దూరమైన కుటుంబాలను ఒకచోటకు చేర్చడంలో రాఖీ పూర్ణిమ కీలక పాత్ర పోషిస్తోంది. సొంత తోబుట్టువులే కాకుండా, రక్తసంబంధం లేకపోయినా సోదరభావాన్ని పంచుకునే ప్రతి ఒక్కరికీ రాఖీ కట్టే సంప్రదాయం మన సమాజంలో ఉంది. సరిహద్దుల్లో దేశాన్ని కాపాడే సైనికులకు మహిళలు రాఖీలు పంపడం ఈ పండుగ విశాల దృక్పథానికి నిదర్శనంగా నిలుస్తోందని తెలిపారు.

స్త్రీలకు గౌరవం ఇవ్వడం, వారి భద్రతకు బాధ్యత వహించడం ఈ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం. తోబుట్టువుల మధ్య ఆప్యాయతలను పునరుద్ధరించే ఈ రాఖీ పౌర్ణమి వేడుకను కేవలం ఆచారంగానే కాక, సమాజంలో మహిళల రక్షణకు ప్రతిఒక్కరూ పునరంకితం అయ్యే శుభదినంగా జరుపుకుందామని చెరుకు మహేశ్వర శర్మ ఆకాంక్షించారు.

## బీసీ 33% రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి



ట్రై నెట్ న్యూస్: 27 ,ఆగస్టు 2026

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 33% రిజర్వేషన్ అమలుపరచినందుకు నరసరావుపేట బీసీ శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానం చేయడం జరిగింది . ఈ సందర్భంగా పలు బీసీ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది . బీసీ సమస్యలను శాసనసభలో మంత్రి మండలి దృష్టికి తీసుకెళ్లవలసిందిగా శాసనసభ్యుల వారికే తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగుల శ్రీనివాస్ గారు ఎర్రగొండపాలెం నియోజకవర్గ జనరల్ సెక్రటరీ డాక్టర్ బట్టపోతుల వెంకటేశ్వర్లు జిల్లా ఉపాధ్యక్షులు యడవల్లి రామయ్య అధికార ప్రతినిధి శిఖరం సుబ్బారావు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది . జై బీసీ జై జై బీసీ బీసీల ఐక్యత వర్ధిల్లాలి

## ఏ పి జె పి ఎస్ యూనియన్ జోన్ 6 కన్వీనర్ గా షేక్ గౌస్ ఏకగ్రీవ ఎన్నిక






ట్రై నెట్ న్యూస్: 27 ,ఆగస్టు 2026

ఏపీ జె పి ఎస్ యూనియన్ తరుపున జోన్ 6 కన్వీనర్ గా ఎంపిక చేసిన రాష్ట్ర కమిటీ కి మరియు మీడియాసహోదరులందరికీ మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.నా పరిధిలో యూనియన్ కోసం కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను థాంక్స్ టూ ఆల్

## వివాహ మహోత్సవం లో ఎమ్మెల్యే శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్



ట్రై నెట్ న్యూస్: 27 ,ఆగస్టు 2026

త్రిపురాంతకం మండలం ఎండూరివారిపాలెం గ్రామంలో దాసరి వారి వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ గారు మరియు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

## రేషన్ డీలర్ల నిరసన

ట్రై నెట్ న్యూస్: 27 ,ఆగస్టు 2026

పాములపాడు మండలంలోని, ప్రభుత్వ రేషన్ షాపుల డీలర్ల సంఘం అధ్యక్షుడు జి.నాగభూషణరావు, కార్యదర్శి ఎం.వి.సుధాకర్, ట్రెజరర్ ఎస్.టి. హుస్సేన్ సాహెబ్ ల ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కరించాలని అందరితో కలిసి తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు తహసీల్దార్ జీ.సుభద్రమ్మకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు జి.నాగభూషణం రావు, కార్యదర్శి ఎం.వి.సుధాకర్, ట్రెజరర్ ఎస్.టి.హుస్సేన్ సాహెబ్, తదితర నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం ఇస్తున్న కమిషన్‌ను రూపాయి నుంచి మూడు రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతి రెండు కార్డులకు ఒకేసారి 50 కిలోల బియ్యం కేటాయించే విధానాన్ని మార్చాలని, బియ్యం బస్తాలను కాటపై పెట్టే విధానాన్ని తొలగించాలని కోరారు. అలాగే ఎంఎల్ఎస్ పాయింట్ల వద్దే బియ్యం బస్తాలను తూకం వేసి,



క్లియర్ కోడ్ స్కానింగ్ అనంతరం రేషన్ దుకాణాలకు పంపించాలని విజ్ఞప్తి చేశారు.రేషన్ షాపుల్లో స్కానింగ్ నిర్వహించేందుకు ప్రభుత్వం స్మార్ట్ మొబైల్ ఫోన్లు అందించాలని కోరుతూ తహసీల్దార్–జి.సుభద్రమ్మ కు డీలర్ల సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ ల సంఘం సభ్యులుకె.హైమావతి, బి.చంద్రకళ, ఎం.శేఖర్, ఎం.సునీల్, పి.గోపాలరెడ్డి, ఈ.మాణిక్యారావు, ఎస్.సంజన్న, ఎస్.తిరుపాలు, టి.శేషపని శర్మ, బి.సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డబ్ల్యూ జే ఐ ఆధ్వర్యంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు.



ట్రై నెట్ న్యూస్: 27 ,ఆగస్టు 2026

మహబూబాబాద్ (ఆగస్టు 27)పట్టణ కేంద్రంలోని నెహ్రూ సెంటర్లో వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూ జే ఐ) ఆధ్వర్యంలో రాఖీ పండుగ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ రూరల్ సీఐ అంజలి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రూరల్ సీఐ అంజలి జర్నలిస్టులందరికీ తన చేతుల మీదుగా రాఖీలు కట్టి,పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.సిఐ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం, ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చేందుకు నిరంతరం శ్రమించే జర్నలిస్టు సోదరులకు రక్షణగా ఈ రక్షాబంధన్ వేడుకను నిర్వహించడం సంతోషకరమని ఆమె అన్నారు.అనంతరం డబ్ల్యు జే ఐ ప్రతినిధులు మాట్లాడుతూ



ప్రతి ఏటా సోదరభావానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను జర్నలిస్టులందరి సమక్షంలో, సీఐ చేతుల మీదుగా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో (డబ్ల్యూ జే ఐ) వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు హనుమాండ్ల రామకృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి అంబాల కుమార్,జిల్లా కోశాధికారి రాసగొల్ల సత్యనారాయణ,జిల్లా కో కన్వీనర్లు పల్లె శ్రీనివాస్ గౌడ్, దొంత పురుషోత్తం, తక్కలపల్లి శ్రీనివాస్,ఇరుకుల్ల శివరామకృష్ణ,కొండి సాయి కిరణ్,హెచ్ ప్రవీణ్,అంగోత్ లక్ష్మణ్,ఆలకుంట్ల శ్రీనివాస్,ఈనాడు విలేఖరి రామనర్సయ్య,ఎస్ఐలు అరుణ్ కుమార్, సూరయ్య,వర్కింగ్ జర్నలిస్టులు,పాత్రికేయులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## డిండి: మండల కేంద్రంలో ఘనంగా పోచమ్మ ఊరు బోనాలు

ట్రై నెట్ న్యూస్: 27 ,ఆగస్టు 2026

డిండి గ్రామ దేవత పోచమ్మ ఊర బోనాలు గ్రామస్థులు బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఉదయం పోచమ్మకు అభిషేకం చేశారు సాయంత్రం కొట్ట మైసమ్మకు తొలి బోనం సమర్పించారు అనంతరం బొడ్రాయి వద్దకు బోనాలతో చేరి నైవేద్యం పెట్టారు పురవీధుల్లో పోతురాజులు నృత్యాలు, డప్పు చప్పట్లతో సందడి నెలకొంది, మహిళలు, చిన్నారులు, గ్రామస్తులు, నాయకులు, అధికారులు, పాల్గొని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు



## ఆరోగ్య కేంద్రానికి అనారోగ్యం,

- భట్టి ఇలాకాలో బాధలు పడుతున్న రోగులు,
- సిబ్బంది కొరతతో కునారిల్లుతున్న దావా ఖానా,
- పి హెచ్ సి లకు గత మూడేళ్ల నుండి నిధులు కొరత,
- ఆసుపత్రికి మెరుగైన సౌకర్యాలు కల్పించాలి,
- సిపిఎం పార్టీ బృందం సర్వే,

ట్రై నెట్ న్యూస్: 27 ,ఆగస్టు 2026

30 పడకల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పూర్తిస్థాయి వైద్య సౌకర్యాలు లేక సిబ్బంది కొరతతో ఆరోగ్య కేంద్రశీ అనారోగ్యంతో కునారిల్లుతుందని రాష్ట్ర ప్రభుత్వం దీన్ని బాగు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు డిమాండ్ చేశారు.

ఎరుపాలెం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సర్వే నిర్వహించగా సర్వేలో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. అనంతరం రోగులను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ వైద్యాధికారి ప్రశాంత్ ను కలిసి సిబ్బంది కొరత హాస్పిటల్ లో గల సౌకర్యాలు తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రభాకరరావు మాట్లాడుతూ ఎంబిబిఎస్ జనరల్ డాక్టర్ లు 24 గంటలు మూడు షిష్టు ల వారీగా డ్యూటీలో విధులు నిర్వహించాలని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. 31 గ్రామపంచాయతీలు 50వేల పైచిలుకు జనాభా కలిగిన అతి పెద్ద మండలానికి ఒకే ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉందని అన్నారు. ఆంధ్రాకు సరిహద్దు అయిన గ్రామాల నుండి ఆరోగ్య కేంద్రానికి రావాలంటే సుమారు 25 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాల్సి వస్తుందని అన్నారు.

ఐదుగురు డాక్టర్లు పనిచేయాల్సి ఉండగా ఇద్దరు వైద్యులు మాత్రమే సేవలు అందిస్తున్నారని ప్రజా వైద్యం కుంటు పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫార్మసిస్ట్,లాబ్ టెక్నీషియన్స్,స్టాఫ్ నర్సులు,హెడ్ నర్సులు, హెల్త్ అసిస్టెంట్స్, ఎం ఎల్ హెచ్ పి లు గణనీయంగా సిబ్బంది కొరత ఉందని వీరు కూడా



డిప్యూటేషన్ మీద పనిచేస్తున్నారన్నారు.మండల వ్యాప్తంగా తొమ్మిది సబ్ సెంటర్లు ఉండగా 9 మంది ఏఎన్ఎం లకు గాను ప్రస్తుతం నలుగురు మాత్రమే పనిచేస్తున్నారు. మండలంలో 9 సెకండ్ ఏఎన్ఎం లను నియమించకపోవడంతో భట్టి ఇలాకాలో రోగులకు సరైన వైద్యం అందక వైద్య సిబ్బంది లేక విజయవాడ ఖమ్మం ప్రైవేటు ఆసుపత్రులకు ప్రజలు సంపాదించిన సగం ధనాన్ని వ్యయం చేస్తున్నారని విమర్శించారు. ఉపముఖ్యమంత్రిగా ఉండి తన నియోజకవర్గం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డాక్టర్లు ఇతర సిబ్బందిని హాస్పటల్ కు కావలసిన పరికరాలను సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో భట్టి నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు.ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ లేదని విమర్శించారు. సంవత్సరాల తరబడి సిబ్బందిని భర్తీ చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రులను గాలికి వదిలేశారని అన్నారు. ఇక్కడ పనిచేస్తున్న సిబ్బందిని ఇతర ప్రాంతాలకి పంపి ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. రోగులకు కావాల్సిన మందులను అందించలేకపోతున్నారని ఇన్సులిన్ కూడా అందుబాటులో ఉండటం లేదని ప్రైవేట్ మెడికల్ షాపులపైనే ఆధారపడాల్సి వస్తుందని రోగులు తెలియజేసినట్లు చెప్పారు.

రోగుల వ్యాధుల నిర్ధారణ పరిచే రక్త పరీక్ష పరికరాలు లేబోరేటరీ లేక,ఇక్కడి నుండి రక్త నమూనాల ను జిల్లా ఆసుపత్రి కు పంపిస్తే జిల్లా ఆస్పటల్ నుండి రక్త నమూనాల డేటాను సరైన సమయంలో




పంపించకుండా రోగుల ఆరోగ్యంతో ఆటలాడు కుంటున్నారని దుయ్యబట్టారు. దీని వలన రోగులు ప్రైవేట్ హాస్పటల్ కి వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారని ఆవేదన చెందారు.30 పడకల ఆసుపత్రి శిధిలావస్థకు చేరుకున్నాక తాత్కాలికంగా ఆయుష్మాన్ భవనంలోకి మార్చి మండల ప్రజలందరికీ వైద్య సేవలు అందిస్తున్నారని.పాత బిల్డింగ్ లో ఉన్నా ఇక్యుమెంట్స్ పరికరాలను ఉన్న సిబ్బందికి హ్యాండ్ వర్క్ చేయలేదని, ఆ పరికరాలను ఉపయోగించుకోలేక పోతున్నారని వెంటనే హ్యాండ్ వర్క్ చేసి ఉపయోగంలోకి తేవాలని డిమాండ్ చేశారు.హాస్పిటల్ లో తాత్కాలిక ఖర్చుల నిమిత్తం గత మూడు సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయకుండా కోత పెట్టారని,అట్టి ఖర్చులను వైద్యాధికారుల సొంత డబ్బులు పెడుతున్నారని విమర్శించారు.

ఆసుపత్రి చుట్టు పరిశుభ్రత దయానికంగా ఉందనన్నారు. సమస్యల వలయంగా మారిన హాస్పిటలను అనారోగ్యంతో కునారిల్లుతున్న దవాఖానాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బాగు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సర్వే కార్యక్రమంలో వృత్తి సంఘం జిల్లా నాయకులు గొర్రాజు రాములు,షేక్ లలా సా హెబ్,దూదిగం బసవయ్య,నా గులవంచ వెంకట రామయ్య,బేతి శ్రీనివాసరావు,షేక్ మదార్ సాహెబ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఇందుర్తిలో ఓటర్ల ప్రత్యేక సవరణపై గ్రామసభ

ట్రై నెట్ న్యూస్: 27 ,ఆగస్టు 2026

ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు చిగురుమామిడిమండలం ఇందుర్తి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం ఓటర్ల ప్రత్యేక సవరణ (ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమంపై గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిగురుమామిడి తహసీల్దార్ కనకయ్య హాజరై ఓటర్ల జాబితా వివరాలను వెల్లడించి ప్రజలకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా తహసీల్దార్ కనకయ్య మాట్లాడుతూ దేశంలోని ప్రతి పౌరుడికి ఒకే ఓటు హక్కు ఉండాలని, ఒక వ్యక్తి రెండు ఓట్లు కలిగి ఉండటం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ఇందుర్తి గ్రామంలో డబుల్ ఓట్లు, మరణించిన వ్యక్తుల ఓట్లను తొలగించినట్లు తెలిపారు.

గ్రామంలో మొత్తం 204 నాన్–మ్యాపింగ్ ఓట్లు గుర్తించామని, సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. నోటీసులు అందుకున్న వారిలో



142 మంది ఆధారాలతో సహా తహసీల్దార్ ఎదుట హాజరయ్యారని వెల్లడించారు. సరైన వివరాలు అందించని, అందుబాటులో లేని వారికి కూడా నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.

ఆగస్టు 27 నుంచి అక్టోబర్ 17 వరకు ప్రతిరోజూ ఒక్కో గ్రామంలో హియరింగ్ నిర్వహించనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. అక్టోబర్ 19న ఓటర్ల తుది జాబితా విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఓటర్ల జాబితాలో చిన్నచిన్న పొరపాట్లు ఉంటే సంబంధిత ఆధారాలు సమర్పించి సరిచేసుకోవచ్చని సూచించారు.

2026 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండే యువత ఫారం–6 ద్వారా కొత్త ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పేర్లు, చిరునామాల్లో మార్పులు చేయడం లేదా కుటుంబ సభ్యుల ఓట్లను ఒకే పోలింగ్ కేంద్రానికి మార్చుకోవడంకోసం ఫారం–8 వినియోగించు కోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతపూల నరేందర్, సూపర్వైజర్ ఆర్ఐ నాగరాజు, జీపీఓలు బాలయ్య, శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, బీఎల్‌వోలు కుట్ల విజయ, మవురవ్వ, కొడకండ్ల లక్ష్మి, చింతపూల సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## "నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మనిద్దరం దేశానికి సంఘానికి రక్ష" అంటూ రాఖీలు కట్టుకొని రాయికల్ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు

ట్రై నెట్ న్యూస్: 27 ,ఆగస్టు 2026


జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు, బాలికలు ఉర్దూ మీడియం ప్రాధమిక పాఠశాలల్లో రక్షాబంధన్ వేడుకలు గురువారం నిర్వహించారు, విద్యార్థిని విద్యార్థులు నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మనిద్దరం దేశానికి సంఘానికి రక్ష అంటూరాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు రక్షాబంధన్ యొక్క ఉద్దేశాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించి కుటుంబంలో, పాఠశాలలో,సమాజంలో ఆడపిల్లలకు రక్షణగా ఉండాలని తెలిపారు.

కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ పొన్నం రమేష్ గట్టు రమేష్ నర్సయ్య ఉపాధ్యాయులు,పి.రాజశేఖర్, చెరుకు మహేశ్వర శర్మ పుర్రె రమేష్,ఎ.పద్మ, జి.తరంగిణి,యస్ శోభ,రమ,యల్ రాజరెడ్డి,పి.శ్రీనివాస్,యం.రవీందర్ వి.గంగరాజం బి.శాంతయ్య విద్యార్థినీ విదార్థులు తదితరులు పాల్గొన్నారు

అలాగే రాయికల్ పట్టణం సాదనా ఇంగ్లీష్ మీడియం స్కూల్లో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రాఖీలు కట్టుకుని సోదర భాను చాటుకున్నారు రక్షాబంధన్ పండుగ యొక్క విశిష్టత అన్నా చెల్లెలు అనుబంధం ప్రేమానురాగాల గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు యజమాన్యం ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## రాయికల్ పట్టణ విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు



ట్రై నెట్ న్యూస్: 27 ,ఆగస్టు 2026

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు

విద్యార్థినీలు అందరూ సోదర భావంతో తమ తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి నీవు నాకు రక్ష ,నేను నీకు రక్ష మనమిద్దరం దేశానికి రక్ష అని రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ మనం



అందరం ఎంతో సంతోషంగా జరుపుకుంటున్న పండుగ రాఖీ పౌర్ణమి లేదా రక్షాబంధన్. 'రాఖీ' అనగా రక్షణ బంధం. ఇది అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉండే పవిత్రమైన ప్రేమానురాగాలకు శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి రోజున ఈ పండుగను జరుపుకుంటాము.

ఈ రోజున అక్కాచెల్లెళ్లు తమ సోదరుల క్షేమం కోరుతూ వారి చేతికి రాఖీ కడతారు. అన్నదమ్ములు తమకు తోడుగా ఉంటామని, రక్షణగా నిలుస్తామని వాగ్దానం చేస్తూ కానుకలు ఇస్తారు.

ఈ పండుగ కేవలం కుటుంబానికి మాత్రమే పరిమితం కాదు. "నేను నీకు రక్ష – నీవు నాకు రక్ష – మనమంతా సమాజానికి, దేశానికి రక్ష" అనే విశాలమైన భావనను ఇది మనకు నేర్పుతుంది. కష్టకాలంలో ఒకరికొకరు తోడుగా ఉండాలనే మానవత్వాన్ని చాటుతుంది.ఎక్కడో ఉన్నా, ఏడాదికోసారైనా ఈ పండుగ రోజు తోబుట్టువులు కలుసుకుని తమ ఆప్యాయతను పంచుకుంటారు. ఈ బంధం మనలో నమ్మకాన్ని, సంతోషాన్ని నింపుతుంది అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ మరియు ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, రజిత, సంజన, ఇందుజ, మంజుల, స్రవంతి, కవిత ,సాయి హర్ష, దీపిక,శివాని, సౌజన్య ,కళ్యాణి,మాలతి,అహల్య,గాయత్రి,గీత రాణి, ప్రవళిక,కావ్య,ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

ట్రై నెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
శుక్రవారం ,ఆగస్టు ,28, 2026
www.trinetnews.com

## స్కిప్పింగ్‌లో ఆల్‌ఫోర్స్ విద్యార్థుల హవా





ట్రై నెట్ న్యూస్ 27 ,ఆగస్టు 2026

భైంసా: స్కిప్పింగ్ రాష్ట్రస్థాయి పోటీల్లో భైంసా ఆల్‌ఫోర్స్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. హైదరాబాద్‌లోని ఆర్కా ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఈ నెల 23న నిర్వహించిన అండర్14 రాష్ట్రస్థాయి స్కిప్పింగ్ పోటీల్లో ఆల్‌ఫోర్స్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ముగ్గురు విద్యార్థులు గోల్డ్ మెడల్స్,ముగ్గురు సిల్వర్ మెడల్స్,మరో ముగ్గురు బ్రాంజ్ మెడల్స్ సాధించారు. మొత్తం తొమ్మిది మంది విద్యార్థులు పతకాలు సాధించడంతో పాఠశాలలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

విద్యార్థుల విజయంపై విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేసి పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు నవంబర్ 1, 2 తేదీల్లో ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో నిర్వహించనున్న జాతీయస్థాయి స్కిప్పింగ్ పోటీలకు ఎంపికయ్యారు.

జాతీయస్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, భైంసా పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ఆకాంక్షించారు.



## జ్ఞానసాయికి భక్తుల రద్దీ.

ట్రై నెట్ న్యూస్ 27 ,ఆగస్టు 2026

శ్రీ జ్ఞానసాయి దర్శనానికి భక్తుల రద్దీ అధికమైంది. గురువారం వేకువజామునే మందిర ప్రధాన నిర్వాహకులు యలమంచిలి నాగమోహన్, లక్ష్మీకుమారి దంపతుల ఆధ్వర్యంలో వేద పండితులు విశేషాభిషేకాలను చేపట్టారు. అనంతరం సాయికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు దుగ్గిరాల ఆంజనేయ ప్రసాద్, నాగవల్లీ, తిపిర్నేని రాజా తదితరులు పాల్గొన్నారు

## 5రోజుల పని దినాలను అమలు చేయాలి.

ట్రై నెట్ న్యూస్ 27 ,ఆగస్టు 2026

బ్యాంకులకు 5రోజుల పని దినాలను అమలు చేయాలని గుడివాడ యూఎఫ్‌బీయూ యూనిట్ ఆధ్వర్యంలో బ్యాంకుల ఉద్యోగులు నిరసన చేపట్టారు. మండలంలోని అంగలూరు కెనరాబ్యాంకు ఎదుట బ్యాంకు ఉద్యోగుల సంఘ నాయకులు భాస్కరరావు, శరశ్చంద్ర, మహ్మద్ బేగ్, రాంగోపాల్ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. పీఎల్‌ఐ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. బ్యాంకు ఉద్యోగులకు ఉన్న పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.



## విద్యా భారతి పాఠశాలలో ఘనంగా ముందస్తు రక్షాబంధన్..



ట్రై నెట్ న్యూస్ 27 ,ఆగస్టు 2026

కుబీర్ మండలంలోని పల్సి గ్రామంలోని విద్యా భారతి పాఠశాలలో రక్షాబంధన్ ఉత్సవాలను ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పురంశెట్టి లింగయ్య మాట్లాడుతూ....... “యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా“ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కూడా ఉంటారని, స్త్రీకి ఇచ్చేటటువంటి గౌరవంతో పాటు, సోదరీ సోదర భావము గురించి ప్రత్యక్షంగా రాఖీ పండగ ద్వారా మనకు తెలుస్తుంది అన్నారు. మన సంప్రదాయంలో ప్రతి శుభకార్యంలో కూడా మనం ధారణ చేసే కంకణం ఒక వ్యక్తి తన లక్ష్యాన్ని చేరుకోవడంలో కంకణ బద్ధులై ఉండడాన్ని సూచిస్తుంది. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు“నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనిద్దరం దేశానికి రక్షా అని అనుకుంటూ రాఖీలు కట్టుకున్నారు. అదేవిధంగా విద్యార్థులకు రాఖీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతన్న, లక్మ. మధుసూదన్, గౌర. సాయినాథ్, రాజు, దేవకి, సరస్వతి, సరోజన, కవిత, నేహా, పద్మ, గంగ వేణి, శృతిక, లక్ష్మి, గంగామణి, భువనేశ్వరి, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ సభను జయప్రదం చేయండి
## బేస్తవారిపేట మండలంలో పాంప్లెట్ ఆవిష్కరణ

ట్రై నెట్ న్యూస్ 27 ,ఆగస్టు 2026

సెప్టెంబర్ 6వ తేదీన మార్కాపురం జిల్లాలో నిర్వహించనున్న “రాజ్యాంగ పరిరక్షణ సభను విజయవంతం చేయాలని మాలల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బేస్తవారిపేట మండలంలో రాజ్యాంగ పరిరక్షణ సభకుసంబంధించిన ప్రచార పాంప్లెట్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు, మాలల జేఏసీ ప్రధాన కార్యదర్శి మంచా సాయి, కోశాధికారి వేమా శంకర్, గిద్దలూరు నియోజకవర్గ అధ్యక్షుడు దార్ల సురేష్ బాబు, బేస్తవారిపేట మండల అధ్యక్షుడు పల్లపాటి ప్రభాకర్తో పాటు బేస్తవారిపేట మండల ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సెప్టెంబర్ 6న మార్కాపురంలో జరిగే రాజ్యాంగ పరిరక్షణ



సభకు మాలలు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. మాలల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో మాల సహోదరులందరూ ఐక్యంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాలల జేఏసీ తరఫున మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేశారు. జై మాల.. జై జై మాల!

## ఆలూరు మండల డీలర్లతో సమావేశం ఏర్పాటు చేసి నిత్యవసర సరుకులు సరఫరాపై దిశా నిర్దేశం చేసిన తహసిల్దార్.



ట్రై నెట్ న్యూస్ 27 ,ఆగస్టు 2026

ఆలూరు తాసిల్దార్ కార్యాలయంలో నిత్యవసర సరుకుల పంపిణీ గురించి డీలర్లతో సమావేశం ఏర్పాటు చేసి తహసిల్దార్ శోభా సువర్ణమ్మ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం అందజేస్తున్న నిత్యవసర సరుకుల పంపిణీలో ఎలాంటి అవకతవకులు జరగకుండా సక్రమంగా సరుకులు ప్రజలకు పంపిణీ చేయాలని అన్నారు. అదేవిధంగా ఎవరైనా డీలర్లు అక్రమాలకు పాల్పడితే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం జిల్లా పౌరసరఫరాల అధికారి రాజా రఘువీర మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో నిత్యవసర సరుకులు ధరలు పెరుగుతున్నాయి వాటిని ఆసరాగా తీసుకొని పేద ప్రజలకు అందించవలసిన నిత్యవసర సరుకులను పక్కదారి పట్టించినట్లయితే అట్టి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా చక్కెర ధరలు బాగా పెరిగాయి దాని నలుసుగా తీసుకొని పేద ప్రజలకు అందించవలసిన చక్కర ను పక్కదారి పట్టిస్తే అట్టి వారిపై నిఘా ఉంచి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కావున ప్రతి ఒక్క డీలర్ పేద ప్రజలకు అందించవలసిన సరుకులను సక్రమంగా అందించి ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం కలిగే విధంగా డీలర్లు ప్రవర్తించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికలడిప్యూటీ తాసిల్దార్, సి ఎస్ డి టి శ్రీమతి దీప, మరియు వి ఆర్ ఓ లు డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును ప్రాధాన్యత ను గుర్తించండి,ప్రతి ఒక్కరూ సమగ్ర ఓటర్ సవరణలో భాగస్వామ్యం కావాలి.

**-ప్రజా స్వామ్యం లో ఓటు హక్కు ప్రధాన ఆయుధంజగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.**

ట్రై నెట్ న్యూస్ 27 ,ఆగస్టు 2026

ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో భాగంగా జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామంలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పై జరిగిన గ్రామసభ లో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు. నూతన ఓటర్ ల నమోదు ఫారం 6,ఓటర్ లిస్ట్ సవరణ ఫారం 8 ,అభ్యంతరాలకు ఫారం 7 ద్వారా ఇవ్వాలని అవగాహన కల్పిస్తూ నిర్వహించిన వార్డు సభ లో పాల్గొనడం జరిగింది

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గం లో 81వేల ఓట్లు నమోదు కాలేదు... ప్రజా ప్రతినిధులు,అధికారులు బాధ్యత తీసుకొని



ఓటరు మ్యాపింగ్ చొరవ చూపాలని అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఓటరు జాబితా సవరణ కోసం మ్యాపింగ్ కోసం ప్రతి వార్డు గ్రామ సభ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఓటు జాబితా లో ప్రజలు వారి ఓటు లేనిచో సంబంధిత ధ్రువ పత్రాన్ని బి ఎల్ ఓ లకు అందజేయాల్సి ఉంది అన్నారు.



ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగినందయ్యశ్రీనివాస్,ఆర్డీవోమధుసూదన్,ఎమ్మార్వో రామ్మోహన్, ఎంపిడిఓ విజయ లక్ష్మీ,మాజీ ఏఎంసీ చైర్మన్ దామోదర్ రావు,ఉప సర్పంచ్ బాలే శ్రీనివాస్, వార్డు సభ్యులు,మాజీ సర్పంచ్ ప్రభాకర్, మాజీ ఉప సర్పంచ్మహేష్,ఏఎండైరెక్టర్‌నరేష్,నాయకులు,ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

## బ్రెస్ట్ క్యాన్సర్ బాధితులకు అండగా సుధారెడ్డి.

**- పల్లె నుంచి తెలుగు రాష్ట్రాలకు ఎదిగిన సుధారెడ్డి పౌండేషన్ మరియు మెయిల్ సంయుక్త సేవలు...**
**- హైదరాబాదులో 'పింక్ పవర్ రన్' 20వేల మందితో సూపర్‌హిట్...**

ట్రై నెట్ న్యూస్ 27 ,ఆగస్టు 2026

పల్లెకు ఉపకారం చేసే ఉపకారుల సేవలు తెలుగు రాష్ట్రాల్లో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహనను పెంచేందుకు మార్గదర్శకులు అవుతున్నారు. వారే గుడ్లవల్లేరు మండలం దోకిపర్రుకు చెందిన మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్), సుధారెడ్డి పౌండేషన్ అధినేతలు పురిటిపాటి కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు. అభివృద్ధితో పాటు ప్రజల్లో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించటంలో భాగంగా గతంలో 'పింక్ పవర్ రన్' అనే కార్యక్రమాన్ని దోకిపర్రులో ప్రముఖులతో చేపట్టడమే కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల సమాజ హితులని చెప్పేందుకు నిదర్శనం. గతంలో హైదరాబాదు గచ్చిబౌలి స్టేడియంలో ఈ 'పింక్ పవర్ రన్ జరిగింది. ఈ కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డు కోసం ప్రయత్నించారు. దాతృత్వం అంటే సుధారెడ్డిదేనని అందరూ అంటారు. రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించే లక్ష్యంతో 'పింక్ పవర్ రన్ 2.0'ను 2025 సెప్టెంబర్ 28న హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిస్ వరల్డ్ 2025 ఓపాల్ సుచాత చువాంగ్శ్రీ ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ఆమెతో పాటు మిస్ వరల్డ్ ఆసియా క్రిష్ణా గ్రావిడెజ్, మిస్ ఇండియా వరల్డ్ నందిని గుప్తా, ఇతర ఖండాల విజేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ ఛైర్‌పర్సన్ జూలియా మోర్లీ, టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్ మరియు ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సుమారు 20,000 మందికి పైగా ప్రజలు ఈ అవగాహన పరుగులో పాల్గొన్నారు. రొమ్ము క్యాన్సర్‌ను



ముందుగా గుర్తించడం ద్వారా ప్రాణాలను ఎలా కాపాడవచ్చు అనే అంశంపై ఈ కార్యక్రమంపై దృష్టి సారించారు. ఈ సందర్భంగా జూలియా మోర్లీకి 'ఎక్సలెన్స్ ఇన్ మెంటార్‌షిప్ అవార్డు 2025'ను ప్రదానం చేశారు. 2026లో ఈ కార్యక్రమాన్ని 'పింక్ పవర్ రన్ బియాండ్ బోర్డర్స్' పేరిట 140దేశాల్లో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించనున్నట్లు సుధారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సుధా రెడ్డి ఫౌండేషన్ మరియు మెయిల్ ఫౌండేషన్లు మహిళల ఆరోగ్యం పట్ల సమాజంలో చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తున్నాయి. సుధా రెడ్డి నిర్వహించే 'పింక్ పవర్ రన్' అనేది బ్రెస్ట్ క్యాన్సర్ (రొమ్ము క్యాన్సర్) పై అవగాహన పెంచడానికి, క్యాన్సర్‌తో పోరాడుతున్న మహిళలకు మద్దతు ఇవ్వడానికి ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమం. దీనిలో వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు, ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు, క్యాన్సర్ యోధులు ఇందులో పాలుపంచుకున్నారు. ఇది సామాజిక సేవలో భాగంగా హైదరాబాద్‌లో జరిగింది. బ్రెస్ట్ క్యాన్సర్ గురించి అవగాహన కల్పించి దాని నివారణ, చికిత్సపై ప్రజలకు సుధారెడ్డి తెలియజేశారు. హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజా, గచ్చిబౌలి స్టేడియం వంటి ప్రదేశాలలో ఈ పింక్ పవర్ రన్ జరిగింది. బ్రెస్ట్ క్యాన్సర్‌తో పోరాడుతున్న మహిళలకు ఈ కార్యక్రమంతో మద్ధతుగా నిలిచి వారిలో ధైర్యాన్ని నింపారు.

2024లోనే శ్రీకారం...

బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహనకు పింక్ పవర్ రన్.. 2024లో శ్రీకారం చుట్టారు. కఠినమైన సమయంలో పోరాడుతున్న తోటి మహిళలకు అండగా నిలిచింది సుధారెడ్డి పౌండేషన్. క్యాన్సర్‌తో పోరాడి గెలిచిన మహిళా యోధులకు మద్ధతునిచ్చేందుకు ఆడవాళ్లందరినీ ఒకచోటకు చేర్చే కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పింక్ పవర్ రన్2024 తొలిగా సెప్టెంబర్ 29న ప్రారంభించారు. తొలుత ఈ సందర్భంగా సుధారెడ్డి ఫౌండేషన్ ఫౌండర్ సుధారెడ్డి, డాక్టర్ సుధాసిన్హా, బాడ్మింటన్ స్టార్ పివి సింధు పాల్గొన్నారు. పింక్ పవర్ రన్ కోసం టీ షర్ట్, మెడల్‌ను ఆవిష్కరించారు.

బ్రెస్ట్ క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తిస్తే నివారించడం సాధ్యమన్నారు. సరైన అవగాహన లేకపోవడం వల్లే మహిళలు మృత్యువాత పడుతున్నారని అభిప్రాయపడ్డారు. మహిళల్లో చైతన్యం తీసుకొచ్చేందుకే ఈ పింక్ పవర్ రన్‌ను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. తొలి ఎడిషన్‌లో భాగంగా 3కే, 5కే, 10కే రన్ నిర్వహించినట్లు నిర్వహకులు తెలిపారు.

## పంచాయతీరాజ్ ఉద్యోగుల మహాధర్నా విజయవంతం

**- ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసానిచ్చే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్..**
**- పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్..**
**- పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు గోదారి అజయ్ డిమాండ్...**

ట్రై నెట్ న్యూస్ 27 ,ఆగస్టు 2026

చిగురుమామిడి:కరీంనగర్ జిల్లా పంచాయతీరాజ్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యోగుల మహాధర్నా కార్యక్రమం విజయవంతమైనట్లు పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు గోదారి అజయ్ కుమార్ తెలిపారు. జిల్లా అధ్యక్షులు గోదారి అజయ్ కుమార్ చిగురుమామిడి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా జేఏసీ అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, సెక్రెటరీ కాల్ చరణ్ ల నేతృత్వంలో ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న పంచాయతీరాజ్ ఉద్యోగుల సమస్యలు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉండటం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నోసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా,వినతి పత్రాలు సమర్పించినా,చర్చలు జరిపినా ఫలితం



లేకుండా పోయిందని మండిపడ్డారు. అనేక న్యాయపరమైన డిమాండ్లు ఇంకా పరిష్కారానికి నోచుకోలేదని వారు ధ్వజమెత్తారు. తీవ్ర జాప్యం జరుగుతున్న రెండో పీఆర్సీని వెంటనే అమలు చేయాలని,కొత్త వేతన స్కేల్‌ను తక్షణమే వర్తింపజేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 6డీఏలను వెంటనే విడుదల చేయాలని,ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసానిచ్చే పాత పెన్షన్ విధానాన్ని మరలా పునరుద్ధరించాలని,ఉద్యోగులకు ఆరోగ్య భద్రత కల్పిస్తూ,హెల్త్ కార్డులను వెంటనే జారీ చేయాలన్నారు. ఈ మహాధర్నా కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా పంచాయతీ ఉద్యోగుల నుంచి భారీ స్పందన లభించింది. జిల్లా పంచాయతీ అధికారి జగదీష్, మహిళా అధ్యక్షురాలు శారద, సుమంత్



రావులతో పాటు ఎంపీడీవోలు వేణుగోపాల్, రాము,ఎంపీవోలు బండ రాజశేఖర్,సతీష్ పాల్గొని మద్దతు తెలిపినట్లు చెప్పారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. అలాగే పంచాయతీ కార్యదర్శుల యూనియన్ తరఫున గౌరి రమేష్, మనోహర్ రెడ్డి, రేవంత్ రెడ్డి, మహేందర్ రావు, చంద్రశేఖర్, బండ ప్రసాద్, కిరణ్ కుమార్ రెడ్డి, వాహెజ్, మమత, సుస్మిత, లావణ్యలతో పాటు జిల్లావ్యాప్తంగా ఉన్న పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేసినట్లు అజయ్ కుమార్ వివరించారు.

## జనసేన పోరాట ఫలితం.. ఇందిరమ్మ ఇళ్ల ఫైనల్ బిల్లులు విడుదలమొన్న ప్రశ్నించాం..
## నేడు బిల్లులు విడుదల-జనసేన జగిత్యాల్ నియోజకవర్గ ఇన్చార్జ్ బెక్కం జనార్దన్

ట్రై నెట్ న్యూస్ 27 ,ఆగస్టు 2026

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పెండింగ్‌లో ఉన్న ఫైనల్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని జగిత్యాల జనసేన పార్టీ ఇంచార్జ్ బెక్కం జనార్దన్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ తరఫున ఇటీవల ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ప్రజల సమస్యపై జనసేన పార్టీ నాయకులు ప్రశ్నించిన మరుసటి రోజే ప్రభుత్వం ఫైనల్ బిల్లుల విడుదలకు చర్యలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా మార్చి వరకు ఇళ్లు పూర్తి చేసిన సుమారు 16 వేల మంది లబ్ధిదారులకు రూ.185 కోట్లను ప్రభుత్వం విడుదల చేసినట్లు తాజా సమాచారం వెల్లడించింది.



ఈ సందర్భంగా బెక్కం జనార్దన్ మాట్లాడుతూ, “మొన్న మేము ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించాం. నేడు ఫైనల్ బిల్లులు విడుదలయ్యాయి. ఇది ప్రజల సమస్యపై జనసేన చేసిన పోరాటానికి దక్కిన ఫలితం” అని అన్నారు.

పేదలు అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకున్న సమయంలో ఫైనల్ బిల్లులు ఆలస్యం కావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు.

“ప్రజల కోసం ప్రశ్నిస్తే ఎలాంటి పరిస్థితులు ఎదురైనా వెనక్కి తగ్గం. ప్రజా సమస్య పరిష్కారం అయ్యే వరకు జనసేన పోరాటం కొనసాగుతుంది. ఇందిరమ్మ ఇళ్ల ఫైనల్ బిల్లులు విడుదల కావడం లబ్ధిదారుల విజయమే” అని బెక్కం జనార్దన్ స్పష్టం చేశారు.

త్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

శుక్రవారం ,ఆగస్టు ,28, 2026

www.trinetnews.com

# మహాగణపతి రక్ష! నవరాత్రి దీక్ష!!

**సెప్టెంబర్ 14నుండి స్వయంభు కాకినాడ భోగిగణపతి పీఠంలో నవరాత్రి దీక్షలు**

త్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026



సెప్టెంబర్ 14 నుండి 22 వరకు 44 వ గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్న సందర్భంగా సూర్యారావు పేట దూసర్లపూడి వారి వీధి లోని స్వయంభువు భోగి గణపతి పీఠంలో నవరాత్రి దీక్షలు జరుగుతాయని పీఠం వ్యవస్థాపక ఉపాసకులు రమణరాజు వరలక్ష్మి దంపతులు ఒక ప్రకటనలో తెలిపారు. 9రోజులు దీక్ష చేసే వారు వినాయక చవితి రోజున గంధం రంగు వస్త్రాలు ధరించి మాల ధారణ చేయాలని కోరారు. దీక్ష చేసే ఆరాధకులకు ఉదయం రాత్రి సహస్ర నామ పారాయణపూజ అల్పాహారం, మధ్యాహ్నం భిక్ష ఏర్పాట్లు పీఠం చేస్తున్నదని తెలిపారు. దీక్ష అనంతరం ఆరాధకులకు నూతన వస్త్రాల బహుకరణ జరుగుతుందన్నారు. మహాగణపతి అనుగ్రహరక్ష నవరాత్రి దీక్ష వలన కలుగుతుందన్నారు. మండల కాలం దీక్ష ఫలితం 9రోజులలో చేపట్టే భాద్రపద మాస గణపతి నవరాత్రి దీక్ష వలన లభిస్తుందన్నారు.

# రాఖీ పౌర్ణమికి 198 మంది ఆడపడుచులకు పవన్ కళ్యాణ్ పట్టు చీరల కానుక




త్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని గొల్లప్రోలు పట్టణంలో వితంతు పింఛన్లు పొందుతున్న 20 నుంచి 45 ఏళ్లలోపు 198 మంది మహిళలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే కొణిదెల పవన్ కళ్యాణ్ పట్టు చీరలను కానుకగా అందిస్తున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంపించిన 198 పట్టు చీరలు గొల్లప్రోలు మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నాయి. మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి చీరలను పరిశీలించి, రాఖీ పౌర్ణమి రోజున మహిళలకు సక్రమంగా పంపిణీ చేసేందుకు సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. అదేవిధంగా పిఠాపురం, గొల్లప్రోలు మున్సిపాలిటీలతో పాటు పిఠాపురం, గొల్లప్రోలు, కొత్తపల్లి మండల పరిషత్ పరిధిలో 45 ఏళ్లలోపు వితంతు, ఒంటరి మహిళలను గుర్తించి మొత్తం సుమారు 2,500 మంది మహిళలకు రాఖీ కానుకగా పట్టు చీరలను పంపించారు. రాఖీ పౌర్ణమి రోజున ఆయా కార్యాలయాల ద్వారా మహిళలకు చీరలను పంపిణీ చేయనున్నారు. గత ఏడాది కూడా రాఖీ పౌర్ణమి సందర్భంగా పవన్ కళ్యాణ్ మహిళలకు చీరలను కానుకగా అందించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కదారి తమ్మయ్య నాయుడు, బలిరెడ్డి గంగబాబు, కొసిరెడ్డి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన జేవీవీ చెకుముకి సైన్స్ సంబరాలు..





త్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా సామర్థ్యాలను వెలికితీసి, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడంతో పాటు సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాలు గురువారం గొల్లప్రోలు మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గొల్లప్రోలు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, మాధురి విద్యాలయాల్లో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు పరిశీలించారు. విద్యార్థులు ఉత్సాహంగా పరీక్షల్లో పాల్గొన్నారు. చెకుముకి మండల కన్వీనర్ అనిశెట్టి సీతారామరాజు మాట్లాడుతూ మండలంలోని 19 పాఠశాలల్లో సుమారు 19 వేల మంది విద్యార్థులు చెకుముకి సైన్స్ సంబరాల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ఆయా పాఠశాలల్లో ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను మండల స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని చెప్పారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే చెకుముకి కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు.ాఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక గొల్లప్రోలు మండల గౌరవ అధ్యక్షుడు దాడి పద్మనాభం, అధ్యక్షుడు ఏలేటి నానిబాబు, యూత్ కన్వీనర్ టి. వీరమణి, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లిపూడిలో ఉచిత పశువైద్యశాల





త్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

శంఖవరం మండలం నెల్లిపూడి గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్తిపాడు వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరంను కమిటీ చైర్మన్ బద్ది మని రామారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బద్ది రామారావు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత నెల్లిపూడి గ్రామంలో పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని తలంచి ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. అలాగే శంఖవరం ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ రైతులు వర్షాభావ పరిస్థితులను తట్టుకునే విధంగా పశుగ్రాసాల సాగును చేపట్టాలని ప్రభుత్వం అందించే పశుగ్రాస విత్తనాలను వారి పొలాలలో నాటుకొని పశుగ్రాస కొరతను నివారించవలెనని కోరారు. ఈ పశువైద్య శిబిరంలో 68 పశువులకు గర్భకోస పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది మరియు 600కు పైగా గొర్రెలు మేకలకు బట్టల నివారణ మందు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నాయకులు బద్ది రమణ మండల తెలుగుదేశం ప్రెసిడెంట్ దేవుళ్ళు జనసేన నాయకులు తలపంటి బుజ్జి మరియు కూటమి నాయకులు పశు వైద్యాధికారి డాక్టర్ కాకర్ల ప్రసాద్ గమరియు సిబ్బంది పాల్గొన్నారు

# అందరివాడు మాదేపల్లి రంగబాబు: గుండ్ర సుబ్బారావు

త్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026



స్వర్గీయ మాదేపల్లి రంగబాబు అందరివాడిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని గొల్లప్రోలు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు పేర్కొన్నారు. గురువారం గొల్లప్రోలు పట్టణంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు, రాజకీయ దురంధరుడు మాదేపల్లి రంగబాబు 11వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్, మాదేపల్లి రంగబాబు విగ్రహాలకు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గుండ్ర సుబ్బారావు మాట్లాడుతూ.. ప్రజా సేవే ధ్యేయంగా పనిచేసిన రంగబాబు రాజకీయ, సామాజిక రంగాల్లో తనదైన ముద్ర వేశారని అన్నారు. ఆయన చేసిన సేవలు, ప్రజల కోసం చేపట్టిన కార్యక్రమాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. రంగబాబు ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని పలువురు నాయకులు, అభిమానులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రంగబాబు అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

# జటప్రోలు 12వ వార్డులో సైడ్ కాలువ నిర్మించాలి

**-అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి**
**-వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్**
**-12వ వార్డు కాలనీ యువకుడు సులిగిరి తరుణ్**

త్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026



కొల్లాపూర్ నియోజక వర్గం పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామపంచాయతీ పరిధిలోని 12వ వార్డు కాలనీలో సైడ్ కాలువలు లేకపోవడంతో రోడ్లపై మురుగునీరు, వాడుక నీరు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీ 12వ వార్డు యువకుడు సులిగిరి తరుణ్ అన్నారు. వర్షాలు కురిసిన సమయంలో,త్రాగు వస్తున్న సమయంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని కాలనీ యువకుడు ఆవేదన వ్యక్తం చేశాడు ఈ సందర్భంగా 12 వ వార్డు కాలనీ యువకుడు సులిగిరి తరుణ్ మాట్లాడుతూ కాలనీలోని ఇళ్ల నుంచి అంట్లు కడగడం, బట్టలు ఉతకడం తదితర గృహ అవసరాల కోసం వినియోగించిన నీరు బయటకు వెళ్లేందుకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్లపైనే నిలిచిపోతోంది. దీంతో రోడ్లు బురదమయంగా మారి కాలినడకన వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు కాళ్లు జారి కిందపడే ప్రమాదం కూడా ఉందని స్థానికులు చెబుతున్నారు. అదేవిధంగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో రోడ్లపై నిలిచిన మురుగునీరు ఇతరులపై చిమ్మడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు రోడ్డుపై నడవడానికి మరింత ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు

ఈ సమస్యపై జటప్రోలు గ్రామపంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శి, ప్రజాప్రతినిధులు, సంబంధిత నాయకులు తక్షణమే స్పందించి 12వ వార్డులో సైడ్ కాలువలను నిర్మించి మురుగునీరు, వాడుక నీరు రోడ్లపై నిలవకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని,కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే ప్రజల తరఫున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు

# ఉమెన్స్ మరియు చైల్డ్‌విభాగానికి ఏడాది పూర్తి

**హై-రిస్క్‌ప్రెగ్నెన్సీ, ప్రీమేచ్యూర్ బేబీకి విజయవంతమైన చికిత్స**

త్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026



మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడలో ఉమెన్స్ మరియూ చైల్డ్ విభాగం విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ విభాగం ద్వారా అందిస్తున్న గైనకాలజీ, ప్రసూతి మరియు శిశు వైద్య సేవలు, హై-రిస్క్ ప్రెగ్నెన్సీలకు అందిస్తున్న ప్రత్యేక వైద్య పర్యవేక్షణ, ప్రీమేచ్యూర్ బేబీలకు అందిస్తున్న ఈ సేవల గురించి వైద్యులు వివరించారు. ఈ సందర్భంగా ఇటీవల 7.5 నెలల గర్భధారణలో ఉన్న ఒక గర్భిణి హై-రిస్క్ పరిస్థితుల్లో మెడికవర్ హాస్పిటల్స్‌కు రావడం జరిగింది. గర్భిణి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రముఖ గైనకాలజిస్ట్ డా. లక్ష్మీ ప్రవీణ బి గారి ఆధ్వర్యంలో అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, గర్భిణిని నిరంతరం పర్యవేక్షించారు. తల్లి మరియు శిశువు ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, సరైన సమయంలో ప్రసవానికి సంబంధించిన నిర్ణయం తీసుకున్నారు. వైద్య పరిస్థితులనుదృష్టిలోఉంచుకుని విజయవంతంగా డెలివరీ నిర్వహించగా, ప్రీమేచ్యూర్ బేబీ జన్మించింది. పుట్టిన అనంతరం శిశువు పరిస్థితి క్రిటికల్‌గా ఉండటంతో వెంటనే

ఎన్ ఐ సీ యులో చేర్చి ప్రత్యేక చికిత్స అందించారు. ప్రముఖ పీడియాట్రిషియన్ డా. వి. సుబ్బారావు గారి ఆధ్వర్యంలో శిశువుకు ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ అందించారు. శిశువు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన వెంటిలేటర్ సపోర్ట్, ఐసీడీ ట్యూబ్ మరియు ఇతర అత్యవసర వైద్య విధానాల సహాయంతో చికిత్స అందించారు. ప్రీమేచ్యూర్ బేబీ కావడంతో శిశువు శ్వాస, ఆక్సిజన్ స్థాయిలు, హృదయ స్పందన మరియు ఇతర ముఖ్యమైన ఆరోగ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ దశలవారీగా చికిత్స అందించారు. వైద్య బృందం సమన్వయంతో అందించిన నిరంతర చికిత్స మరియు ప్రత్యేక సంరక్షణకు శిశువు క్రమంగా స్పందించింది. చికిత్స అనంతరం తల్లి మరియు శిశువు ఆరోగ్యంలో గణనీయమైన మెరుగుదల కనిపించడంతో 15 రోజుల తర్వాత ఇద్దరినీ ఆరోగ్యకరమైన స్థితిలో డిశ్చార్జ్ చేయడం జరిగిందన్నారు.

డా. లక్ష్మీ ప్రవీణ బి, ప్రముఖ గైనకాలజిస్ట్ మాట్లాడుతూ, హై-రిస్క్ ప్రెగ్నెన్సీలో ప్రతి గర్భిణి పరిస్థితి ఒకే విధంగా ఉండదు. ముఖ్యంగా ప్రీటర్మ్ డెలివరీకి అవకాశం ఉన్న సందర్భాల్లో తల్లి మరియు శిశువు ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించడం చాలా ముఖ్యం. ఈ కేసులో గర్భిణి పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసి, అవసరమైన పరీక్షలు నిర్వహిస్తూ సరైన సమయంలో డెలివరీ చేయాలని నిర్ణయించాం. ప్రీటర్మ్ బేబీ జన్మించిన తర్వాత వెంటనే ఎన్ ఐ సీ యుసపోర్ట్ ఉంటుందని, గైనకాలజీ, పీడియాట్రిక్ మరియు ఎన్ ఐ సీ యు బృందాల సమన్వయంతో తల్లికి, శిశువుకు అవసరమైన చికిత్స అందించగలిగామని, ప్రస్తుతం తల్లి మరియు బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉండటం సంతోషంగా ఉందన్నారు. అలాగే డా. వి. సుబ్బారావు, ప్రముఖ పీడియాట్రిషియన్ మాట్లాడుతూ, ప్రీమేచ్యూర్ బేబీలలో పుట్టిన వెంటనే శ్వాస సంబంధిత సమస్యలు, ఆక్సిజన్ స్థాయిలలో మార్పులు మరియు ఇతర సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఈ బిడ్డ పుట్టిన వెంటనే పరిస్థితి క్రిటికల్‌గా ఉండటంతో నఐ ఎన్ సీయూలోప్రత్యేకపర్యవేక్షణప్రారంభించాం. అవసం –న్ని బట్టి వెంటిలేటర్ సపోర్ట్, ఐసీడీ ట్యూబ్ వంటి వైద్య విధానాలతో పాటు నిరంతర మానిటరింగ్ అందించాం. ప్రీమేచ్యూర్ బేబీకి చికిత్స అనేది ఒకరోజులో పూర్తయ్యేది కాదని, బిడ్డ పరిస్థితిని బట్టి దశలవారీగా చికిత్స అందిస్తూ, ప్రతి దశలో స్పందనను అంచనా వేయాల్సి ఉంటుంది. ఈ బిడ్డ కూడా చికిత్సకు క్రమంగా స్పందించి, 15 రోజుల తర్వాత ఆరోగ్యకరమైన స్థితిలో డిశ్చార్జ్ కావడం ఆనందంగా ఉందన్నారు. డా. కస్తూరిబాయి వెలగ, ప్రముఖ గైనకాలజిస్ట్ మాట్లాడుతూ,ఈ విభాగం ప్రారంభించి ఒక సంవత్సరం పూర్తి చేసుకోవడం మా ఆసుపత్రికి ఎంతో ప్రత్యేకమైన సందర్భమని, మహిళలకు గర్భధారణకు ముందు నుంచి ప్రసవం వరకు, అలాగే ప్రసవం అనంతరం కూడా అవసరమైన వైద్య సేవలు ఒకే చోట అందించడం మా ప్రధాన లక్ష్యమని తెలిపారు.

అలాగే డా. సుజన నిమ్మకాయల, ప్రముఖ గైనకాలజిస్ట్ మాట్లాడుతూ, గర్భధారణ సమయంలో తల్లి ఆరోగ్యంతో పాటు గర్భంలోని శిశువు ఎదుగుదల, ఆరోగ్య పరిస్థితిని కూడా నిరంతరంపర్యవేక్షించడం చాలా ముఖ్యమని, హై-రిస్క్ ప్రెగ్నెన్సీల్లో ప్రత్యేక శ్రద్ధ, రెగ్యులర్ చెకప్స్ మరియు అవసరమైన సమయంలో సరైన వైద్య నిర్ణయం తల్లి, బిడ్డ ఆరోగ్యానికి ఎంతో కీలకమని,ఈ విభాగం ఒక సంవత్సరం పూర్తి చేసుకోవడం మా మొత్తం వైద్య బృందానికి ఎంతో గర్వకారణమ న్నారు. అలాగే డా. శ్రావణి సాక్షి, ప్రముఖ గైనకాలజిస్టు మాట్లాడుతూ, “గర్భధారణ సమయంలో ప్రతి మహిళకు ప్రత్యేకమైన వైద్య పర్యవేక్షణ అవసరం. ముఖ్యంగా హై-రిస్క్ ప్రెగ్నెన్సీల్లో తల్లి ఆరోగ్యంతో పాటు గర్భంలోని శిశువు ఎదుగుదల, ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేయడం చాలా ముఖ్యం. రెగ్యులర్ చెకప్స్, అవసరమైన వైద్య పరీక్షలు మరియు సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవడం ద్వారా అనేక సమస్యలను ముందుగానే గుర్తించి తల్లి, బిడ్డకు మెరుగైన వైద్య సంరక్షణ అందించవచ్చునని తెలిపారు. అలాగే

డా. రవి అంగర, ప్రముఖ పీడియాట్రిషియన్ మాట్లాడుతూ, “శిశువుల ఆరోగ్యంలో ముఖ్యంగా పుట్టిన వెంటనే అందించే వైద్య సంరక్షణ చాలా కీలకమని, అలాగే ప్రీమేచ్యూర్ మరియు హై-రిస్క్ బేబీలకు ఎన్ ఐ సీ యు లో నిరంతర పర్యవేక్షణ, అవసరమైన సమయంలో వెంటనే వైద్య సహాయం, శిశువు ఎదుగుదల మరియు ఆరోగ్య పరిస్థితిని దశలవారీగా అంచనా వేయడం ఎంతో ముఖ్యమని, ఈ విభాగంలో గైనకాలజీ, పీడియాట్రిక్స్ మరియు ఎన్ ఐ సీయూ బృందాల సమన్వయంతో చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని,ఈ విభాగం ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మరింత మంది తల్లులు, చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు మా బృందం మరింత బాధ్యతతో పనిచేస్తుంది” అని తెలిపారు.

అదేవిధంగా మెడికవర్ హాస్పిటల్స్, కాకినాడ సెంటర్ హెడ్ నందికోళ్ల ఆంజనేయస్వామి ( అంజిబాబు) మాట్లాడుతూ “మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడలో తల్లి బిడ్డవిభాగం విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకోవడం ఎంతో సంతోషకరమైన విషయం. ఈ ఒక సంవత్సర కాలంలో మహిళలు మరియు చిన్నారులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా మా వైద్య బృందం నిరంతరం పనిచేస్తుంది అని,ముఖ్యంగా హై-రిస్క్ ప్రెగ్నెన్సీలు, ప్రీటర్మ్ డెలివరీలు మరియు నవజాత శిశువులకు అవసరమైన ప్రత్యేక వైద్య సంరక్షణను ఒకే చోట అందించే విధంగా మా సేవలను అభివృద్ధి చేసుకున్నామని, అలాగే గైనకాలజీ, పీడియాట్రిక్స్ మరియు ఎన్ ఐ సీ యు విభాగాల వైద్యులు, నర్సింగ్ సిబ్బంది మరియు ఇతర సహాయక బృందాల సమన్వయంతో ప్రతి తల్లి, ప్రతి శిశువుకు అవసరమైన సమయంలో సరైన వైద్య సేవలు అందించడమే మా ప్రధాన ఉద్దేశ్యం మరియు తల్లి బిడ్డ విభాగం మరింత అభివృద్ధి చెందుతూ, కాకినాడ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన మహిళా మరియు శిశు వైద్య సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి మెడికవర్ హాస్పిటల్స్ నిరంతరం కృషి చేస్తుందని వారు తెలిపారు.

# కాకినాడ జిల్లాలో విజిబుల్ పోలీసింగ్: ప్రజలకు కొండంత భరోసా

త్రై నెట్ న్యూస్। 27 ,ఆగస్టు 2026

రోడ్డుపై ఖాకీ చొక్కా కనిపిస్తే అది కేవలం ఒక పోలీసు అధికారి మాత్రమే కాదని, ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తమని, భయంతో నిలిచిపోయిన వారికి ధైర్యమని కాకినాడ జిల్లా పోలీసులు నిరూపిస్తున్నారు. ప్రజలకు పోలీసు వ్యవస్థను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో జిల్లాలో ‘విజిబుల్ పోలీసింగ్’కు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు.

**ప్రధాన ప్రాంతాల్లో నిరంతరం భద్రత**

నిత్యం ప్రధాన రహదారులు, రద్దీ కూడళ్లు, విద్యాసంస్థలు, మహిళలు మరియు చిన్నారులు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో పోలీసులు విధులను నిర్వర్తిస్తున్నారు. రోడ్డుపై విధుల్లో ఉన్న పోలీసును చూసినప్పుడు మహిళలు, చిన్నారులు, వృద్ధులు ఎలాంటి భయం లేకుండా తమ ప్రయాణాలను కొనసాగిస్తున్నారు. మార్గమధ్యంలో అనుకోని ఆపద ఎదురైతే, కనిపించే ఖాకీ చొక్కా ప్రజలకు “మేమున్నాం”



అనే బలమైన నమ్మకాన్ని కలిగిస్తోంది.

మహిళలకు ధైర్యం: విజిబుల్ పోలీసింగ్ వల్ల మహిళలు నిర్భయంగా, స్వేచ్ఛగా ప్రయాణించే వాతావరణం ఏర్పడుతోంది.

**చిన్నారులు - వృద్ధులకు ఆసరా:** రద్దీ ప్రాంతాల్లో చిన్న పిల్లలకు, ఒంటరిగా తిరిగే వృద్ధులకు పోలీసులు ప్రత్యేక ఆసరాగా నిలుస్తున్నారు.

నేరాల నియంత్రణ: ఈ విధానం కేవలం నేరాలను అరికట్టడమే కాకుండా, ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది.



**ప్రజలకు పోలీసుల కీలక సూచన**

మహిళలు, చిన్నారులు, వృద్ధులు లేదా సామాన్య ప్రజలు ఎవరైనా సరే ఎటువంటి ఇబ్బందికి గురైనా సమీపంలోని పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా పోలీసులు తెలిపారు. ప్రజల భద్రతే తమ ప్రధాన బాధ్యతగా భావిస్తూ... ఖాకీ అంటే కేవలం యూనిఫాం కాదని, అది “మీకు మేమున్నాం” అనే భరోసా అని కాకినాడ జిల్లా పోలీసులు మరోసారి స్పష్టం చేశారు

# నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన యాగంటి



ట్రైనెట్.న్యూస్ ఆగస్టు 27 :

మాచర్ల పట్టణంలోని యాదవ బజార్‌లో జరిగిన తిక్కా శ్రీను యాదవ్ కుమారుడు కోటేశ్వరరావు, వీర్ల హనుమంతురావు యాదవ్ కుమార్తె రోహిత వివాహ వేడుకలకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అన్యోన్యంగా జీవించాలని ఆకాంక్షిస్తూ వారికి హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# పెన్షన్ల దరఖాస్తుల గడువు 30రోజుల పాటు పొడిగించాలి :

## – టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జె. దశరథ్



హైదరాబాద్, కాచిగూడ, ట్రైనెట్.న్యూస్ ఆగస్టు 27 :

తెలంగాణలో చేయూత పథకం కింద పేద వర్గాలకు అందించనున్న కొత్త పెన్షన్ల దరఖాస్తు గడువును మరో నెల రోజుల పాటు పొడిగించాలని టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్ ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. గురువారం నల్ల కుంటలో నిర్వహించిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ.. దివ్యాం గులు, చేనేత, గీత కార్మికులు, వితంతు వులు, ఒంటరి మహిళలకు అవసరమైన సర్టిఫికెట్ల జారీలో ఆలస్యం జరుగుతోంద ని, ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వస్తోంద ని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రతి అర్హుడికీ సామా జిక భద్రత కల్పిస్తా మని హామీ ఇచ్చిన కాంగ్రె స్ ప్రభుత్వం.. ఇప్పుడు క్షేత్రస్థాయిలో నిరుపేదల దరఖా స్తులను స్వీకరించి, అర్హులైన వారికి కొత్త పెన్షన్లు అందజేయా లని సూచించారు. ఈ విషయాన్ని అధికారులు గమనించి దరఖాస్తుల గడువు పెంచడంతో పాటు కొత్తగా వృద్ధాప్య పెన్షన్లు కూడా మంజూ రు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# అర్హులైన ఓటర్ల ఓట్లను తొలగిస్తే పోరాటం తప్పదు – మర్రి శశిధర్ రెడ్డి గారి హెచ్చరిక

హైద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27:

ఈరోజు మధ్యాహ్నం సికింద్రాబాద్ లోని హరిహర కళా భవన్ లో వున్న తన కార్యాలయములో, అమీర్ పేట్ డిప్యూటీ కమిషనర్ మరియు సనత్ నగర్ నియోజకవర్గ జు=ా శ్రీమతి సుజాత గారి ఆధ్వర్యంలో SIR-2 పై అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బీజేపీ తరపున మాజీ మంత్రివర్యులు, చీణపీూ మాజీ ఉపాధ్యక్షులు మరియు బీజేపీ రాష్ట్ర SIR కన్వీనర్ గౌరవనీయులు శ్రీ మర్రి శశిధర్ రెడ్డి గారు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – ఎన్యుమరేషన్ ఫారాలు అందని ఓటర్లకు నోటీసులు ఇచ్చి, పకడ్బందీగా విచారణ జరిపిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని ERO



గారిని డిమాండ్ చేశారు. ఎవరి ఒత్తిడితోనైనా పక్షపాతంగా వ్యవహరించి, అర్హత కలిగిన ఓటర్ల ఓట్లను తొలగిస్తే పోరాటం తప్పదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో అధికార కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ పార్టీల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

# యశ్ రాజ్ సింగ్, మెట్టు దక్షదీప్ శతకాలతో సత్య సి.సి. ఘన విజయం



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27:

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ 'సి' డివిజన్ వన్డే లీగ్ ఛాంపియన్‌షిప్లో భాగంగా సత్య సి.సి., తిరుమల సి.సి. జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో సత్య క్రికెట్ క్లబ్ 53 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సత్య సి.సి. నిర్ణీత 50 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 279 పరుగులు చేసింది. యశ్ రాజ్ సింగ్ 147 బంతుల్లో 9 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 113 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. మెట్టు దక్షదీప్ 120 బంతుల్లో 14 ఫోర్లతో 111 పరుగులు చేశాడు.

అనంతరం 280 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన తిరుమల సి.సి. 45.2 ఓవర్లలో 226 పరుగులకు ఆలౌటైంది. దీంతో సత్య సి.సి. 53 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

# ఎస్సీ కమిషన్‌కు 196 దరఖాస్తులు





నెల్లూరు, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27:

జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డు కులాల కమిషన్‌కు ఎస్సీ సంఘాల నేతలు, ప్రజలు మొత్తం 196 దరఖాస్తులు అందించారు.

గురువారం ఉదయం నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఎస్సీ బాధితుల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డు కులాల కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్, కమిషన్ సభ్యులు శ్రీపతిబాబు, మెక్కల బిక్షం, రామాజనమ్మ, సెక్రటరీ చిన్నరాముడు అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ఎస్సీ ప్రజలు తమ సమస్యలు, కేసులకు సంబంధించి 196 అర్జీలను కమిషన్‌కు అందించారు. అందిన ప్రతి అర్జీని పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ తెలిపారు. తమకు అందిన అర్జీల్లో ఎక్కువగా రెవెన్యూ సమస్యలు ఉన్నాయని, పలు పోలీసు కేసులపై కూడా ఫిర్యాదులు అందినట్లు ఆయన స్పష్టం చేశారు.

DIPRO, I&PR, NELLORE చేశారు.

# ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్‌కు ఘనస్వాగతం

నెల్లూరు, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 27:

జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డు కులాల కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్‌కు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, జిల్లా ఎస్పీ డా. అజితా వేజండ్ల, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు పుష్పగుచ్చాలు అందించి సాదర స్వాగతం పలికారు. నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన సమీక్షా సమావేశానికి విచ్చేసిన ఎస్సీ కమిషన్ చైర్మన్, సభ్యులకు జిల్లా అధికారులు ఘనస్వాగతం పలికారు.



తొలుత ఆర్అండ్‌బీ అతిథి గృహానికి చేరుకున్న కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్, సభ్యులకు ఎం ఎల్ సి బీద రవిచంద్ర , డిఆర్‌వో విజయ్‌కుమార్ ఘన స్వాగతం పలికారు.

# కేర్‌బ్రిడ్జ్ గ్లోబల్ హెల్త్‌కేర్ పాత్‌వే ప్రోగ్రామ్ ప్రారంభం

## సెయింట్ మేరీస్ రిహాబిలిటేషన్ యూనివర్సిటీలో ఘనంగా ప్రారంభం

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,ఆగస్టు 27, 2026:

అంతర్జాతీయ స్థాయిలో ఆరోగ్య రంగంలో పెరుగుతున్న నైపుణ్యం కలిగిన మానవ వనరుల అవసరాన్ని తీర్చే లక్ష్యంతో కేర్‌బ్రిడ్జ్ ఎడ్యుకేషన్ సొల్యూషన్స్ తన గ్లోబల్ హెల్త్‌కేర్ పాత్‌వే ప్రోగ్రామ్‌ను అధికారికంగా ప్రారంభించింది. హైదరాబాద్‌లోని సెయింట్ మేరీస్ రిహాబిలిటేషన్ యూనివర్సిటీలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.

అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్, కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ, సింగపూర్, గల్ఫ్ దేశాల్లో ఫిజియోథెరపిస్టులు, నర్సులు, ఆక్యుపేషనల్ థెరపిస్టులు, ఆడియాలజిస్టులు, రేడియాలజీ, ల్యాబొరేటరీ టెక్నాలజిస్టులు, స్పెషల్ ఎడ్యుకేషన్ నిపుణులకు మంచి డిమాండ్ ఉందని కేర్‌బ్రిడ్జ్ తెలిపింది. భారత్‌లో యువ మానవ వనరులు, ఇంగ్లిష్ భాషా నైపుణ్యం పుష్కలంగా ఉన్నప్పటికీ, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా శిక్షణ పొందిన ఆరోగ్య రంగ నిపుణుల అవసరం ఉందని సంస్థ పేర్కొంది.

ఈ అంతరాన్ని తగ్గించేందుకు డిగ్రీ విద్యతో పాటు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణమైన శిక్షణ, ప్రొఫెషనల్ సర్టిఫికేషన్లు, భాషా శిక్షణ, లైసెన్సింగ్ పరీక్షల సన్నద్ధత, క్లినికల్ ప్లేస్‌మెంట్, ఉద్యోగ అవకాశాల కోసం మార్గదర్శకత్వాన్ని ఈ పాత్‌వే ద్వారా అందించనున్నారు.

NEET లో MBBS సీటు రాని BiPC విద్యార్థులకు సువర్ణావకాశాలు

ప్రతి సంవత్సరం లక్షలాది దీఖూజ విద్యార్థులు చీజుజుకు హాజరవుతున్నప్పటికీ, కొద్దిమందికి మాత్రమే వీదీదూ సీట్లు లభిస్తున్నాయని కేర్‌బ్రిడ్జ్ తెలిపింది. అయితే వీదీదూతో పాటు అంతర్జాతీయంగా మంచి ఉపాధి అవకాశాలు ఉన్న అనేక ఇతర లైసెన్స్ హెల్త్‌కేర్ ప్రొఫెషన్లపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొంది.

ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, నర్సింగ్, మెడికల్ ల్యాబొరేటరీ సైన్సెస్, రేడియాలజీ అండ్ ఇమేజింగ్ టెక్నాలజీ, అనస్థీషియా అండ్ ఆపరేషన్ థియేటర్ టెక్నాలజీ, స్పెషల్ ఎడ్యుకేషన్ వంటి కోర్సులను ఎంచుకోవడం ద్వారా విద్యార్థులు ఆరోగ్య రంగంలో అంతర్జాతీయ కెరీర్ అవకాశాలను పొందవచ్చని సంస్థ తెలిపింది.

కేర్‌బ్రిడ్జ్ పాత్‌వేలో అందించే ప్రధాన కోర్సులు:

* BPT -- బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ: 5 సంవత్సరాలు (4 సంవత్సరాల అకడమిక్ విద్య ం 1 సంవత్సరం రొటేటరీ ఇంటర్న్‌షిప్)
* BOT -- బ్యాచిలర్ ఆఫ్ ఆక్యుపేషనల్ థెరపీ: 5 సంవత్సరాలు (4 సంవత్సరాల అకడమిక్ విద్య ం 1 సంవత్సరం రొటేటరీ ఇంటర్న్‌షిప్)
* B.Sc Nursing: 4 సంవత్సరాలు
* Special Education (ISITEP): 4 సంవత్సరాలు
* BAOTT -- అనస్థీషియా అండ్ ఆపరేషన్ థియేటర్ టెక్నాలజీ: 4 సంవత్సరాలు
* BMLS -- మెడికల్ ల్యాబొరేటరీ సైన్సెస్: 4 సంవత్సరాలు
* BMRIT -- మెడికల్ రేడియాలజీ అండ్ ఇమేజింగ్ టెక్నాలజీ: 4 సంవత్సరాలు

అంతర్జాతీయ సర్టిఫికేషన్లు, ప్రత్యేక శిక్షణ

ఈ పాత్‌వేలో భాగంగా ప్రతి కోర్సుకు వర్తించే విధంగా NCAHP, INC, RCI నిబంధనలకు అనుగుణంగా కాంపిటెన్సీ ఆధారిత కరిక్యులమ్‌ను బోధించనున్నారు. అధునాతన సిమ్యులేషన్, స్కిల్స్ ల్యాబొరేటరీల ద్వారా విద్యార్థుల ప్రాక్టికల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయనున్నారు.

అదనంగా OET, IELTS, జర్మన్ దీ1/దీ2 భాషా శిక్షణతో పాటు విద్యార్థి ఎంచుకున్న దేశానికి సంబంధించిన లైసెన్సింగ్ పరీక్షలకు మొదటి సంవత్సరం నుంచే సన్నద్ధత కల్పించనున్నారు.

విద్యార్థులకు పెయిడ్ క్లినికల్ ప్లేస్‌మెంట్, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణమైన ఇండస్ట్రీ మరియు ప్రొఫెషనల్ సర్టిఫికేషన్లు, అలాగే భారత్‌లో లేదా విదేశాల్లో ఉద్యోగ అవకాశాల కోసం అర్హత కలిగిన విద్యార్థులకు ప్లేస్‌మెంట్ సపోర్ట్ అందించనున్నారు.

విద్యార్థుల అంతర్జాతీయ కెరీర్ మార్గాలు ప్రొఫెషనల్ రిజిస్ట్రేషన్, లైసెన్సింగ్ పరీక్షలు, ఎంప్లాయర్ స్పాన్సర్‌షిప్ మరియు గుర్తింపు పొందిన వీసా మార్గాల ద్వారా చట్టబద్ధంగా ఉండేలా రూపొందించినట్లు కేర్‌బ్రిడ్జ్ తెలిపింది.

2026 విద్యా సంవత్సరానికి పరిమిత సీట్లతో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి.

అడ్మిషన్లు మరియు వివరాల కోసం:

24/7 హెల్ప్‌లైన్: 040 4530 7444

వెబ్‌సైట్: www.carebridge.education

# బీసీల హక్కులపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి

హైదరాబాద్,రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 27 :

ఒబిసిల ఆశయాలు, హక్కులపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టిసారించి, వాటి అమలుకు కృషి చేయాలని సీనియర్ ఐఎఎస్ అధికారి, పుస్తక రచయిత పరికిపండ్ల నరహరి కోరారు. రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం తమకు రావాల్సిన వాటా రావడం లేదని యావత్ భారతదేశంలో ఒబిసిలు చేస్తున్న పోరాటం చిలికిచిలికి గాలివానలా మారకముందే ప్రభుత్వాలు అప్రమత్తం కావాలని సూచించారు. లేనిపక్షంలో ఉద్యమ స్వరూపం మారే ప్రమాదమున్నదన్నారు. జన అధికార సమితి, బిసి టైమ్స్ సంయుక్త ఆధ్వర్యంలో పద్మశాలి సామాజిక వర్గ సర్పంచుల సన్మాన సభ, సీనియర్ ఐఎఎస్ అధికారి పరికిపండ్ల నరహరి రచించిన 'ఒబిసిల పోరుబాట -2' పుస్తకావిష్కరణ కార్యక్రమం గురువారం రవీంద్రభారతిలో నిర్వహించారు. బిసి ఇంటెలెక్చువల్ ఫోరం చైర్మన్, రిటైర్డ్ ఐఎఎస్ చిరంజీవులు పుస్తకాన్ని పరిచయం చేయగా, రిటైర్డ్ డిజిపి పూర్ణచందరావు, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి ములికుంట్ల సాగర్, మాజీ ఎంఎల్ఎ, కాంగ్రెస్ సీనియర్ నేత ఈరవత్రి అనిల్, చేనేత కార్పొరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్, హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ వెంకట్రామన్, బిసి టైమ్స్ అధ్యక్షులు సూర్యారావు, జన అధికార సమితి అధ్యక్షులు చీరాల నారాయణ, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, కోశాధికారి కీర్తి నాగార్జున, సభ్యులు పరికిపండ్ల సుమంత్ పరికిపండ్ల రామ్ తిట్ల రమేష్ బాబు, మిట్టపల్లి రాజేంద్రకుమార్, జాగిరి శ్రీకాంత్ , గుణ సాగర్ నేత, మూగల మహేష్ పటేల్ తదితరులు ఆవిష్కరించారు. అనంతరం నరహరి మాట్లాడుతూ పద్మశాలీ వర్గం, ప్రత్యేకించి బిసిలు రాజకీయాల్లో రావాలని పిలుపునిచ్చారు. డీలిమిటేషన్ జరుగుతున్న క్రమంలో చట్టసభల్లో బిసిలకు మూడోవంతు రిజర్వేషన్లు ఇవ్వాలని లేదా



గతంలో మాదిరిగా ద్విసభ్య సభ్యత్వం అయినా కల్పించాలని ప్రభుత్వాలను కోరాలని సూచించారు. భవిష్యత్తులో మంచి రాజకీయ నేతలుగా ఎదిగి, చట్టసభల్లో వెళ్లాలనే కాంక్షతో పద్మశాలీసర్పంచ్లు పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో బిసి సిఎం అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎంతో పోటీతత్వాన్ని తట్టుకొని, గెలిచిన పద్మశాలీ సర్పంచులను సత్కరించుకోవడం సంతోషంగా ఉన్నదన్నారు. జన అధికార సమితి అధ్యక్షురాలు చేరాల నారాయణ మాట్లాడుతూ.. ఐఎఎస్ పరికిపండ్ల నరహరి గత పదేళ్లుగా బిసి సామాజిక వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని, ఆయన మార్గదర్శకత్వంలో సామాజిక చైత్యనానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. మాజీ డిజిపి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ.. బిసిలకు ప్రత్యేక కుల కోడ్ ఇచ్చేవరకు.. మోదీ ప్రభుత్వం జనగణన ఆపాలని నినాదంతో గ్రామస్థాయి నుంచి పోరాడాలని, ఇందుకు సోషల్ మీడియాను వేదికగా చేసుకోవాలని సూచించారు. కొండా లక్ష్మణ్ బాపూజీతో పోరాట స్ఫూర్తితో ప్రభుత్వాలను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు.

చిరంజీవులు మాట్లాడుతూ.. దేశంలో 140 కోట్ల జనాభా ఉంటే అందులో 80 కోట్ల మంది ఒబిసిలు ఉన్నారన్నారు. ఒబిసిల స్థితిగతులు, హక్కులపై పూర్తి అవగాహన కల్పిస్తూ ఐఎఎస్ పరికిపండ్ల నరహరి 'ఒబిసిల పోరుబాట -2' పుస్తకం రాయడం అభినందనీయమన్నారు. ఒబిసి వర్గాల్లో



మెదలుతున్న ఆలోచనలు, ఆశయాలపై ఒబిసిల పోరుబాట-2 పుస్తకం రాయడం జరిగిందన్నారు. ఇందులో ఒబిసిలకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 67శాతానికి పెంచాలని, ఉన్నత విద్యలో, ఉద్యోగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా ఇవ్వాలని, శాస్త్రీయ పద్ధతిలో ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అమలు వంటి అంశాలను వివరంగా రాసినట్టు చెప్పారు. బిసిలు తమ లక్ష్యాలను సాధించడం, రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావడం, నాయకత్వాన్ని బలోపేతం చేయడం, సంఘటితంగా ముందుకు సాగడం వంటి అంశాలపై పుస్తకాన్ని రచించినట్టు తెలిపారు. మాజీ ఎంఎల్ ఈరవత్రి అనిల్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు కోడ్ ఇచ్చి కులగణన చేసిందన్నారు. దీంతో ఏ వర్గం జనాభా ఉందో స్పష్టంగా తెలిసిందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకొన్నదన్నారు. కేంద్రప్రభుత్వం కూడా కులగణన చేసి, బిసిలకిచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. అనంతరం 165 మంది పద్మశాలీ సర్పంచులకు పూలమాలలు, శాలువాతో సన్మానించి, జ్ఞాపిక అందజేసి, అభినందించారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, తెలంగాణ విటల్, తొలి వెలుగు రఘు, బీసీ సమాజ్ గౌరవ అధ్యక్షులు విజయకుమార్, రాష్ట్ర కార్యదర్శి మణికర్ విజయ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృత సప్తహ మహోత్సవానికి డాక్టర్ శంకర్ ఆహ్వానం

ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 27 :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరియు ఢిల్లీ కేంద్ర సంస్కృత విశ్వావిద్యాలయం సంయుక్త ఆధ్వర్యములో తెలుగు సంస్కృత అకాడమీ కడప నగరం హోసింగ్ బోర్డు శ్రీ కోదండ రామాలయములో 29 తేదీ శనివారం జరిపే సంస్కృత సప్తహా మహోత్సవానికి ఒంటిమిట్ట శ్రీపోతన సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి శంకర్‌నుముఖ్య అతిధి గా ఆహ్వానించారు. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పులివెందుల కళాశాల సంస్కృత అధ్యాపకురాలు డాక్టర్ నాగేంద్రమ్మ వ్యవహారిస్తారు. సమావేశంలో విశిష్ట అతిధిగా కడప జిల్లా చిన్మాయా మిషన్ అధ్యక్షులు



తురియానందస్వామి,మరో ముఖ్య అతిధులుగా బి జె పి రాష్ట్ర కార్యదర్శి రమేష్ నాయుడు, మొల్ల సాహితీ పీఠం అధ్యక్షులు గానుగపెంట హనుమంతరావు, ఆత్మీయ అతిధులుగా హోసింగ్ బోర్డు రామాలయం ధర్మకర్త దేశిరెడ్డి వెంకటరెడ్డి, కడప జిల్లా రచయితల సంఘము కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం పాల్గొంటారని నిర్వాహకులు దామోదరమ్మ,సుమన, మమతా తెలిపారు. సమావేశంలో సంస్కృత భాషభివృద్ధికి కృషిచేసిననాగమునిరెడ్డిమరియు చెన్నారయాల ను సత్కరించే ఈ కార్యక్రమాన్ని రంగాచార్యులు, శ్యామలనంద ప్రసాద్, నరసింహాచర్య, కోటిరత్నం తదితరులు సమీక్షస్తారు,వివిధ అంశాలలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతులు అందించిన అనంతరము సాంస్కృతిక కాయాక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు

# ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల ముసాయిదా జాబితా ప్రచురణ : ఎంపీడీవో భారతి

ట్రైనెట్ న్యూస్,ఆగస్టు 27, 2026:



రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఉత్తర్వుల మేరకు స్థానిక మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సాధారణ ఎన్నికల నిమిత్తం వార్డుల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల ముసాయిదా జాబితాను 25వ తేదీన ప్రచురించినట్లు ఎంపీడీవో ఎం. భారతి తెలిపారు. ఈ ముసాయిదా జాబితాలపై ఏవైనా అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే నేటితో ముగియనున్నందున సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అందజేయాలని మండల ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..



శుక్రవారం ,ఆగస్టు ,28, 2026
www.trinetnews.com

## 29న సమ్మోహన కృష్ణ కూచిపూడి రంగప్రవేశం





**హైదరాబాద్, రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 27 :**
కళా తపస్విని డా. కిరణ్మయి బొనాల శిష్యురాలైన సమ్మోహన కృష్ణ రంగప్రవేశం 'సమ్మోహన కృష్ణ షాద్ తరంగిణి' పేరిట ఈ నెల 29తేదీనసమ్మోహన ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో భారతీయ విద్యా భవన్ లో నిర్వహిస్తున్నట్లు డా. బోనాల కిరణ్మయి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమ్మోహన కృష్ణ గొప్ప కళా వారసత్వాన్ని కొనసాగిస్తున్న ప్రముఖ నాట్య గురువు పద్మ కళ్యాణ్ మనవరాలు మూడవ తరానికి చెందిన యువ ప్రతిభావంతురాలైన కళాకారిణి అని తెలిపారు. . లయోలా అకాడమీలో బిబిఏ రెండవ సంవత్సరం చదువుతూ.. విద్య, భరత నాట్యంలో రాణిస్తున్నారని పేర్కొన్నారు. ఆమె భరతనాట్యంలో బ్యాచిలర్ డిగ్రీ మొదటి సంవత్సరంలో విజయవంతంగా పూర్తి చేసిందని వివరించారు. సమ్మోహన కృష్ణ సంగీతంలో కూడా విజయవంతంగా కొన్ని కోర్సులు పూర్తి చేసి, ప్రస్తుతం గురువుల (రాధా కృష్ణ) మార్గదర్శకత్వంలో సంగీతంలో బ్యాచిలర్ డిగ్రీ అభ్యసిస్తున్నట్లు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై ఆమె ప్రదర్శనలు ఇచ్చి అరంగేట్రం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావుతో పాటు ప్రముఖ సినీ టీవీ నటులుసి.వి.ఎల్. నరసింహా రావుయక్షగాన కంఠీరవ గురు డా. పసుమర్తి శేషు బాబు, గ్లోబ్ ఇంటర్నేషనల్ ఈవెంట్స్ డైరెక్టర్ లయన్ డా. సత్యనారాయణ సంఘిశెట్టి పాల్గొంటారని తెలిపారు.

## ప్రైడ్ ఆఫ్ ఇండియా'అవార్డును అందుకున్న రవిమన్యు

**హైదరాబాద్, నాంపల్లి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 26:**
80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శిఖరం ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో తెలంగాణ సారస్వత పరిషత్ లో నిర్వహించిన "మేరా భారత్ మష్హన్ డాన్స్ ఫెస్ట్" కార్యక్రమంలో భాగంగా ప్రముఖ గాయకుడు, చిత్రకారుడు జిహెచ్ఎంసి రిటైర్డ్ ఏసిపి రవిమన్యుకు ప్రైడ్ ఆఫ్ ఇండియా'అవార్డును హార్టికల్చర్. అసిస్టెంట్ డైరెక్టర్ డి. చక్రపాణి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వవివిధ రంగాలలో సేవలందించిన వారిని గుర్తించిఅవార్డులనుప్రదానం చేయడం అభినందనీయమన్నారు. రవిమన్యు గాయకునిగా, చిత్రకారునిగా ఆయన అందిస్తున్న



సేవలు చిరస్మరణీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులను అందుకోవాలని ఆకాంక్షించారు.

## గ్రాండ్ మ్యూజికల్ ఈవెంట్





**హైదారాబాద్, ట్రైనెట్ న్యూస్ ఆగస్టు 27:**
ప్రదీప్ చంద్రా ఈవెంట్స్ ఆధ్వర్యంలో 'గ్రాండ్ మ్యూజికల్ పేరిట మధురమైన పాత, కొత్త పాటల 4సినీ సంగీత విభావరి హైదరాబాద్ చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళా వెంకట దీక్షితులు కళా వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా మధుర గళ గాన ప్రవీణ' వి. ప్రదీప్ చంద్ర నిర్వహణలో ప్రముఖ గాయకులు జ్యోత్స్న, ఇ. శ్రీరాణి, ఆద్య వేంపటి వెంకటేశ్వర్లు, పి.ఎల్.ఎన్. ఆచార్యులు కమలే? దేశాయ్ ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

## జనప్రియ ఫైన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి





**హైదారాబాద్, చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 27 :**
జ్ఞానపీఠ పురస్కార గ్రహీత స్వర్గీయ డా. సి.నారాయణరెడ్డి స్వర్గీయ ఎస్.జానకి, స్వర్గీయ జమునా రాణి యాదిలో స్వర నివాళి లో భాగంగా జనప్రియ ఫైన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో 'మళ్ళీ మళ్ళీ ఇది రాని రోజు' పేరిట సినీ సంగీత విభావరి చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళా వేదికలో నిర్వహించారు. సంస్థ అధ్యక్షురాలు , గాయనీ అమంత నిర్వహణలో గాయనీ గాయకులు మధుర గాయకులు ఎం.కృష్ణమూర్తి, వి.వి.లక్ష్మి, జి.హరిచందన, నాగజ్యోతి, ఎం.అనిరుధ్ ,డిఎస్ఎన్.మూర్తి, శేఖరుడు పిసపాటి , శేఖర్ ఆలోచించిన సినీ గీతాలు అలరించాయి.







## సినీ పరిశ్రమలో చెరగని ముద్ర జానకి









**హైదరాబాద్, చిక్కడపల్లి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 27:**
సినీ పరిశ్రమలో చెరగని ముద్ర జానకి అని తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా. ఏనుగు నరసింహారెడ్డిఅన్నారు. ప్రముఖ సినీ నేపథ్య గాయనీ ఎస్. జానకి నివాళిగా ఆనంద భైరవి సాంస్కృతిక, సాంఘిక సంస్థ ఆధ్వర్యంలో 'స్వర నివాళి' కార్యక్రమం చిక్కడపల్లిశ్రీత్యాగరాయగానసభలోనిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏనుగు నరసింహారెడ్డి పాల్గొని జానకి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జానకి భౌతికంగా లేకపోయినా పాట రూపంలో చిరస్థాయిగాప్రజలహృదయాలలోనిలిచిపోయారని తెలిపారు.కార్యక్రమంలో తిరుమల బ్యాంకు చైర్మన్ వంగనూరి చంద్రశేఖర్, ఎం.ఎన్. ఆదిత్య, కోనేరు రంగారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సినీ నేపద్య నాయకులు మాళవిక పంతుల, సందీప్ లను ఘనంగా సన్మానించారు. సభకు ముందు ప్రముఖ అంతర్జాతీయ గాయని శారదా సాయి నిర్వహణలో గాయని గాయకులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

## తెలుగు భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి
## "తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఐఏఎస్ అధికారి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి







**హైదరాబాద్, చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 27 :**
వ్యవహారిక భాషను వ్యతిరేకించిన వాళ్లను ఆయన వ్యతిరేకిస్తూ.. ఉద్యమాన్ని నడిపిన తెలుగు భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు అని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఐఏఎస్ అధికారి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. ఎందరో మహానుభావుల మధుర స్మృతులలో భాగంగా గిడుగు వెంకట రామమూర్తి యాదిలో సభ శ్రీ త్యాగరాయ గానసభ, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళావేదిక లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏనుగు నరసింహారెడ్డి పాల్గొని త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి తో కలిసి గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అప్పట్లో చదువు సాహిత్యం కేవలం పండితులకు మాత్రమే అర్థమయ్యే కఠినమైన 'గ్రాంథిక భాష'లో ఉండేదని సామాన్య ప్రజలకు కూడా విద్య, సాహిత్యం సులభంగా అర్థం కావాలనే ఉద్దేశంతో ఆయన వ్యావహారిక భాషా ఉద్యమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. గురజాడ అప్పారావు వంటి ప్రముఖుల సహకారంతో ప్రజల మాట్లాడే భాషనే గ్రంథ రచనకు, బోధనకు అనువుగా మార్చడానికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. శ్రీ



త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త డా. బ్రాహ్మణపల్లి జయరాములు, సిని దర్శకులు, గోసంరక్షకులు గోపాలకృష్ణ, సంఘసేవకులు చింతకింది విజయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించి జవహర్ సినీ సంగీత విభావరి

**హైదరాబాద్, చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 27 :**
జవహర్ సినీ గాన లహరి – సీజన్ 16" సంగీత విభావరి కార్యక్రమం చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన సభలో కళా లలిత కళా వేదికలో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సిటీ సివిల్ కోర్ట్ సూపరింటెండెంట్ అంజనీ దేవి, 'వండర్ బుక్ ఆఫ్ రికార్డ్, ఇండియా' చీఫ్ కో–ఆర్డినేటర్ బింగి నరేందర్



గౌడ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖ



గాయకులు, నిర్వాహకులు జవహర్ బాబు డోల నిర్వహణలో గాయనీ , గాయకులను అలపించిన సినీ గీతాలు అలరించాయి.

## ప్రైడ్ ఆఫ్ ఇండియా'అవార్డును అందుకున్న రవిమన్యు

**హైదరాబాద్, నాంపల్లి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 26:**
80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శిఖరం ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో తెలంగాణ సారస్వత పరిషత్ లో నిర్వహించిన "మేరా భారత్ మష్హన్ డాన్స్ ఫెస్ట్" కార్యక్రమంలో భాగంగా ప్రముఖ గాయకుడు, చిత్రకారుడు జిహెచ్ఎంసి రిటైర్డ్ ఏసిపి రవిమన్యుకు ప్రైడ్ ఆఫ్ ఇండియా'అవార్డును హార్టికల్చర్. అసిస్టెంట్ డైరెక్టర్ డి. చక్రపాణి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వవివిధరంగాలలో సేవలందించిన వారిని గుర్తించి అవార్డులను ప్రదానం చేయడం అభినందనీయమన్నారు. రవిమన్యు గాయకునిగా,



చిత్రకారునిగా ఆయన అందిస్తున్న సేవలు చిరస్మరణీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులను అందుకోవాలని ఆకాంక్షించారు.

Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136